24-09Pg1exHMNWJQE.qxd:24-09Pg1exHMNWJQE.qxd 1/1/02 9:07 AM Page 1

మైదాన్ గత వారం రోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం
: fb.com/vaartha Digital


Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

24-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 234 పేజీలు: 16 వెల: 6.50

భరణం కోసం గొంతెమ్మ కోరికలు అనుచితం: సుప్రీం 5లో

చుక్కల్లో పసిడి
10 గ్రా. రూ. 1,14, 380

# పేదలకు వైద్యం ఉచితమే



## పిపిపి విధానంతో మెడికల్ కాలేజీలు
## కన్వీనర్ కోటాలో అదనంగా 110 సీట్లు
## ఆరోగ్యాంధ్ర సాధనకు సంజీవిని ప్రాజెక్టు
## వైఎస్సార్సీ అసత్య ప్రచారాలను అసెంబ్లీలో ఖండించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం రెండేళ్లల్లో పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం వైద్యారోగ్య శాఖపై చర్చ సందర్భంగా పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం అంశాన్ని సిఎం ప్రస్తావించారు. పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంలోని వాస్తవాలను సభ ముందు ఉంచారు. వైఎస్సార్సీ అసత్య ప్రచారాలను అసెంబ్లీలో ముఖ్య మంత్రి ఎండగట్టారు. కాలేజీల నిర్మాణం, సీట్ల సంఖ్య, పేదలకు వైద్య సదుపాయాలు వంటి అంశాలను లెక్కలతో సహా వివరించారు. పిపిపి మెడికల్ కాలేజీల నిర్మాణంపై సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."చరిత్ర తెలియని వారు రాజకీయం కోసం మెడికల్ కాలేజీల నిర్మాణంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరగాలంటే పిపిపి విధానం అవసరం. 1996లో నేను తొలిసారి సిఎం అయినప్పుడు ఆరు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఉంది. జిల్లాకో మెడికల్ కాలేజీ ఉండాలనే విధానాన్ని అప్పట్లోనే మేం అమలు చేశాం. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తంగా 38 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ప్రభుత్వ రంగంలో 18, ప్రైవేట్ రంగంలో 18, ఎయిమ్స్ మెడికల్ కాలేజీ, గీతమ్స్ యూనివర్శిటీలో మరో మెడికల్ కాలేజీ ఉంది. ఫేక్ న్యూస్ ఫేక్ ప్రచారంతో మెడికల్ కాలేజీలపై ప్రజలను కొందరు మభ్యపెడుతున్నారు." అని సిఎం అన్నారు. రాష్ట్రంలో 1,15,499 మంది డాక్టర్లు, 70,243 మంది నర్సులు ఉన్నారు. మన దేశంలో సగటు జీవిత కాలం 70 ఏళ్లుగా ఉంది. 78 శాతం డిజిటల్ హెల్త్ రికార్డులుచేశాం.. త్వరలో హెల్త్ రికార్డులను 100 శాతం డిజిటలైజ్ చేస్తాం. ఇటీవలకాలంలో డాక్టర్లు సీజేరియన్ కాన్పులు ఎక్కువగా చేస్తున్నారు. 90 శాతం సీజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లో జరుగుతు >>2



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి నుంచి అవార్డులు అందుకుంటున్న మోహన్‌లాల్, రాణిముఖర్జీ, షారుఖ్, అనిల్

## మోహన్‌లాల్‌కు ఫాల్కే ప్రదానం 2లో

ఉత్తమ నటుడుగా షారుఖ్, నటిగా రాణిముఖర్జీ, ఉత్తమ తెలుగు చిత్రం భగవంత్ కేసరికి అవార్డులు

ఢిల్లీలో జరిగిన వేడుకలో జాతీయ చలనచిత్ర పురస్కారాలు అందించిన రాష్ట్రపతి ముర్ము



## ఏడు యుద్ధాలు ఆపింది నేనే

### ఉక్రెయిన్‌పై యుద్ధానికి భారత్, చైనానుంచే రష్యాకు నిధులు

### ఐరాస పనితీరు అంతంతే: యుఎన్ సర్వసభ్య సమావేశంలో ట్రంప్

**న్యూయార్క్, సెప్టెంబరు 23:** ప్రపంచవ్యాప్తంగా తాను అధికారంలోకి వచ్చాక ఏడు యుద్ధాలను విరమింపచేసానని వాటిలో పాకిస్తాన్- భారత్‌ల మధ్య జరిగిన దాడి కూడా ఒకటని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పేర్కొన్నారు. తాను అధికారంలోకి వచ్చిన ఏడునెలల్లోనే సమీపంలో ముగింపు కనిపించని యుద్ధాలను విరమింపచేసానని ట్రంప్ చెప్పుకొచ్చారు. వాస్తవానికి ఐక్యరాజ్య సమితి చేపట్టాల్సిన బాధ్యతలను తాను నెరవేర్చానని,యుద్ధాలను విరమింపచేయడంలో సమితి ఘోరంగా విఫలం అయిందంటూ ట్రంప్ ఐక్య రాజ్యసమితిపై తీవ్ర విమర్శలుచేసారు. సమితి ప్రస్తుతం నిస్తేజంగా ఉందన్నారు. అంతే కాకుండా రష్యా ఉక్రెయిన్‌పై దాడులకు >>2

## గిరిజన ప్రాంతాల్లో 90 వైద్య పోస్టుల భర్తీ

### అసెంబ్లీలో మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టుల భర్తీకి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర శాసనసభలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడారు. "ఉద్యోగ, స్వచ్ఛంద ఉద్యోగ విరమణ లవల్ల వైద్యుల కొరత ఏర్పడుతుండగా వెంటనే భర్తీకి చర్యలు తీసుకుంటున్నాం. ప్రజారోగ్యమే లక్ష్యంగా వాక్ఇన్ఇంటర్వ్యూలు కూడా నిర్వహిస్తున్నాం. పదోన్నతులు కూడా చేబడుతున్నాం. కూటమి ప్రభుత్వం అధికారం లోకొచ్చిన అనంతరం గిరిజన ప్రాంతాల్లోని 153 పిహెచ్సీలకు కలిపి 306 సివిల్ అసిస్టెంటు సర్జన్ పోస్టులు మంజూరయ్యాయి. ఇందులో ఖాళీగా ఉన్న 138కు 131 పోస్టుల (90 )ను గత 5 నెలల్లో భర్తీ చేశాం. ప్రస్తుతం 31 పోస్టులు (10 ) ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీకికూడా చర్యలు తీసుకుంటున్నాం. ప్రకాశంజిల్లా మార్కాపురం జిల్లా ఆసువత్రిని బోధనాసుపత్రిగా మార్చేందుకు గత వైఎస్సార్సీ ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో గందరగోళం నెలకొన్నందున వైద్యులు, మౌలిక సదుపాయాలకు కొరత ఏర్పడింది. నిర్మాణాలకు రూ.47 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టింది. 625 పడకలతో మార్కాపురం వైద్య కళాశాలను పిపిపి విధానంలో నడపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇన్ సర్వీస్ కోటా పిజి చేసేందుకు వెళ్లిన సుమారు 250 మంది వైద్యులు నవంబరులో రానున్నారు. వీరిని అవసరమైన ఆసుపత్రుల్లో నియమిస్తాం. కనిగిరి, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెంలోని ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. గుండె పోటుతో బాధవడేవారికి స్పెషలిస్టు వైద్యులద్వారా స్టెమీ విధానంలో రూ.45 >>2



## భవిష్యత్ విద్యుత్ అవసరాల కోసం కొత్తగా 14 సబ్ స్టేషన్లు

### ఓల్టేజ్ సమస్యలు ఇకరావు: శాసనమండలిలో మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** గృహ, పారిశ్రామిక, వ్యవసాయ అవసరాల భవిష్యత్ డిమాండ్ తీర్చడానికి ట్రాన్స్‌కో పరిధిలోని 68 ప్రాంతాల్లో రూ.5,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్లకు సంబంధించి ఎమ్మెల్సీలు బీదా రవిచంద్ర యాదవ్, పేరాబత్తుల రాజశేఖర్, బిటి నాయుడులు అడిగిన ప్రశ్నకు మంగళవారం నాడు శాసన మండలిలో మంత్రి గొట్టిపాటి సమధానం చెప్పారు. ట్రాన్స్ కో చేపట్టే వివిధ పనులతో నెట్ వర్క్ ఓవర్ లోడ్ తగ్గడంతో పాటులో ఓల్టేజ్ సమస్యలను తగ్గించడానికి అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 6 నుంచి 8 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందన్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా, అవసరాలకోసం 14 ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణాలను చేపడుతున్నామని స్పష్టం చేశారు. పనులన్నీ పూర్తయితే లో ఓల్టేజ్ సమస్య కూడా తగ్గుతుందని మంత్రి వెల్లడించారు.ప్రస్తుతం రాష్ట్రంలో 400 కేవీ సబ్ స్టేషన్లు 18, 220 కేవీ సబ్ స్టేషన్లు 113తో పాటు 132 కెవి సబ్ స్టేషన్లు 244 ఉన్నాయని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ డిమాండ్ అందుకోగలుగుతున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ, ఇండస్ట్రియల్ పాలసీలతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఎంఒయులు చేసుకుంటున్నాయన్నారు. పరిశ్రమల విద్యుత్ వినియోగానికి పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఐటీ, పరిశ్రమలు, విద్యుత్ శాఖ సంయుక్త కార్యాచరణతో పని చేస్తున్నాయని తెలిపారు. భవిష్యత్ అవసరాల కోసం అవసరమైన చోట సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. 63 ప్రాంతాల్లో 33 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. విశాఖపట్నం వంటి పట్టణాలలో వర్షాలు పడేప్పుడు, ఇతర సమయాల్లోనూ విద్యుత్ అంతరాయాల సమస్యలను పరిష్కరించడానికి స్కాడా సెంటర్‌ను ఏర్పాటు చేశామని మంత్రి గొట్టిపాటి గౌరవ సభ్యులకు వివరించారు. స్కాడా సెంటర్ వేదికగా విశాఖ నగర పరిధి లోని సుమారు 110 సబ్ స్టేషన్ పనితీరు పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. స్కాడా సెంటర్ వేదికగా ఎక్కడ సమస్య ఉందో వెంటనే >>2



24-09pg2exHMNWJQER.qxd:24-09pg2exHMNWJQER.qxd 1/1/02 8:58 AM Page 1





మంగళవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో స్టార్టప్ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కానివ్వం

## - శాసనమండలిలో మంత్రి లోకేష్

**సచివాలయం,సెప్టెంబరు 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాది, విశాఖ ఉక్కు కర్మాగార స్తితిపై శాసనమండలి లఘు చర్చలో ఐటి, మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ వివరణ ఇచ్చారు. మంగళవారం విశాఖ ఉక్కు ప్యాక్టరీపై వైఎస్సార్సీ సభ్యులు పలు సందేహాలు వ్యక్తంచేయగా మంత్రి స్పందిస్తూ మా ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీ ప్రకటనవిడుదలచేసి, భర్తీ ప్రక్రియన చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తుందని సభాముఖంగాతెలిపారు. ఐటి రంగంలో 5లక్షల ఉద్యోగ, ఉపాధి విశాఖలో కల్పించడానికి ప్రణాళికలు రూపొందించామని ఆంధ్రలో డబుల్ ఇంజన్ గ్రోత్ ఉంటుందని మంత్రి లోకేష్ అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పునరుజ్జీవానికి రూ.11,440కోట్ల నిధులు మంజూరుచేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఆర్థిక కష్టాలను అధిగమించి, నిర్వహణను మెరుగుపర్చడానికి సహాయ సహకారాలు అందించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు శాఖమంత్రి హెచ్‌డి కుమారస్వామిలను అభినందిస్తూ మంత్రి లోకేష్ తీర్మానం ప్రవేశపెట్టారు, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రవేటీకరణ జరగదని స్పష్టం చేశారు.



మంగళవారం మొరాకోలో టిఎస్‌ఎల్‌ను ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్, మొరాకో రక్షణమంత్రి అబ్దెలతీఫ్

# పేదలకు వైద్యం ఉచితమే

>> న్నాయి. సాధారణ కాన్పులు జరిగేలా డాక్టర్లు శ్రద్ధ తీసుకోవాలి.
గత ప్రభుత్వ విధానం ప్రకారం కన్వీనర్ కోటాలో ప్రతి కాలేజ్ 64 సీట్లు మాత్రమే ఉంటే... కూటమి ప్రభుత్వం 75 సీట్లు ఇస్తోంది. మా విధానం వల్ల కన్వీనర్ కోటా సీట్లు పెరిగాయి. యూపీ, ఒడిషా, ఝార్ఖండ్ రాష్ట్రాలు పిపిపి పద్దతిలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నాయి. ఇవే కాకుండా ఐఐటీ చెన్నై, ఉదయ్‌పూర్, నాగపూర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు పిపిపిలోనే కొన్ని ప్రాజెక్టులు చేపట్టాయి. అంత మాత్రాన అవి ప్రైవేటీకరణ కాదు. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా పిపిపి విధానం ప్రాచుర్యంలోకి వచ్చింది." అని ముఖ్యమంత్రి చెప్పారు. ఇలాంటి వాస్తవాలను దాచిపెట్టి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. ప్రజారోగ్యం విషయంలో... వైద్యపరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఓ ప్రణాళిక ప్రకారం కూటమి ప్రభుత్వం వెళ్తోంది. మెడికల్ కాలేజీల విషయంలో కొందరు దుష్ప్రచారం చేస్తూ రచ్చ చేస్తున్నారు. ట్రైబల్ యూనివర్శిటీని సాలూరుకు మార్చినప్పుడు మేమేమీ అభ్యంతరం పెట్టలేదు. అక్కడే ఆ యూనివర్శిటీ నిర్మాణం పూర్తి చేస్తాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీలో గుండె జబ్బులు, డయాబెటిస్, శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. హైపర్ టెన్షన్, షుగర్ వ్యాధి ఉన్న వాళ్ల సంఖ్య 24.52 లక్షలుగా ఉంది. అంటు వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయిస్తున్నాం. రాష్ట్రంలో మొత్తంగా 10 రకాల వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి. ఏయే జిల్లాల్లో ఏయే రకమైన వ్యాధులు ఉన్నాయో గుర్తించాం. ఆ మేరకు జిల్లాల వారీగా ప్రణాళికలు వేసుకుని... ఆ దిశగా నివారణకు చర్యలు తీసుకుంటాం. దీని నిమిత్తం ఓ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం." అని సీఎం చెప్పారు.
ప్రస్తుతం కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు విజయవంతంగా నడుస్తోంది. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా.. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును అందుబాటులోకి తెస్తాం. 2027 నాటికి సంజీవని ప్రాజెక్టును తెస్తాం. టెక్నాలజీతో ప్రజారోగ్యాన్ని కాపాడేలా బిల్ గేట్స్, టాటా సంస్థలతో కలిసి ఈ ప్రాజెక్టు చేపట్టాం. ఈ పథకంలో హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేయడంతో పాటు... టెక్నాలజీతో వైద్య సేవలు అందించేలా చూస్తాం. 41 రకాల టెస్టులను నిర్వహించి.. రియల్ టైములో పర్యవేక్షిస్తాం. ప్రజలు అనారోగ్యం బారిన పడక ముందే వారిలో అవగాహన కల్పిస్తాం. ఆస్పత్రికి వెళ్తే వైద్య చికిత్స కంటే రూమ్ రెంట్లే ఎక్కువగా ఉన్నాయి. అందుకే టెక్నాలజీ ద్వారా అనుసంధానించి.. అవసరమైనప్పుడే ఆస్పత్రికి వెళ్లేలా చూస్తాం. పేద వాడి ఇంటికి ఆధునిక వైద్యం చేరేలా సంజీవని ప్రాజెక్టును రూపొందించాం. దీని కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడతాం. హెల్త్ టెక్నాలజీతో మెడ్ టెక్నాలజీని అనుసంధానిస్తాం. రాబోయే ఐదేళ్లల్లో వైద్యారోగ్య రంగంలో గణనీయమైన మార్పులు చూస్తారు. ఉత్తమ వైద్య విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తాం. ప్రతి పౌరుడి ఆరోగ్యాన్ని కాపాడేలా ప్రణాళికలు రూపొందిస్తాం. ప్రతి పౌరుడీ ఆరోగ్యం కాపాడాలన్నదే ప్రభుత్వం లక్ష్యం." అని చంద్రబాబు వివరించారు.

**హెల్త్ పాలసీ పరిధిలోకి 1.63 కోట్ల కుటుంబాలు..**

యూనివర్శల్ హెల్త్ పాలసీ ఓ విప్లవాత్మకమైన నిర్ణయం. దేశంలో మరే ఇతర రాష్ట్రం ఈ తరహా పాలసీని తీసుకురాలేదు. ఈ తరహా పాలసీ తెచ్చిన తొలి రాష్ట్రంగా ఎపి నిలిచింది. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ రూ. 2.5 లక్షల విలువైన ఆరోగ్య బీమాను ఉచితంగా అందిస్తుంది. పేదలకు రూ. 2.5 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు అయ్యే వైద్య ఖర్చులను ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ భరిస్తుంది. ఇందులో 3257 వైద్య చికిత్సలు నెట్ వర్క్ ఆస్పత్రుల ద్వారా అందరికీ అందుతాయి. ఆరు గంటల్లోనే ప్రీఆథరైజేషన్ చేస్తాం... చికిత్స అందించేలా చూస్తాం. నిధుల కొరత రాదు. నగదు రహిత వైద్య సేవలను అందించేలా యూనివర్శల్ హెల్త్ పాలసీని తెచ్చాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

# డిసెంబర్‌నెల కోటా ఎస్ఇడి, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు విడుదల వాయిదా

**తిరుమల,సెప్టెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** డిసెంబర్ నెలకు సంబంధించిన దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదలచేసే మూడు రోజుల కోటాను టిటిడి నిలుపుదలచేసింది. పరిపాలన కారణాలతో ఆ మూడురోజులకు సంబంధించిన 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు, 10,500 రూపాయలు శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు మాత్రం విడుదల చేయడం వాయిదావేసినట్లు టిటిడి తెలిపింది.

# వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్న డి సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు. గత రెండు రోజు టలుగా జ్వరంతో డిప్యూటీ సిఎం ఇబ్బంది పడుతున్నారు. జ్వరంతోనే నిన్న (సోమ వారం) ఎపి అసెంబ్లీ సమావేశాలు, కీలక సమీక్షల్లో పవన్ కల్యాణ్‌పాల్గొన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం .. పవన్ కల్యాణ్‌కు విశ్రాంతి అవసరమని వైద్యులు. తనశాఖలకు సంబంధించి అధికారులతో పవన్ కల్యాణ్ టెలి కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

# 14 సబ్ స్టేషన్లు

>> గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏ సమస్య అయినా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి గొట్టిపాటి శాసనమండలి సాక్షిగా గౌరవ సభ్యులకు హామీ ఇచ్చారు.

## నేడు తిరుమలేశునికి సిఎం చంద్రబాబు

# పట్టువస్త్ర సమర్పణ

**తిరుమల,సెప్టెంబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ఇష్ట దైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి 15సార్లు పట్టువస్త్రాలు సమర్పించి రికార్డు సృష్టించారు. ఆయన ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ఏడుకొండలవానికి రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు తీసుకువచ్చి భక్తితో సమర్పించడం ఆనవాయితీ. ప్రస్తుతం నేటినుండి మొదలవుతున్న తిరుమలేశుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తొలిరోజే బుధవారం సాయంత్రం చంద్రబాబు దంపతులు కులదైవమ్ చెంతకు విచ్చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి గరుడసేవకు అలంకరించే పట్టువస్త్రాలు సమర్పించేందుకు తిరుమలకు చేరుకుంటున్నారు. రాష్ట్రప్రభుత్వం తరపున తిరుమల వెంకన్నకు బ్రహ్మోత్సవాల సమయంలో పట్టువస్త్రాలు సమర్పించడం సంప్రదాయం. తిరుపతి జిల్లాపర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం 5.35 గంటలకు తిరుపతి-తిరుచానూరు మార్గంలోని తాజ్‌హోటల్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డుమార్గాన తిరుమలకు 6.20గంటలకు గాయత్రి అతిధిగృహంవిచ్చేస్తారు. రాత్రి 7.40గంటలకు తిరుమలలోని బేడిఆంజనేయస్వామి గుడివద్దకు చేరుకుని సాంప్రదాయంగా భక్తితో స్వామివారికి పట్టువస్త్రాలు ఊరేగింపుగా తీసుకెళతారు. శ్రీవారి ఆలయంలోపలకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకుని పెద్దశేషవాహనసేవలో పాల్గొని తిరిగి గాయత్రి అతిధిగృహంలో రాత్రికి బసచేస్తారు. 25వతేదీ గురువారం ఉదయం 9.10గంటలకు పిఎసిఎ 5 వెంకటాద్రినిలయం ప్రారంభిస్తారు. ఇక్కడే ట్విన్‌కమాండ్ సెంటర్, ఇంటెలిజెంట్ క్రౌడ్, సైబర్‌కంట్రోల్, విజన్‌టెస్టిస్పార్టింగ్ యంత్రాలను ప్రారంభిస్తారు. ఇక్కడ నుండి బయలుదేరి 10.35గంటలకు తిరుపతి హెలిప్యాడ్‌కు చేరుకుని అమరావతికి బయలుదేరుతారు. ఉపరాష్ట్రపతి సిపిరాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు తిరుమలకు వస్తుండటంతో జిల్లా రెవెన్యూ, పోలీసు యంత్రాంగం, టిటిడి గట్టి భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. తిరుమలలో స్వయంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ స్వయంగా సిఎం పర్యటన, భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. తిరుమలలో గాయత్రి అతిధిగృహం వద్ద ప్రముఖులకు తప్ప మిగిలిన వారికి ఎవరికీ అనుమతివుండదు. భద్రతా పరంగా గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

# ఏడు యుద్ధాలు ఆపింది నేనే

>> భారత్, చైనాలు నిధులు సమకూరుస్తున్నాయంటూ మండిపడ్డారు. ఐక్యరాజ్యసమితి 80వ వార్షిక సమావేశాల్లో ప్రసంగించిన ట్రంప్ ఆసాంతం తన ప్రసంగంలో భారత్‌పైనా, చైనాలపైనే ఎక్కుపెట్టారు. తను విరమింపచేసిన యుద్ధాల్లో కొన్ని 31 ఏళ్లుగా కొనసాగాయని, ఒకటయితే 36 ఏళ్లుగా సాగిందని అధికారంలోకి వచ్చినవెంటనే తాను వీటన్నింటినీ విరమింపచేసానన్నారు. నోబెల్ శాంతి పురస్కారానికి తాను అన్నివిధాలా అన్నిఅర్హతలు ఉన్నవాడినని చెప్పారు. కాబోడియా థాయిలాండ్, సెర్బియా, కాంగో, రువాండా, పాకిస్తాన్ ఇండియా, ఇజ్రాయెల్ ఇరాన్, ఈజిప్టు ఇథియోపియా, అర్మేనియా అజర్‌బైజాన్‌లమధ్య జరిగిన యుద్ధాలను తానే నివారించానని చెప్పారు. ఇన్నేళ్లుగాసాగిన ఈ యుద్ధాల్లో లెక్కలేనంతమంది పౌరులు మరణించారని, తాను బాధ్యతలు చేపట్టినవెంటనే విరమింపచేసినట్లు చెప్పుకొచ్చారు. ఐక్యరాజ్య సమితి కనీసం ఈ దేశాల్లో ఎలాంటి సహాయ కార్యక్రమాలుకాని, దౌత్యపరంగా కార్యాచరణలు కాని అమలుచేయలేకపోయిందని, ఉత్తమాటలు సమస్యలు పరిష్కరించలేవని ఆయన అన్నారు. ప్రపంచదేశాలకు పెద్దన్నలా ఉండే ఐక్యరాజ్యసమితి తాను ఊహించిన స్థాయిలో పనిచేయడంలేదని విమర్శలు గుప్పించారు. పౌరుషపదాలతో లేఖలు రాయడం తప్ప సమితి చేసిందేమీలేదని, ఉత్తమాటలతో యుద్ధాలు ఆగవని, సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ఐక్యరాజ్యసమితి స్థాపించిన అసలు ఉద్దేశ్యాన్ని చేరుకోలేకపోతోందని, అన్నివనరులు, అత్యంత శక్తి సామర్థ్యాలు ఉన్నప్పటికీ సమితి ఆమేరకు సాధించలేకపోతోందని విమర్శించారు. అమెరికాకు ఇపుడు స్వర్ణయుగం వచ్చిందని, తాను చేపట్టిన హెచ్‌వన్‌బీవీసా ప్రక్షాళన, అక్రమ వలసదారులను పంపించిన చర్యలతో సర్వత్రా ఆందోళనతగ్గిందని, అమెరికా ఖజానాకు ఆర్థికపరిపుష్టి చేకూరిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇక ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మంచిది కాదని, రష్యాధోరణి సక్రమంగా లేదన్నారు. ఉక్రెయిన్ వివాదం రష్యా ప్రతిష్టను దిగజారుస్తోందని, భారత్ చైనాలు ఈయుద్ధంలో రష్యాకు నిధులు ఇస్తున్నాయని, నాటో కూడా రష్యా ఇంధనాన్ని కట్టడిచేయలేకపోతోందని దుయ్యబట్టారు. హమాస్ నేతల చేతుల్లో బందీలుగా ఉన్నవారిని వెంటనే విడుదలచేయాలని, కాల్పుల విరమణ పాటించాలని హెచ్చరించారు. కాల్పుల విరమణకు రష్యాకూడా సిద్ధంగాలేదని, అందుకే అమెరికా ఇపుడు మరింత శక్తివంతమైన సుంకాలు ఆంక్షలు విధిస్తుందని ట్రంప్ హెచ్చరించారు. యూరోపియన్ దేశాలు కూడా అమెరికాకు కలిసివస్తే రష్యా దిగివస్తుందని రష్యానుంచి చేసే అన్ని ఇంధన కొనుగోళ్లను నిలిపివేయాలని పిలుపునిచ్చారు.

# 90 వైద్య పోస్టుల భర్తీ

>> వేలు విలువచేసే ఉచిత ఇంజెక్షన్ చికిత్స అందిస్తున్నాం. స్టెమీ విధానంలో సుమారు 4వేల మంది రోగులు ప్రాణాపాయ పరిస్థితుల నుంచి కోలుకున్నారు. పీహెచ్సీ స్థాయిలో స్టెమీ విధానం అమలుకు స్పెషలిస్టు వైద్యుల అవసరముంది. పిహెచ్సీల్లో వీరులేనందున అక్కడ స్టెమీ సౌకర్యాన్ని అందుబాటులోనికి తీసుకురావడం కష్టమవుతుంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల మాతృత్వ మరణాలు 38.8నుంచి 30కుతగ్గాయి" అని మంత్రి వివరించారు. జీఎస్టీ సంస్కరణలతో క్యాన్సర్ సహా వివిధ వ్యాధులకు సంబంధించిన అనేక ఔషధాల ధరలు తగ్గుతాయని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. బిజెపి ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. 'గతంలో ఉన్న నాలుగు శ్లాబుల్ని రెండు చేయడం వల్ల నిత్యావసర వస్తువుల మీద జీఎస్టీ బాగా తగ్గుతుంది. పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుంది. ఈ సారి ప్రజలకు దసరా, దీపావళి ముందే వచ్చాయి అని సత్యకుమార్ యాదవ్ అన్నారు. దేశానికి ఇది పండుగదినం అని బిజెపి శాసనసభాపక్షనేత విష్ణుకుమార్‌రాజు అన్నారు. నిత్యావసర ధరల తగ్గింపుతో మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని ఆదోని ఎంఎల్ఎ పార్థసారథి పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి ఎంఎల్ఏలు ఆదినారాయణరెడ్డి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఈశ్వరరావు, శాసనమండలి డిప్యూటీ స్పీకర్ జకీయా ఖానం, ఎంఎల్‌సీలు సోము వీర్రాజు, పోతుల సునీత తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ అభయప్రదానం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాల్లో మూడవరోజు శ్రీ అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తారు. సకలజీవకోటికి ఆహారమందించే శ్రీ అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మను దర్శించుకుంటే ఆకలి దప్పుల బాధలుండవని భక్తుల నమ్మకం. శ్రీ అమ్మవారు అన్నపానీయాలతో పాటు జ్ఞాన, వైరాగ్యాలను కటాక్షిస్తారు.

## రేపు బంగాళా ఖాతంలో అల్పపీడనం

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని, దీని అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి సగటున 7.6 కి.మీ ఎత్తులో కొనసాగుతున్నది రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఉపరితల ఆవర్తనం నుండి మరొక ద్రోణి విస్తరించి ఉందని తెలిపారు. గురువారంనాటికి తూర్పుమధ్య, ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇది పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ శుక్రవారందక్షిణ ఒడిశాఉత్తరాంధ్ర తీరాల్లో వాయువ్య, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇది శనివారం దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. వీటి ప్రభావంతో ఆదివారం వరకు అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు, విస్తృతంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శుక్ర, శనివారాల్లో కోస్తాలో పలుచోట్ల అతిభారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడ భారీవర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. పిడుగులతో కూడిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటి నుంచే రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గురువారం నుంచి ఆదివారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదన్నారు.

## పారిపోయిన ముద్దాయి బత్తుల ప్రభాకర్ ఆచూకీ కోసం మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు

**విజయవాడ,సెప్టెంబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** పారిపోయిన ముద్దాయి బత్తుల ప్రభాకర్ ఆచూకీ కోసం మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలిపారు. ఎస్కార్ట్ విధులు నిర్వహించడంలో నిరక్ష్యం వహించి రిమాండ్ ముద్దాయి తప్పించుకోవడానికి కారణం అయిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లను పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇప్పటికే సస్పెండ్ చేసారు. ఈ పరిణామాలన్ని నిన్న చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో నగర పోలీసు కమిషనర్ గారు సదరు ముద్దాయిని పట్టుకోవడానికి ఏఆర్‌ఏడిసిపి. కుంబా కోటేశ్వరరావు నేతృత్వంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. సదరు ప్రత్యేక బృంధాలను చుట్టుపక్కల జిల్లాలు అయిన కృష్ణా, తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి బృంధాలతోటి సమన్వయం చేసుకుంటూ ఎట్టి పరిస్థితులలో సదరు ముద్దాయిని పట్టుకోవాలని పోలీసు కమిషనర్ ఆదేశాలు జారీచేశారు.

## యువత నిరుద్యోగానికి ఓటు చోరీనే కారణం

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** భారతీయ జనతా పార్టీ 'ఓటు చోరీ'కి పాల్పడుతోందంటూ పదేపదే విమర్శలుగుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ తాజాగా దేశంలోని యువత నిరుద్యోగానికీ, ఓటు చోరీకి ముడిపెట్టి విమర్శలు చేశారు. బిజెపి చేస్తున్న ఓటు చోరీ ఫలితంగానే దేశంలోని యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని అన్నారు. ప్రజల సమస్యలను కేంద్రం పట్టించుకోవడంలేదని, కేవలం సంస్థలను తమగుప్పిట్లో పెట్టుకుని అధికారంలో కొనసాగుతోందని ఆరోపించారు. 'ఈదేశంలోని యువత ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య నిరుద్యోగం. దీనికి ఓటు చోరీలో నేరుగా ప్రమేయం ఉంది. ఏ ప్రభుత్వమైనా ప్రజావిశ్వాసం పొంది గెలిచినట్లయితే యువతకు ఉపాధి, అవకాశాలుకల్పించేందుకు తొలిప్రాధాన్యత ఇస్తుంది. కానీ బిజెపి నిజాయితీగా ఎన్నికల్లో గెలవదు. ఓట్లు చోరీ చేసి, సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని అధికారం సాగిస్తోంది'అని 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు.

# మోహన్‌లాల్‌కు ఫాల్కే ప్రదానం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** జాతీయ స్థాయిలో 71వ ఉత్తమ చిత్రాలు, వివిధ విభాగాల్లో ప్రతిభచూపిన కళాకారులకు పురస్కారాల ప్రధానోత్సవం విజ్ఞాన్‌భవన్‌లో వైభవోపేతంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతులమీదుగా ఉత్తమ నటులు, నటీమణులు, దర్శకులు, వివిధ విభాగాల అధిపతులు ఈ పురస్కారాలు అందుకున్నారు. తెలుగులో ఉత్తమ చిత్రంగా భగవంత్‌కేసరి ఎంపిక కాగా దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటిలు పురస్కారాన్ని అందుకున్నారు. హిందీలో ఉత్తమ చిత్రంగా కథల్ ఎ జాక్‌ఫ్రూట్ మిస్టరీ చిత్రాన్ని ఎంపికచేసారు. బాలివుడ్‌నటి రాణిముఖర్జీ ఉత్తమ నటిగా ఎంపిక కాగా ఉత్తమ నటులుగా జవాన్ చిత్రంలో నటించిన షారూక్ ఖాన్, 12త్‌ఫెయిల్ చిత్రంలో నటించిన విక్రమాంత్ మాసేకు లభించాయి. ఇదే చిత్రానికి ఉత్తమ ఫీచర్‌ఫిలిం అవార్డుకూడా లభించింది. వివిధ అవార్డులు అందుకున్న వారి వివరాలు వారి విభాగాలు ఇలా ఉన్నాయి.

**ఉత్తమ చిత్రం:** కథల్ ఎ జాక్‌ఫ్రూట్ మిస్టరీ
**ఉత్తమ ఫీచర్‌ఫిలిం:** 12త్ ఫెయిల్
**ఉత్తమ నటుడు:** జవాన్ షారూక్‌ఖాన్
**ఉత్తమ నటి:** రాణిముఖర్జీ మిసెస్ ఛటర్జీ వెర్సస్ నార్వే
**దాదాసాహెబ్ పాల్కే అవార్డు:** మళయాళనటుడు మోహన్‌లాల్
**ఉత్తమ చిత్ర విమర్శకులు:** ఉత్పల్‌దతా చిత్రం అస్సాం
**ఉత్తమ యాక్షన్ డైరెక్షన్:** హనుమాన్, ప్రశాంత్ వర్మ
**ఉత్తమ గేయరచియత:** బలగం కాసర్ల శ్యాం ఊరు పల్లెటూరు గీతం
**ఉత్తమ ప్రాచుర్యంలోకి వచ్చిన చిత్రం:** రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహాని
**ఉత్తమ తెలుగుచిత్రం:** భగవంత్‌కేసరి,
**ఉత్తమ గుజరాతి చిత్రం:** వాష్
**ఉత్తమ తమిళ చిత్రం:** పార్కింగ్
**ఉత్తమ కన్నడ చిత్రం:** ది రే ఆఫ్ హోప్
ఉత్తమ నేపథ్య గాయని శిల్పారావు (ఛలియా...జవాన్)
**ఉత్తమ నేపథ్య గాయకుడు:** ప్రేమిస్తున్నా... పివిఎన్ఎస్ రోహిత్ (బేబి తెలుగు)
**ఉత్తమ సినిమాటోగ్రఫీ:** ది కేరళ స్టోరీ
**ఉత్తమ నృత్యదర్శకత్వం:** రాకీ లండ్‌రాని లవ్‌స్టోరీ ధిన్‌దోడా బాజేరే
**ఉత్తమ మేకప్ కాస్ట్యూమ్ డిజైనర్ :** శాంబహాదూర్ చిత్రం
**స్పెషల్ మెన్షన్ :** యానిమల్ చిత్రం రిరికార్డింగ్‌మిక్సర్ ఎంఆర్ రాధాకృష్ణన్
**ఉత్తమ సౌండ్ డిజైన్:** యానిమల్ హిందీ చిత్రం
**ఉత్తమ బాలనటిగా:** సుక్రుతి వేణి గాంధీతాత చెట్టు చిత్రం
**ఉత్తమ నేపథ్య సంగీతం:** హర్షవర్థన్ రామేశ్వర్ యానిమల్
**ఉత్తమ యానిమేషన్ ఎఫెక్ట్స్:** హనుమాన్: ప్రశాంత్ వర్మ
**ఉత్తమ స్క్రీన్‌ప్లే:** బేబీ సాయిరాజేష్

**నాన్‌ఫీచర్‌ఫిలిం కేటగిరీ**

**ఉత్తమ సంగీత దర్శకత్వం:** ద ఫస్ట్ ఫిలిం హిందీ
**ఉత్తమ క్రిటిక్:** ఉత్పల్ దత్తా
**ఉత్తమ డాక్యుమెంటరీ:** గాడ్ వల్చర్ హ్యూమన్ ద సీ లయద సెవెన్ విలేజెస్ (ఒరియా)
**బెస్ట్ స్క్రిప్ట్:** సన్‌ఫ్లవర్ వెర్ ద ఫస్ట్‌వన్‌టు నో (కన్నడ)
**బెస్ట్ ఫిలిం:** నేకాల్ క్రానికల్ ఆఫ్ దిప్యాడీమాన్( మళయాళం)
**బెస్ట్ ఎడిటింగ్ మూవీ :** మూవీఫోకస్ ఇంగ్లీష్

## వారం - వర్జ్యం

24-09-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
తదియ పూర్తి
చిత్త సా.4.18
వర్జ్యం : రా.10.34-12.21
దు.ఉ.11.36-12.24
శుభసమయం: ఉ.7.30-8.30, సా.6.45-7.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృషభం:** గృహం కొనుగోలు యత్నాలు ఆవరణలో పెడతారు. ఉద్యోగులకు స్థాన మార్పులు వుంటాయి.

**మిథునం:** నూతన వ్యక్తులు పరిచయమై మాట సహాయం అందిస్తారు. శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** పోటీ పరీక్షలలో మీరు ఊహించిన ఫలితాలు పొందలేరు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

**సింహం:** సభలు, సమావేశాలలో పాల్గొంటారు. సంతాన పురోగతి బాగుంటుంది.

**కన్య :** నిర్మొహమాటంగా వ్యవహరించి కొన్ని కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. ప్రయాణాలు,

**తుల :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**ధనుస్సు:** కొన్ని ఆర్థిక కారణాల వల్ల గృహ నిర్మాణ కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుంది.

**మకరం:** తల్లిదండ్రుల విషయంలో ప్రత్యేక శ్రద్ధను వహిస్తారు. దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు.

**కుంభం:** పరిస్థితులకు అనుగుణంగా మీ అభిరుచులను మార్చుకోగలుగుతారు. వాహనసౌఖ్యం,

**మీనం :** అవసరమైన సమాచారము కొరకు ధనమును, పాత పరిచయములను ఉపయోగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం నాబాధ్యతను మరింత పెంచింది: మోహన్‌లాల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** కేంద్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న దాదాసాహెబ్ పాల్కే అవార్డును మళయాళనటుడు మోహన్‌లాల్ అందుకున్నారు. తనకు దాదాసాహెబ్ పాల్కే అవార్డు వస్తుందని కలలో కూడా ఊహించలేదని ఈసందర్భంగా మోహన్‌లాల్‌పేర్కొన్నారు. అంతా మ్యాజిక్ లాగే ఉందని, ఈ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా ఉందని, ఈపురస్కారం నా ఒక్కడికి కాదని, ఇది మళయాళ చిత్రపరిశ్రమకు చెందుతుందని, మరింత భాధ్యతగా పనిచేస్తానని మోహన్ లాల్ అన్నారు. 1980లో సినిమాల్లోకి వచ్చిన మోహన్‌లాల్ ఉమారు 350కిపైగా సినిమాల్లో నటించారు. మంజిల్ విరింజ పూక్కళ్ అనే చిత్రంతో ఎంట్రీ ఇచ్చి 45 ఏళ్ల తన కెరీర్‌లో అనేక మళయాళ, తెలుగు, కన్నడ, తమిళ, హిందీభాషల్లో నటించారు.

# పోక్సోకేసులో నిందితుడికి 20 యేళ్ల జైలు శిక్ష



నిందితుడు యుగంధర్

**చిత్తూరు, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మైనర్ బాలికలకు మాయ మాటలు చెప్పి శారీరకంగా అనుభవించిన ఓ నిందితుడికి చిత్తూరు ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ఎం.శంకర్‌రావు బుధవారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 6,500 రూపాయలు జరిమానా విధించారు. అలాగే బాధితురాలికి రూ.1 లక్ష ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించారు. సూళ్లూరుపేట మండలం వట్రపాళెంకు చెందిన యుగంధర్ (27) 19 నవంబరు 2021వ తేదీ రాత్రి 11 గంటలకు సమయంలో తనకు దూరపు బంధువు అయిన ఒక మైనర్ బాలిక తన తండ్రి రాకకోసం ఇంటి వద్ద ఎదురు చూస్తుండగా యుగంధర్ వచ్చి తన తల్లి ఆరోగ్యం బాగలేదని శ్రీకాళహస్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని ఆమె నిన్న చూడాలని అని చెప్తోందని చెప్పడంతో ఆ మైనర్ బాలిక నమ్మి తనతో వచ్చింది. యుగంధర్ ఆ మైనర్ బాలికను మోటర్ బైక్‌లో ఎక్కించుకుని బిఎన్ కండ్రిగ మండలం కల్లివేటు గ్రామం నుండి తీసుకుని శ్రీకాళహస్తి శివాలయం గుడి వద్దకు తీసుకెళ్లడంతో ఆ మైనర్ బాలిక తనను తన తల్లి వద్దకు తీసుకెళ్లాల్సిందిగా కోరింది. అయితే యుగంధర్ తాను అబద్ధం చెప్పానని, నువ్వంటే ఇష్టమని, పెళ్లి చేసుకుంటానని, లేకుంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి ఆ మైనర్‌బాలికను 21వ తేదీ శివాలయంకు సమీపంలోని వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్లి ఆ మైనర్ బాలికను పెళ్లి చేసుకున్నాడు. అనంతరం ఆ మైనర్‌బాలికను శ్రీకాళహస్తిలో ఓ ఇంటికి తీసుకెళ్లి శారీరకంగా అనుభవించాడు. అనంతరం 23వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు ఆ మైనర్ బాలికను కలివెట్టు గ్రామం వద్ద వదలిపెట్టి యుగంధర్ వెళ్లిపోయాడు. మైనర్ బాలిక తన ఇంటికి వెళ్లి జరిగిన విషయం చెప్పడంతో 27వ తేదీ తల్లితో కలిసి బిఎన్ కండ్రిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బిఎన్ కండ్రిగ పోలీసులు యుగంధర్‌పై కేసు నమోదు చేసి నిందితుడు యుగంధర్‌ను అరెస్టు చేసి చిత్తూరు ఫోక్సో కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేశారు. ఫోక్సోకోర్టు ఈ కేసుకు సంబంధించి పూర్వపరాలను విచారించి నిందితుడు యుగంధర్ నేరం రుజువు కావడంతో ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ఎం.శంకర్‌రావు నిందితుడు యుగంధర్‌కు 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 6,500 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. అలాగే ప్రభుత్వం బాధితురాలైన మైనర్ బాలికకు ఒక లక్ష రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని ఆదేశించారు.

24-9Pg3exHMNWJQECP.qxd:24-9Pg3exHMNWJQECP.qxd 1/1/02 7:58 AM Page 1



# తిరుమల సమాచారం



## శ్రీవారి సేవ మరింత బలోపేతం

### భగవత్సేవకులకు త్వరలో విఐపి బ్రేక్ దర్శనం

### శ్రీవారిసేవకులతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,సెప్టెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుని దర్శనానికి ప్రపంచం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు ఇతోధికంగా అమూల్యమైన సేవలందిస్తున్న శ్రీవారిసేవకులు భగవత్సే వకులని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ప్రశంసించారు. శ్రీవారిసేవను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పలు రకాలుగా తిరుమలలో భక్తులకు సేవచేస్తున్న శ్రీవారిసేవ కులకు త్వరలో వారిస్లాట్ ముగిసిన చివరిరోజు విఐపి బ్రేక్ దర్శనం కల్పించే దిశగా ఆలోచన చేస్తున్నామన్నారు.శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభమ వుతున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం తిరుమల లోని ఆస్థానమండపంలో శ్రీవారిసేవ కులతో ఆయన ఆత్మీయంగా మాట్లాడారు. వారందిస్తున్న సేవలు, బ్రహ్మోత్సవాల్లో మరింత రెట్టింపు సేవలు గురించి వివరించారు. తాను ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుని కలసిన ప్రతిసం దర్భంలోనూ శ్రీవారిసేవకులు గురించే ప్రస్తావి స్తానని నాయుడు తెలిపారు. శ్రీవారిసేవ కులు భగవద్బంధువులని ఆయన పేర్కొన్నారు. తిరుమలకు విచ్చేసే భక్తుల్లోనే భగవంతుడు ఉన్నాడని, వారికి సేవచేస్తే భగవంతునికి సేవచేసినట్లేనని ఛైర్మన్ విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుమలలో శ్రీవారిసేవకుల సేవాకాలం ముగి సిన తరువాత వారందించిన విశేష సేవలకు మరింత మెరుగైన స్వామివారి దర్శనానికి ఏర్పాట్లుచేయాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై బోర్డు సమావేశం లోనూ చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, డిఎఫ్ఓ ఫణికుమార్ నాయుడు, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమ,వివిధ రాష్ట్రాలకు చెందిన శ్రీవారిసేవకులు పాల్గొన్నారు.



## వెంకన్నకు అష్టలక్ష్మీచంద్రవంక కంఠి విరాళం

### తెలంగాణ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి బహూకరణ

**తిరుమల,సెప్టెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** వేం కటేశ్వరస్వామికి తెలంగాణ ఎంపి కొండా విశ్వే శ్వర్‌రెడ్డి 60లక్షలు రూపాయలు విలువైన అష్ట లక్ష్మీచంద్రవంకకంఠిని విరాళంగా అందించారు. 535 గ్రాముల బంగారుతో తయారుచేసిన ఈ చంద్రవంకకంఠిని మంగళవారం ఉదయం ఆలయంలోపల రంగనాయకుల మండపంలో దాత,ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడును,అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెం కయ్యచౌదరిని కలసి ఆభరణాన్ని అందజేశారు. ఈ ఆభరణం తయారుచేయించి అందజేయడం ఆనందంగా ఉందన్నారు.



## స్వామివారి ఆశీస్సులతో అంతా శుభమే

**తిరుమల,సెప్టెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసిమాసంలో ,బ్రహ్మోత్సవాల ఆరంభానికి ముందు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శిం చుకుని ఆశీస్సులందుకోవడం ఆనందంగా ఉందని ప్రముఖులు విశ్వాసం వెలిబుచ్చారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉద యం నైవేద్య విరామసమయంలో ఏసిప మాజీ ఛైర్మన్ చాముండేశ్వరినాథ్, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, మధ్యప్రదేశ్ హైకోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకట రమణ కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరకు న్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం, శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సామాజిక మాధ్యమాల్లో అస్యతప్రచారాలపై ఉక్కుపాదం

### టిటిడి కీలక నిర్ణయం




**తిరుమల,సెప్టెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదే వస్థానం ప్రతిష్టను దెబ్బతీసేలా సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే దిశగా టిటిడి విజిలెన్స్, పోలీసుశాఖలు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ప్రత్యేకంగా 'సామాజిక మాధ్యమిక బృందం'ఏర్పాటు చేశారు. ఈ బృందం 24 గంటలూ సామాజిక మాధ్యమాలను పర్య వేక్షిస్తుంది. నకిలీ వార్తలను,అసత్యప్రచారాలను గుర్తించి, వాటిని వ్యాప్తి చేసేవారిపై దృష్టి సారి స్తుంది. ఈ విషయంగా టిటిడి ఈఓ అనిల్ కుమార్‌సింఘాల్ కూడా ఇప్పటికే తొలిసారిగా హెచ్చరించారు. ప్రస్తుతం తిరుమలేశుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభమవుతున్న సమయంలో ఈ కీలక నిర్ణయం తీసుకోవడం టిటిడిపై అసత్యప్రచారాలకు అడ్డుకట్ట వేయడ మేనని స్పష్టమవుతోంది. అంతేగాక కేసులు నమోదుకు కూడా సిద్ధమయ్యారు.

## బ్రహ్మోత్సవాలకు పుష్పాలంకరణలు

**తిరుమల,సెప్టెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి బ్రహ్మోత్సవ సంరంభం ఆరంభమవుతోంది. తిరుమలను కలియుగవైకుం ఠంగా కళ్ళకు కట్టినట్లు అద్భుతంగా తీర్చిది ద్దారు. ఆలయం పైభాగాన, పరిసరాల్లో, కల్యాణవేదిక ఉద్యానవనం ప్రాంతాల్లో పలు రకాల కళాకృతులు, ఫల,పుష్ప కళాకృతులు తీర్చిదిద్దారు.



## తిరుపతిలో జిఎస్‌టి ఎసిపై వేటు

**తిరుపతి,సెప్టెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** బాధ్యతాయుతమైన ప్రభుత్వ అధికారి పోస్టులో ఉన్న ఓ అధికారి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమ రావతిపై ఫేస్‌బుక్‌లో చేసిన అసత్యపోస్ట్ చివ రకు ఆయన ఉద్యోగంపై వేటుపడింది. ఈ సం ఘటన మంగళవారం చోటుచేసుకుంది. తిరు పతిలో జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ సుభాష్ తన ఫేస్‌బుక్ ఖాతాలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వరదల్లో మునిగిపోయిందంటూ పోస్ట్ పెట్టారు.

దీంతోప్రభుత్వం వెంటనే అతనిపై సస్పెన్షన్ వేటువేసింది. దీనికి అమరావతిమునిగి పోయిం దని క్యాప్షన్ జోడించాడు. ఈ పోస్ట్ కొంతసేప టికే వివాదాస్పదంగా మారింది. సుభాష్ తన వ్యక్తిగత అభిప్రాయమని వివరణ ఇవ్వడం మరో కొసమెరుపు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ'

## నేడు ధ్వజారోహణం, ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు



ఆలయంనుండి సర్వసేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఊరేగింపు, వసంతమండపంలో పుట్టమన్ను సేకరణ

**తిరుమల,సెప్టెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తొలి ఘట్టం ఆరంభమైంది. మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు 'అంకురార్పణ' చేపట్టారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తయిన తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సే నులవారు ఆలయం నుండి వెలుపలకు వచ్చి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి నైరు తివైపు ఉన్న వసంతోత్సవమండపంకు చేరుకు న్నారు. అక్కడ సర్వసేనాధిపతి పర్యవేక్షణలో నాలుగుమాడవీధుల్లో ఊరేగుతూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైఖానస ఆగమంలోని క్రతు వుల్లో అంకురార్పణం,బీజావాహనం అత్యంత ముఖ్యమైంది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. రాత్రి 7గంటల నుంచి 9గంటల వరకు సేనాధిపతి వసంతమండపంలో మృత్సం గ్రహణం,ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత పవిత్రమండపంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు చేపట్టారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్ను సేకరించి నవధాన్యాలను నాటారు. నవధాన్యాలకు మొలక లొచ్చేవరకు నీరుపోస్తారు.సాక్షాత్తు బ్రహ్మదేవుడే దేవలోకం నుండి విచ్చేసి ఈ ఉత్సవాలను నిర్వహిస్తారని ఆర్యోక్తి. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోక నాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపా లదీక్షితులు, వివిఎస్ ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర,ఆలయ ఏవివిఎస్ఓ రాజశేఖర్ , అర్చకులు పాల్గొన్నారు.

**నేటి సాయంత్రం ధ్వజారోహణం:** బుధవారం సాయంత్రం 5.43-6.15గంటల మధ్య మీనల గ్నంలో జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామికి నేటి ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత,గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరాలు తిరుచ్చిలో నాలుగుమాఢవీధులప్రదక్షిణగా ఆల యానికి వేంచేపుచేస్తారు. ఆలయంలోనికి వేం చేపుచేసి ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరో హిస్తారు.ఈ గరుడపటం ధ్వజారోహణంతో గోవిందుని బ్రహ్మోత్సవ వాహనసేవలు మొదల వుతాయి. ఈ సందర్భంగా ఆలయంలో తొమ్మిది రోజులు అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు.పూర్తిగా సర్వదర్శనంలో మాత్రమే భక్తులకు దర్శనం కల్పిస్తారు. ముందస్తు గదుల బుకింగ్ రద్దుచేశారు. భక్తుల కోసం 8లక్షల లడ్డూలు తయారుచేసినిల్వవుంచారు. బ్రహ్మోత్స వాలకు విచ్చేసే సామాన్యభక్తులకు వాహనసేవల తోబాటు మూలవిరాట్టు దర్శనం చేసుకునేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు.

## జిఎస్టీ సంస్కరణలతో ఆటోమొబైల్ రంగానికి ఊతం

### వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు, ప్రభు కిశోర్ జీవిత చరిత్ర బుక్ ఆవిష్కరించిన సిఎం



ప్రభు కిశోర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు 23, నప్రభాతవార్త:** జీఎస్టీ సంస్కరణలతో ఆటోమొబైల్ రంగం మరింతగా అభివృద్ధి చెందడానికి ఉపకరిస్తుందని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ వేడుకలు గత రాత్రి బాగా పొద్దుపోయేంత వరకు జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. వరుణ్ గ్రూప్ ఏర్పడి 75 ఏళ్ల పూర్తైన సందర్భంగా ఆ సంస్థ అధినేత ప్రభు కిశోర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆటోమొబైల్ రంగం సహా ఏపీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సం దర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. భవిష్యత్ లో గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా చేసేలా ప్లాన్ చేస్తున్నాం. ఏపీ నుంచే పెద్ద ఎత్తున ఉత్పత్తులు ఎగుమతి చేసేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నాం. ఆటోమొబైల్ రంగంలో వరుణ్ గ్రూప్ ఎంతో ప్రగతి సాధిం చింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్క రణలు తెచ్చింది.. ఈ సంస్కరణలు ఆటో మొబైల్ రంగ అభివృద్ధికి తోడ్పడతాయి. కొన్ని సంస్థలు మొదటి జనరేషన్‌లో మరికొన్ని రెండో జనరేషన్‌లో దెబ్బతిన్నాయి. చాలా తక్కువ సంస్థలే దీర్ఘకాలం విజయవంతంగా కొనసాగా యన్నారు. అలాంటి వాటిలో ఒకటి వరుణ్ గ్రూప్. నేటి పోటీ ప్రపంచంలో ఒక సంస్థ 75 ఏళ్ల ప్రస్థానమంటే అంత తేలికైన విషయం కాదు. ఆ ఘనత సాధించిన వరుణ్ గ్రూప్ ను అభినందిస్తున్నాను అని సీఎం అన్నారు. "75 ఏళ్ల క్రితం వరుణ్ గ్రూప్ ఇదే విజయవాడ నుంచి విజయయాత్ర మొదలుపెట్టి దేశవ్యా ప్తంగా గుర్తింపు పొందారు. ఈ ప్రాంతం వాళ్లు అత్యంత తెలివైన వాళ్లు, సమర్థులు. ఇప్పుడు అమరావతి రాజధాని అయింది కాబటి విదేశాలు వెళ్లిన ఈ జిల్లావాసులు మళ్లీ వస్తారు. విశాఖ, విజయవాడల్లో అత్యుత్తమ హోటల్ కట్టిన ప్రభు కిషోర్ అమరావతిలోకూడా నోవాటెల్ హోటల్‌కు శంకుస్థాపన చేయడం శుభ పరిణామం. వేలాది మంది యువతకు వరుణ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ద్వారా శిక్షణ అందిస్తూ ఉపాధి కల్పిస్తున్నారు అనిసీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమా నికి పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు,డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి సహా పలువురు పారిశ్రామికవేత్తలు, వరుణ్ గ్రూప్ సిబ్బంది హాజరయ్యారు.

## ఎంఎల్‌సి జయమంగళ పిటీషన్‌పై ముగిసిన వాదనలు, తీర్పు రిజర్వు

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంఎల్‌సీ పదవికి రాజీనామా చేస్తూ తాను ఇచ్చిన లేఖపై శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు నిర్ణయం తీసుకోక పోవడాన్ని సవాలు చేస్తూ జయమంగళ వెంకట రమణ దాఖలు చేసిన వ్యాజ్యంపై హైకోర్టులో వాదనలు ముగి సాయి. తీర్పును రిజర్వు చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్ర సాద్ ప్రకటించారు. అంతకుముందు జరిగిన విచారణలో జయమంగళ తరపు న్యాయవాది అజయ్ వాదనలు వినిపిస్తూ రాజీనామా లేఖ సమర్పించి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఛైర్మన్ నిర్ణయం తీసుకోలేదు. ఏపీ శాసనసభ కార్యక లాపాల నిర్వహణ,విధానం లోని నిబంధన 186,అధికరణ 190(3)(బి) ప్రకారం రాజీనామ సమర్పించాక దానికి ఆమోదించడమో లేదా తిరస్కరించడమో ఏదో ఒకటి చేయాలి.నిర్ణయం తీసుకోవాల్సిన రాజ్యాంగబద్ధమైన భాధ్యత ఛైర్మన్‌పై ఉంది. రాజీనామా లేఖపై తగిన ఉత్తర్వులు జారీ చేసేలా ఛైర్మన్‌ను ఆదేశించండి' అని కోరారు. మండలి ఛైర్మన్ మోషేనురాజు తరపున సీనియర్ న్యాయవాది ఎం.నిరం జన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 'పిటీషనర్ తనంతట తానుగా రాజీనామా చేశారా?ఏదైనా ఒత్తిడి ఉందా అనే విషయంపై జయమంగళతో ఛైర్మన్ వ్యక్తిగతంగా మాట్లాడి నిర్ణయం తీసు కోవాలి.ఈ నేపథ్యంలో నవంబరు 28న హాజరు కావాలని ఈ నెల 8న ఛైర్మన్ నోటీసు ఇచ్చారు. ఫలానా విధంగా వ్యవహరించండి అని ఛైర్మన్ ను ఆదేశించడం కోర్టు అధికార పరిధిని దాటి వ్యవహరించడం అవుతుంది. అసాధారణ పరిస్థి తుల్లోమాత్రమే న్యాయస్థానాలు జోక్యం చేసుకో గలవు.వ్యాజ్యాన్ని కొట్టేయండి' అని కోరారు.

## రాష్ట్రంలో టెక్స్‌టైల్స్ పరిశ్రమ అభివృద్ధికి ప్రాధాన్యత: మంత్రి సవిత

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టెక్స్ టైల్స్ పరిశ్రమ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితతో టెక్స్ టైల్స్ పరిశ్రమ యజమానులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇన్సెంటివ్ లు, విద్యుత్ సరఫరాలో రాయితీలు, నూతన టెక్స్ టైల్స్ విధానంలో మార్పుల గురించి వివరించారు. గత ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల పరిశ్రమల నిర్వహణ భారంగా మారిందన్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల



ఏర్పాటుకు అనువైన వాతా వరణం నెలకొందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ వేస్తోందన్నారు. ముఖ్యంగా టెక్స్ టైల్స్ పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇందుకోసం నూతన టెక్స్ టైల్స్ విధానం తీసుకొచ్చా మన్నారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై ఫైనాన్స్, ఇండస్ట్రీస్, చేనేత, జౌళి శాఖ కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ తామన్నారు. టెక్స్ టైల్స్ ఇండస్ట్రీస్ యజమా నుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళిశాఖ కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖా రాణి తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ విచారణ ప్రకారం చర్యలు: మంత్రి పార్థసారథి

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆవ భూముల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏపీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలి పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ళ నిర్మాణంపై శాసనసభ ప్రశ్నోత్తరాల్లో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మిచ్చారు. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మిం చాలని రాజానగరం ఎంఎల్‌ఏ బత్తుల బలరా మకృష్ణ కోరారు. చాలా చోట్ల గత ప్రభుత్వం సెంటు భూమిలో ఇళ్ళ నిర్మాణం కోసం కేటా యించిన స్థలాలు ఖాళీగా ఉన్నాయని ప్రత్తిపాడు ఎంఎల్‌ఏ బూరగడ్డ రామాం జనేయులు సభ దృష్టికి తీసుకొచ్చారు.



సభ్యులు లేవనెత్తిన అంశాలపై మంత్రి పార్థసారథి సమాధాన మిచ్చారు. అర్బన్ ప్రాంతాల్లోని ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు కేటాయించడంతో కొన్ని అభ్యంతరాలు వచ్చాయని మంత్రి చెప్పారు. గతంలో టిడిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళను వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయకుండా బిల్లులను నిలిపివేసిందని, రూ.900 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. కొత్తగా ఇళ్ళు నిర్మించుకునేవారికి యూనిట్ ధర పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడతా

### కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చిరాంప్రసాద్

**విజయవాడ ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** గతంలో ఎన్నడూ లేని విధంగా బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తామని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ కె. బుచ్చి రామ్ ప్రసాద్ తెలిపారు. గొల్లపూడిలోని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లో మంగళవారం రాష్ట్ర దేవదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సమక్షంలో ఛైర్మన్ గా కె. బుచ్చి రామ్ ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కె. బుచ్చి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని ఆలా నిర్వీర్యం చేసినా బ్రాహ్మణ కార్పొరేషన్ ను తిరిగి అన్ని పథకాలతో పునరుద్ధరిస్తాం. గతంలో ఎవరూ బ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకున్నవారు లేరని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు బ్రాహ్మణుల సంక్షేమం కోసం దేశంలోనే మొదటిసారిగా బ్రాహ్మణుల సంక్షేమాన్ని మానిఫెస్టోలో పెట్టారని తెలిపారు.



బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చిరాంప్రసాద్ ఆశీర్వదిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్య మంత్రికే దక్కుతుందని అన్నారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేస్తా నన్నారు. దేవాలయాల్లో ఆగమ శాస్త్రం ప్రకారం కమిటీలు వేశామని అన్నారు. హిందువుల దేవాలయాలపై జరుగుతున్న దాడులపై కూడా కమిటీ వేయాలని చూస్తున్నామన్నారు. వెను కబడిన తరగతుల కాలనీల్లో 1,000 హిందూ దేవాలయాలు కట్టించాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించారని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి ఆశీర్వదిం చబ డిన బుచ్చిరామ్ ప్రసాద్ ఛైర్మన్‌గా బాధ్య తల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనడం సం తోషంగా ఉందన్నారు. బ్రాహ్మణుల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ కు దేవదాయ శాఖ కూడా తన సహాయ సహ కారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం బ్రాహ్మణుల పట్ల ఎంతో చేయూతను అందిస్తున్నదని, దేవాలయాల పాలకవ ర్గంలో బ్రాహ్మణులకు డైరెక్టర్‌లుగా అవకాశం కల్పించేందుకు నిబంధనలు కూడా మార్చామని తెలిపారు. వేద పం డితుల ఆర్థిక ఇబ్బందులను గమనించి రాష్ట్ర ప్రభుత్వం రూ.3 వేల నుంచి రూ. 6 వేలకు సంభావనను అందించా మన్నారు. అర్చక వృత్తిలో ఉన్న బ్రాహ్మ ణులకు గౌరవ వేతనం రూ. 10 వేల నుండి 15 వేలకు పెంచి అందిస్తున్నాం.

pfrda | nps national pension system #Zaruri Hai

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ మరియు డెవలప్‌మెంట్ అథారిటీ

జాతీయ పెన్షన్ వ్యవస్థలో చేరడానికి ఆమోదించబడిన పదవీ విరమణ నిధుల సభ్యులకు సమాచారం

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (PFRDA) అనేది PFRDA చట్టం, 2013 ప్రకారం స్థాపించబడిన ఒక చట్టబద్ధమైన అథారిటీ, ఇది జాతీయ పెన్షన్ సిస్టమ్ (NPS)తో సహా, ఆ చట్టం కింద నియంత్రించబడే పెన్షన్ పథకాల ద్వారా వృద్ధాప్య ఆదాయ భద్రతను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఉంది.
NPS అనేది నిర్వచించబడిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం మరియు దీనిని మొదట 2004లో కేంద్ర ప్రభుత్వం, కేంద్ర స్వయంప్రతిపత్తి సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర స్వయంప్రతిపత్తి సంస్థల ఉద్యోగుల కోసం ప్రవేశపెట్టారు. ఈ పథకాన్ని తరువాత స్వచ్ఛంద ప్రాతిపదికన కార్పొరేట్ ఉద్యోగులు మరియు భారతీయ పౌరులకు విస్తరించారు. NPS, సంవత్సరాలుగా వివిధ రంగాలకు ఆమోదించబడిన పెట్టుబడి మార్గదర్శకాల ప్రకారం, వివిధ ఆస్తి తరగతులలో రిజిస్టర్డ్ పెన్షన్ ఫండ్ల ద్వారా కార్పస్ పెట్టుబడి ద్వారా చందాదారులకు అధిక రాబడిని నిరంతరంగా అందచేస్తోంది, రిస్క్ మరియు రాబడి దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకుని. NPS గురించి మరిన్ని వివరాల కోసం, దయచేసి అథారిటీ వెబ్‌సైట్ - www.pfrda.org.in>Schemes>NPS ని సందర్శించండి.

ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని నిబంధనలు NPS కింద వివిధ పన్ను ప్రయోజనాలను అందిస్తాయి. నిష్క్రమించిన తర్వాత, ఇది సేకరించిన పెన్షన్ సంపదలో 60% వరకు పన్ను రహిత ఏకమొత్తంగా ఉపసంహరించుకోవడానికి అనుమతిస్తుంది, మిగిలిన మొత్తాన్ని వస్తువులు మరియు సేవల పన్ను (GST) మినహాయింపు ఉన్న యాన్యుటీ సర్వీస్ ప్రొవైడర్(లు) నుండి యాన్యుటీని కొనుగోలు చేయడానికి ఉపయోగించబడుతుంది.

NPS కింద అన్ని కార్యకలాపాలు PFRDA చట్టం, 2013 మరియు అథారిటీ నోటిఫై చేసిన నిబంధనల ప్రకారం నియంత్రించబడతాయి. ఇంకా, NPS కింద కార్యకలాపాలు పూర్తిగా డిజిటల్‌గా ఉంటాయి మరియు మొబైల్ యాప్‌లు లేదా సబ్‌స్క్రైబర్ లాగిన్ ఉపయోగించి రోజువారీగా సబ్‌స్క్రైబర్‌లకు అందుబాటులో ఉన్న వ్యక్తిగత పెన్షన్ కార్పస్‌పై నవీకరించబడిన సమాచారంతో పారదర్శకంగా నిర్వహించబడతాయి. సబ్‌స్క్రైబర్‌లు బహుళ పెన్షన్ నిధులు, ఆస్తి కేటాయింపు మరియు ఉద్యోగాలు, స్థానాలు మరియు ఉపాధి స్థితి అంతటా పోర్టబిలిటీ నుండి ఎంచుకోవడానికి కూడా వెసులుబాటును కలిగి ఉంటారు.

ఈ నోటీసు ద్వారా, ఆదాయపు పన్ను చట్టం, 1961 కింద నమోదు చేసుకున్న వివిధ ఆమోదించబడిన సూపర్‌యాన్యుయేషన్ ఫండ్‌ల సభ్యులు, NPS కింద ప్రయోజనాలు మరియు రాబడిని పొందవచ్చని తెలియజేయబడింది, దీని కోసం వారు NPSకి వలసను అనుమతించడానికి వారి సంబంధిత ఆమోదించబడిన సూపర్‌యాన్యుయేషన్ ట్రస్ట్/యజమానిని సంప్రదించవచ్చు. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని నిబంధనల ప్రకారం, ఆమోదించబడిన సూపర్‌యాన్యుయేషన్ ఫండ్‌ల నుండి NPSకి నిధులను ఒకేసారి బదిలీ చేసిన సందర్భంలో పన్ను నుండి మినహాయింపు లభిస్తుంది. సురక్షితమైన పెన్షన్ పొందిన సొసైటీ యొక్క ఆదేశాన్ని నెరవేర్చడానికి, దాని సభ్యులను NPSలోకి వలస వెళ్లడానికి వీలు కల్పించడానికి అథారిటీ ఆమోదించబడిన సూపర్‌యాన్యుయేషన్ ఫండ్‌లకు అవసరమైన మద్దతు మరియు మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది.

ఆమోదించబడిన సూపర్‌యాన్యుయేషన్ ఫండ్‌లు లేదా దాని వ్యక్తిగత సభ్యులు, సందర్భాన్ని బట్టి, అథారిటీ వెబ్‌సైట్ (www.pfrda.org.in)లో "Schemes>NPS>Superannuation Funds" ట్యాబ్ కింద పేర్కొన్న వివరణాత్మక విధానానికి అనుగుణంగా లేదా క్రింద అందించిన QR కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా NPSలోకి బదిలీని చేపట్టవచ్చు. ఇంకా, దీనికి సంబంధించి ఏదైనా విచారణను saf-information@pfrda.org.inకు లేదా అథారిటీ కార్యాలయానికి పంపవచ్చు.

చీఫ్ జనరల్ మేనేజర్
కోసం మరియు తరపున
పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ

24-9P□g7exHMNWJQE.qxd:24-9P□g7exHMNWJQE.qxd 1/1/02 8:12 AM Page 1



# విజయవాడలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

**గన్నవరం(కృష్ణా), సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర (సివిల్ సర్ వ్వెసెస్ ) డిప్యూటి కలెక్టర్‌లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ స్ల అసోసియేషన్ కార్యాలయాన్ని విజయవాడలో ప్రారంభించారు. రాష్ట్రవిభజన జరిగిన తరువాత కొత్తగా విజయవాడలోని బెంజ్‌సర్కిల్ సమీపంలో ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద మంగళవారం ఉదయం నూతన కార్యాలయాన్ని అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు యం.విశ్వేశ్వరనాయుడు, ప్రధానకార్యదర్శి మోహనరావు, కార్యనిర్వాహక కార్యదర్శి ఏ.రవీంద్రరావులు ప్రారంభించారు. డిప్యూటీ కలెక్టర్స్ సర్వీసెస్, ప్రమోషన్‌లు తదితర అన్ని రకాల ప్రయోజనాలు ఇప్పించేందుకు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి వాటి పరిష్కారానికి కృషిచేస్తామని నాయకులు ఈసందర్భంగా హామీ ఇచ్చారు. సమస్యల సాధనకు అసోసియేషన్ శక్తివంచన లేకుండా కృషిచేస్తుందని సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రాజధాని నిర్మాణంలో బ్యాంకర్లు భాగస్వాములు కండి

## బ్యాంకుల చైర్మన్లు, ఎండీలను కోరిన సిఎం చంద్రబాబు



తేనీటి విందులో సీఎం చంద్రబాబు,మంత్రులు నారాయణ,పయ్యావుల కేశవ్,బ్యాంకు చైర్మన్లు

**విజయవాడ, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** అమరావతిలో రీజనల్ ఆఫీసు ప్రారంభించాలని, అలాగే రాజధానిలో చేపట్టే వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ బ్యాంకుల చైర్మన్లు, ఎండీలను కోరారు. లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశంలో భాగంగా విజయవాడ వచ్చిన పలు బ్యాంకుల చైర్మన్‌లు, ఎండీలకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం తేనీటి విందు ఇచ్చారు. రాష్ట్రంలో చేపడుతున్న ప్రాజెక్టులు గురించి వారికి వివరించారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా నిర్మిస్తున్నందున విస్తృత అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. ఇప్పటికే వివిధ బ్యాంకులకు రాజధానిలో స్థలాలు కేటాయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు.

15 నెలల కాలంలో రాష్ట్రా నికి వచ్చిన పెట్టుబడులు, కేంద్ర సహకారంతో చేపట్టిన ప్రాజెక్టుల గురించి వారికి తెలిపిన ముఖ్యమంత్రి పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లు, జాతీయ రహదారులు, క్వాంటం వ్యాలీ తదితర పనుల పురోగతిని వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, ప్రణాళికల గురించి చెప్పారు. విద్యుత్, వ్యవసాయం, ఇరిగేషన్, విద్య, వైద్య రంగాల్లో, పౌర సేవల్లో టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తున్నామని అన్నారు.

ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, పి నారాయణ, ఎంపీ బాలశౌరి, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసులు శెట్టి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రామ సుబ్రమణ్యన్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎండీ దేవదత్త చంద్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండీ అశోక్ చంద్ర, ఇండియన్ బ్యాంక్ ఎండీ బినోద్ కుమార్, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ రజనీష్ కర్నాటక్, కెనరా బ్యాంక్ ఎండీ సత్యనారాయణ రాజు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సీఎండీ పరమేందర్ చోప్రా, ఐఆర్‌డీఏఐ చైర్ పర్సన్ అజయ్ సేత్, నేషనల్ ఇన్సూరెన్స్ చైర్మన్ రాజేశ్వరీ సింగ్ ముని, ఎల్ఐసీ ఎండీ సత్పాల్ భాను, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ సీఎండీ భూపేష్ సుశీల్ రాహుల్, ఓరియంటల్ ఇన్సూరెన్స్ సీఎండీ సంజయ్ జోషి, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా ఈడీ సంజయ్ లాల్లా తదితరులు హై టీలో పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్‌గా డా.వంపూరు గంగులయ్యతో ప్రమాణం చేయిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

# జానపద కళల పరిరక్షణకు కృషి

## మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలో జానపద కళలు, సృజనాత్మకతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడ బెరం పార్క్ లోని హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ చైర్మన్ గా డా. వంపూరు గంగులయ్యతో మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. కూటమి ప్రభుత్వం కళారంగానికి పెద్దపీట వేస్తుందని, కవులు, కళాకారులు, రచయితలకు సముచితస్థానం కల్పిస్తుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జానపద కళలకు పునర్ వైభవం తీసుకొస్తామన్నారు. జానపద కళారూపాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. గడచిన ఐదేళ్లలో అనేక కళారూపాలు విస్మరణకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంతరించిపోతున్న జానపద కళలకు పునరుత్తేజం తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. కేంద్ర సహకారంతో కళాకారుల పెన్షన్ పునరుద్ధరిస్తామన్నారు. అభినందన మాత్రమే కోరుకునే అల్ప సంతోషి కళాకారుడు అని, కళాకారులని ఆదరించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా సాంస్క ృతిక శాఖ అధికారులను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వంపూరు గంగులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా సమర్థవంతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ మంత్రి దుర్గేష్ అద్భుతమైన రంగస్థల నటుడుని కొనియాడారు. జన హృదయం నుండి పుట్టిన జానపద కళల అభివృద్ధికి గంగులయ్య కృషిచేస్తారని భావిస్తున్నాను అన్నారు. కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషా దేవి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్, సాంస్క ృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జున రావు, రాష్ట్ర సాంస్క ృతిక మరియు సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డప్పల నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, వీర మహిళలు సౌజన్య, అన్నపూర్ణ, గంగులయ్య కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు దిట్ట

## అక్రమ కేసులపై ప్రజా తిరుగుబాటు తప్పదు: కాకాణి


పోస్టర్స్‌ను విడుదల చేస్తున్న వైఎస్సార్సీ నాయకులు

**ఆత్మకూరు (నెల్లూరు), సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** లేనిది ఉన్నట్లుగా చేయనిది చేసినట్లుగా నమ్మించడంలో చంద్రబాబు దిట్ట అని , తమ ప్రభుత్వంలో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమాన్ని అభివృద్ధిని తాము పూర్తిస్థాయిలో చెప్పుకోలేకపోయామని, అయితే తాను చేయంది కూడా చంద్రబాబు ప్రజలకు చెప్పుకుంటూ నమ్మించే యత్నం చేస్తున్నారని వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్‌గార్డెన్స్‌లో మాజీ శాసనసభ్యుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఆత్మకూరు నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం, రీకాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి కంటే అధికంగా సంక్షేమాన్ని అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు తాను ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల్లో అన్నింటా ప్రజలను మోసం చేశారన్నారు. ఎన్నికల సమయంలో తల్లికి వందనం పేరుతో కటుంబంలోని ప్రతి ఆడబిడ్డకు 15వేల రూపాయలు ఇస్తామని చెప్పారని ఈప్రకారం కోటి మందికి ఇవ్వాల్సి ఉండగా అనేక సాకులు చూపి 60లక్షల మందికి ఇచ్చారని ఇది మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. రైతులకు అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తానన్న 20వేల రూపాయలు అధికారంలోకి వచ్చాక ఒక సంవత్సరం ఎగ్గొట్టి అరాకొరగా ఇవ్వడం మోసం కాదా అన్నారు. మూడు సిలిండర్లు మహిళలకు ఇస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు రెండు సిలిండర్లకు డబ్బులు ఇస్తామనడం మోసంకాదా, బస్సులు పెంచకుండానే ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టి ప్రతి బస్సు ఓవర్‌లోడ్ తో మహిళలతో పాటు అందులో ప్రయాణించే వారికి కూడా పడరానిపాట్లు పడేలా చేస్తున్నారన్నారు.

ఆడబిడ్డ నిధి 15వేల రూపాయల వంతున ఎన్నికల్లో చంద్రబాబు చెబితే అదే విషాన్ని టిడిపి మంత్రి నిమ్మల రామానాయుడు నీకు 15వేలు, నీకు 15వేలు అంటూ చెప్పిన డైలాగులు బాగా పాపులర్ అయ్యాయన్నారు. చంద్రబాబు మాత్రం పి4పేరుతో ఆడబిడ్డలను దగా చేశారన్నారు. నిరుద్యోగ భృతి 3వేలు ఇస్తామని చెప్పి 16నెలల పాలనలో ఆ విషయాన్ని మర్చిపోయారన్నారు. ఇలా ప్రతి పథకాన్ని మోసపూరిత హామీలతో తుంగలో తొక్కి ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డితోపాటు ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుటుంబాలకు ప్రజల్లో విశ్వసనీయత ఉందని కాకాణి ఈసందర్భంగా పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో నాడు దివంగత మంత్రి గౌతంరెడ్డిని నేడు తనను అత్యంతంగా అభిమానిస్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తల అభిమానం మరువజాలనన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అవినీతి తాండవిస్తుందని , ఇసుకదందాలు, మట్టి మాఫియాలు అధికంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు.స్థానిక మంత్రి ఇటీవల తమకుటుంబంపై చేసిన విమర్శలు అవాస్తవమన్నారు. తాము గతంలో 25ఎకరాల భూమిని తనతండ్రి మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఇచ్చి నవోదయ విద్యాలయాన్ని స్థాపించారని అందుకు సంబంధించి తాము ఒక్క సెంటు కూడా ప్రభుత్వం నుండి పొందలేదని ఈ విషయమై విమర్శలు చేసిన మంత్రి సమాధానం చెప్పాలని విమర్శలను రుజువు చేయాలని ఆయన సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి, వైసిపి మహిళా రీజనల్ అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరి, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు చిట్టమూరి జితేంద్రనాథ్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, పీర్ల పార్థసారధి, రావుల లక్ష్మి, అనంతసాగరం, ఏఎస్‌పేట మండలాధ్యక్షులు పెయ్యల సంపూర్ణమ్మ, బోయిళ్ళ పద్మజారెడ్డి, వైసిపి వివిధ స్థాయి నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, నందా ఓబులేశు, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, పులిమి రమేష్‌రెడ్డి, కంటాబత్తిన రఘునాధరెడ్డి, బిజివేముల పిచ్చిరెడ్డి, చెన్ను వెంకటేశ్వర్లురెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, బొర్రా సుబ్బిరెడ్డి, చిట్టెం శ్రీనివాసులు, కరిముల్లా, అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జిఓ నం.190లో స్థానికతపై తెలంగాణ ప్రభుత్వం స్పందించాలి

## 27న చలో హైదరాబాద్‌కు ఉద్యోగ ఉపాధ్యాయ జెఎసి పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** జిఓ నెంబర్ 190లో స్థానికతపై ప్రభుత్వం స్పందించాలని 317 ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ టి.విజయ్‌కుమార్,ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.జీవో నం.370 ఉద్యోగ ఉపాధ్యాయ బాధితులకు తాత్కాలిక డిప్యూటేషన్ల కోసం ఉపశమనం కొరకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం. 190ను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జీవో 317 జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 27న చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 190లో స్థానికతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, డిప్యూటేషన్ జీవో190లో కూడా స్థానికత లేదనే విషయం పైన స్పందించాలని కోరారు.ఈ జీవో ద్వారా తాత్కాలిక డిప్యూటేషన్‌లో కేవలం కొంతమందికి మాత్రమే అవకాశాన్ని కల్పించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 317 బాధితులు అందరికీ న్యాయం జరిగేలా శాశ్వతంగా వారి సొంత జిల్లా జోన్లకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ అంశంపై ఈనెల 27న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టామని 317 జీవో బాధితులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.


ప్రపంచ తెలుగు మహాసభలకు గోవా గవర్నర్ అశోక్ గజపతిని ఆహ్వానిస్తున్న గజల్ శ్రీనివాస్

# ప్రపంచ తెలుగు మహాసభలకు రండి

## గోవా గవర్నర్‌ను ఆహ్వానించిన గజల్ శ్రీనివాస్

**విజయవాడ, సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు లో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న 3 వ ప్రపంచ తెలుగు మహాసభలకు గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి ని కలసి ఆహ్వానించినట్లు ఆంధ్ర సారసత్వ పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. జనవరి 5 వ తేదిన ఉదయం 10 గంటలకు మహాసభలలో భాగంగా జరిగే ఆంధ్ర వైభవం సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి తెలుగు సాహితీ ,సాంస్కృతిక , సేవా రంగ ప్రముఖులకు ఆంధ్రశ్రీ , ఆంధ్ర సారస్వత భూషణ, ఆంధ్ర సారస్వత రత్న పురస్కారాలను అందజేసి తెలుగు ప్రజలను ఉద్దేశించి ప్రసం గించమని కోరగా గోవా గవర్నర్ సానుకూలంగా స్పందించారని డా.గజల్ శ్రీనివాస్, ముఖ్య సమన్వయ కర్త పి.రామచంద్ర రాజులు తెలిపారు.

**ఉత్తమ లఘు చిత్రం "పెద్ద బాల శిక్ష"**

ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలుగు వికాసం పై నిర్వహించిన లఘు చలన చిత్ర పోటీలలో పెద్ద బాల శిక్షకు ప్రథమ బహుమతి లభించిందని ఆంధ్ర సారసత్వ పరిషత్అధ్యక్షులు డా, గజల్ శ్రీనివాస్ , ముఖ్య సమన్వయ కర్త పి. రామ చంద్ర రాజులు తెలిపారు.ఉనికి , తెలుగు వైభవం చిత్రాలకు ద్వితీయ, తృతీయ బహుమతులు , సుమధురం, కాసేపు తెలుగు లో మాట్లాడుకుందాం, మహాశయులు మళ్ళీ పుట్టాలి చిత్రాలు ప్రత్యేక ప్రశంసా బహుమతులు గెలుచుకున్నాయి.ఉత్తమ దర్శకుడు ఉనికి , అభిజిత్ సాయి రెడ్డి, ఉత్తమ రచన,సంభాషణలు శ్వాస, వజ్రనాభ నటరాజ్ మహర్షి , ఉత్తమ నటి మా తెలుగు తల్లికి మల్లెపూదండ నర్తకి, ఉత్తమ నటుడు పెద్ద బాలశిక్ష ఉదయ్ భాగవతుల, ఉత్తమ ఛాయాగ్రహణం మధులిక అభి. ఉత్తమ కూర్పు , సూర్య అకొండి, తెలుగు వైభవం కు వ్యక్తిగత ప్రతిభా బహుమతులు గెలుచుకున్నారని పోటీల జ్యూరీ చైర్మన్‌గా శ్రీ లోహిత్ కుమార్ , సభ్యులు గా సాకేత్ ఉదయగిరి, లిరేష కూనపరెడ్డి నిర్వహించారు. తొలుత తెలుగు చలన చిత్ర ప్రముఖులు కోన వెంకట్ , దర్శకులు దశరథ్, బి.వి ఎస్.రవి, సిరాశ్రీ, మన చౌదరి లను వొకేషనల్ ఎక్సలెన్సీ అవార్డును రోటరీ క్లబ్ గుంటూరు ప్రదానం చేసింది. విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షులు డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ , శాసన సభ్యులు నజీర్ అహ్మద్ , సాంస్క ృతిక మండలి అధ్యక్షురాలు పొడపాటి తేజస్విని, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బుచ్చి రామప్రసాద్, పరిషత్ నిర్వాహకులు రెడెప్ప ధవేజ్, మేడి కొండ శ్రీనివాస్, అన్నా ప్రగడ రవి శ్రీనివాస్, డా.కత్తి వెంకటేశ్వరావు, వాసిరెడ్డి విద్యాసాగర్, లఖంరాజు సునీత తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణా దేవిగా దుర్గమ్మ

## పెరిగిన భక్తుల రద్దీ

## క్షేత్రస్థాయిలో కలెక్టర్, ఇఓ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాల్లో గాయత్రిదేవిగా భక్తులను కటాక్షించారు. సకల వేదాలకు నెలవై సకల దేవతలకు ప్రతిస్వరూపంగా ఆరాధనాలందుకునే గాయాత్రిమాత అలంకారంలో భక్తులు దుర్గమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. కలెక్టర్ .లక్ష్మీషా, కమీషనర్ రామ చంద్రమోహన్, ఇఓ వికె .శీనా నాయక్ లు ఏర్పాట్లు ఎపపటికపుడు పరిశీలిస్తూ భక్తుల మన్ననలందుకున్నారు.

**రెండోరోజు 60,041 భక్తులకు దర్శనం:** రెండవ రోజు సాయంత్రం 5 గంటలకు 60,641 మంది భక్తులు దుర్గమ్మవారిని శ్రీ గాయత్రి మాతగా దర్శించుకున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ వెల్లడించారు. 16,629 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. వృద్దులకు, వికలాంగులకు బ్యాటరీ బండ్ల ద్వారా ఆలయానికి తీసుకొచ్చి శ్రీఅమ్మవారి దర శ్నన ఏర్పాటు చేశారు.

**రెండోరోజు ఆదాయం రు. 25.48,725లక్షలు**

టికెట్ల అమ్మకం, ప్రసాదాలు ద్వారా మొత్తం రు. 25.48,725ల ఆదాయం సాయంత్రం 5 గంటల వరకు లభించిందన్నారు.

**ప్రోటోకాల్ ప్రముఖులు దర్శన సమయం పాటించాలి:** "దసరా ఉత్సవాలు సందర్భంగా శ్రీ కనక దుర్గ అమ్మవారి దర్శనం కోసం వచ్చే ప్రోటోకాల్ పరధిలోకి వచ్చే ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ వ్యవస్థలకు చెందిన వారు ప్రతి రోజు ఉదయం 7 నుండి 9 వరకు, సాయంత్రం 3 నుండి 5 వరకు దర్శనం నిమిత్తం రావొచ్చు అని,భక్తుల రద్దీ రీత్యా ఆ తరువాత వచ్చే వారిని అనుమతించలేమని ఆలయ ఈవో శీనా నాయక్ స్పష్టంగా పేర్కొన్నారు.అదే విధంగా దసరా రోజుల్లో ప్రతి రోజు సాయంత్రం 6.30 నుండి 7.30 వరకు అమ్మవారి ఆలయ శుద్ధి, నైవేద్యం, పంచ హారతులు సందర్భంగా బంగారు వాకిలి నుండి అమ్మ వారి దర్శనం అనుమతించబడదని గమనించగలరు.

**క్షేత్రస్థాయిలో కలెక్టర్ లక్ష్మీషా :** దుర్గఅమ్మవారి దర్శన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్... సాధారణ భక్తుడిగా క్యూలైన్లో దర్శనం భక్తులతో కలసి సాగిన జిల్లా పాలనాధికారి లక్ష్మీషా క్యూలైన్ల నిశిత పరిశీలన చేశారు. బస్టాండు, సీతమ్మ వారి పాదాలను సందర్శనచేసి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారుభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తులతో కలిసి అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు. పండిట్ నెహ్రూ బస్టాండును సందర్శించి ప్రయాణికులతో మాట్లాడారు. సీతమ్మ వారి పాదాల వద్ద భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.



రాష్ట్ర మంత్రులకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ శీనా నాయక్, వృద్దులు వికలాంగులకు సేవలందిస్తున్న దృశ్యం

**ఉపరాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయాలి:**

.. అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ అన్నారు. ఈనెల 24వ తేదీ బుధవారం గౌరవ భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ నగర పర్యటనకు రానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ ఆదేశించారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ బుధవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇంద్రకీలాద్రి చేరుకుని అమ్మవారిని దర్శించుకోవడంతోపాటు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో పర్యటనకు సంబంధించి తీసుకోవాల్సి న ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీ శ మంగళవారం ఆలయ ఈవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. పటిష్ట భద్రతతో పాటు ఉపరాష్ట్రపతికి స్వాగతం పలకడంతో, అమ్మవారి దర్శనానికి చేయాల్సి న ఏర్పాట్లపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఆలయ ఈవో వీకే శీనా నాయక్, అధికారులు పాల్గొన్నారు.

**-శ్రీఅమ్మవారిని దర్శించుకున్న వివిపిలు:**

శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్. సవిత, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, బండారు శ్రావణి శ్రీ, గల్లా మాధవి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, మెదక్ ఎంపి రఘునందనరావు మంగళవారం దర్శించుకున్నారు.

**కోరినన్ని లడ్డూ ప్రసాదం సిద్ధం:** దసరాఉత్సవాలు జరిగే 11 రోజులకు 36 లక్షల లడ్డూలు సిద్ధం చేశామని, మూలా నక్షత్రం, విజయదశమి రోజున ఉచిత లడ్డు ప్రసాదం పంపిణీ ఉచితంగా చేయడంతోపాటు. నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ వెల్లడించారు. లడ్డూలు ఎక్కువ కాలం నిలువ ఉండేలా అత్యంత నాణ్యత కలిగిన శనగపిండి, పంచదార, నూనె, నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, యాలకుల పొడి వాడుతున్నట్లుగా గమనించారు. అత్యంత పరిశుభ్ర వాతావరణంలో ఈ లడ్డు ప్రసాదం తయారు అవుతోందని వివరించారు. లడ్డు తయారీ కేంద్రాల నుంచి ఇతర ప్రాంతాల లడ్డు విక్రయ కేంద్రాలకు రవాణా చేసే సమయంలో రవాణా వాహనాలకు ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను చక్క దిద్దాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో దేవస్థానం ప్రసాదం కేంద్రం సహాయక అధికారి ఎం ఎస్ ఎల్ శ్రీనివాస్, పర్యవేక్షణ అధికారి శ్రీనివాసరావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

**- రియల్ టైం ఫీడ్బ్యాక్ ఆధారంగా సేవలు:**

రియల్ టైం ఫీడ్ బ్యాక్ ఆధారంగా భక్తులకు సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ తెలిపారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ చేసిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక రవాణా సదుపాయం కల్పించామని తెలిపారు.


**దివ్యాంగులకు, వృద్ధులకు "సేవాదళ్" బృందం చేయూత :** శ్రీదుర్గ అమ్మవారి దర్శనానికి వచ్చే దివ్యాంగులు, వృద్ధులకు పోలీసు సేవాదళ్ బృందాలు చక్కటి సేవలందిస్తున్నాయి. పదిమంది సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ బృందాలు వేకువ జాము నుంచి రాత్రి దర్శనం పూర్తయ్యే వరకు దివ్యాంగులు, వృద్ధులు దర్శనం చేసుకోవడంలో సాయం చేస్తూ భక్తుల ప్రశంసలు పొందుతున్నాయి.నవరాత్రులలో రెండవ రోజైన మంగళవారం గాయత్రీ దేవి రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారిని సేవించుకోవడానికి సత్తుపల్లి నుంచి ఎం. రజని అనే దివ్యాంగురాలు తన భర్త కృష్ణయ్యతో కలసి విజయవాడకు వచ్చారు. వృద్ధుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులో ఇంద్రకీలాద్రి పైకి చేరుకోగా, అక్కడి నుంచి చక్రాల కుర్చీలో సేవాదళ్ సభ్యులు ఆమెను దర్శనానికి తీసుకువెళ్లారు. పోలీస్ ఏఆర్ విభాగానికి చెందిన ముగ్గురు మహిళా సేవాదళ్ సభ్యులు తనకు ఏ ఇబ్బంది కలగకుండా చూసుకున్నారని, వారికి, పోలీస్ శాఖకు, దేవస్థానానికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని కృష్ణయ్యరజనీ దంపతులు చెప్పారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:** దుర్గమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**వైభవంగా నగరోత్సవం:** సాయంసంధ్యాకాలంలో శ్రీ గంగాభవాని సమేత మల్లేశ్వర స్వామివార్ల నగరోత్సవం వైభవంగా జరిగింది.

# సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

**కోవూరు, (నెల్లూరు), సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలిశారు. మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. నియోజకవర్గంలో పెండింగ్ విషయాలను సీఎం దృష్టికి తెచ్చారు. నియో జకవర్గ అభివృద్ధికి సంబంధించి వివిధ అం శాలపై సీఎం చంద్రబాబుకి వినతి పత్రాలు అందజేశారు. అలాగే వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసు కువెళ్లారు. ప్రశాంతమ్మ వినతులపై స్పందించిన సీఎం తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



# ఆయుష్మాన్ భారత్.. ఆరోగ్య విప్లవం

## ప్రజలకు రూ.5 లక్షల దాకా ఉచిత ఆరోగ్య బీమా అందిస్తున్నాం: ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** పేద, ధనిక తేడా లేకుండా ప్రజలందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం ఓ విప్లవమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఆ పథకం ప్రజారోగ్య రంగంలో విప్లవాన్ని సృష్టించిందని, లబ్ధిదారులకు ఆర్థిక రక్షణ, గౌరవాన్ని నిర్ధరిస్తుందని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ అమల్లోకి వచ్చి నేటితో ఏడు సంవత్సరాలు పూర్తి కాగా, మోడీ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. నేటితో మనం ఆయుష్మాన్ భారత్ పథకం మొదలుపెట్టి 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాం. ఇది భవిష్యత్తు అవసరాలను ముందుగానే ఊహించి, ప్రజలకు అత్యున్నత నాణ్యతతో పాటు సరసమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధరించడంపై దృష్టి సారించి తీసుకున్న ఒక కార్యాచరణ అని ప్రజారోగ్య రంగంలో ఒక విప్లవాన్ని చూస్తోంది. ఆయుష్మాన్ భారత్ ఆర్థిక రక్షణ, గౌరవాన్ని నిర్ధరించింది" అని మోడీ తెలిపారు. సాంకేతికత, మానవ సాధికారతను భారత్ఎలా మరింత ముందుకు తీసుకువెళుతుందో ఆ పథకం ప్రపంచానికి చూపించింది" అని మోడీ అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం 55 కోట్లకు పైగా పౌరులకు వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య హామీ పథకంగా ప్రశంసించింది. ఇప్పటివరకు 42 కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ అయ్యాయని చెప్పింది. లక్షలాది కుటుంబాలను రక్షించిన ఆయుష్మాన్ భారత్ ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల ప్రభుత్వ ఆరోగ్య వ్యయం 29 శాతం నుంచి 48 శాతానికి పెరిగిందని, ప్రజల ఖర్చు 63 శాతం నుంచి 39 శాతానికి తగ్గిందని చెప్పింది. అనారోగ్యం సమయంలో లక్షలాది కుటుంబాలను రక్షించిందని వెల్లడించింది. అనారోగ్యం వచ్చినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదనే ధ్యేయంతో మొదలుపెట్టామని తెలిపింది. ఏటా ఆరు కోట్లకు పైగా కుటుంబాలను రక్షించిందని పేర్కొంది. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని 2018 సెప్టెంబర్లో కేంద్రం లాంఛనంగా ప్రారంభించింది. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు ఏటా రూ.5 లక్షల వరకు లబ్ధి పొందుతారు. అన్ని సామాజిక, ఆర్థిక వర్గాలకు చెందిన వృద్ధులకు వైద్యబీమా లభిస్తుంది. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు.

ఇప్పటికే ఆయుష్మాన్భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. సిజిహెచ్ఎస్, ఎక్స్ సర్వీస్మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్స్కీం, ఆయుష్మాన్ సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ పథ కాల కింద ఉన్న వయోవృద్ధులు వాటినిగానీ, ఎబిపి ఎంజెఎవైనిగానీ ఎంచుకోవచ్చు. ప్రైవేటు వైద్య ఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. ఈ పథకం కింద దేశంలోని పేద కుటుంబాల్లోని ప్రతి సభ్యునికి ఆయుష్మాన్ కార్డు అందిస్తారు. ఈ కార్డుతో ఆసుపత్రిలో చేరినప్పుడు రూ. 5లక్షల వరకు వైద్యసేవలు ఉచితం.



# కోర్టులు బకాయిలు వసూలుచేసే రికవరీ ఏజెంట్లు కాదు

## సుప్రీంకోర్టు తీవ్ర అసహనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** న్యాయస్థానాలు బకాయిలు వసూలుచేసే రికవరీ ఏజెంట్లు కాదని సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ఈ ధోరణి మంచిది కాదని అసహనం వ్యక్తంచేసింది. ఉత్తరప్రదేశ్కు చెందిన ఓ కేసును విచారిస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం ఈ విధంగా స్పందించింది. డబ్బు రికవరీ అనేది సివిల్ వివాదమని, సివిల్ వివాదంలో అరెస్టును ఒక సాధానంగా ఉపయోగించరాదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్లతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. డబ్బు తీసు కున్న వ్యక్తి ఆ డబ్బు రికవరీకి వెళ్లిన వ్యక్తిని కిడ్నాప్ చేశాడని యూపికి చెందిన ఓ కేసులో పోలీసులు అభియోగాలు మోపడంపై కోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. క్రిమినల్ చట్టాలను దుర్వినియోగం చేస్తోన్న సంప్రదాయాన్ని ఈకేసు ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించింది. న్యాయం చేసే విధానానికి ఈ కేసు తీవ్ర ముప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. బకాయిల మొత్తాన్ని వసూలు చేయడానికి కోర్టులేమీ రికవరీ ఏజెంట్లు కావని, న్యాయవ్యవస్థ దుర్వినియోగాన్ని అనుమ తించబోమని కోర్టు స్పష్టంచేసింది. ఎవరినైనా అరెస్టు చేసే ముందు తమ వద్దకు వచ్చిన ఆ కేసు క్రిమినలా సివిలా అని పోలీసులు సరిగా పరిశీలిన చేయాలని సూచించింది.

ఇలాంటి కేసులు పోలీసులను క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేస్తా యని పేర్కొంది. సివిల్ వివాదాల్లో వేధింపుల సాధనంగా క్రిమినల్ చట్టాలను ఉపయోగించకుండా నిరోధించేందుకు తెలివిగా వ్యవహరించాలని యూపి ప్రభుత్వ తరఫు న్యాయవాదికి సుప్రీంకోర్టు సూచించింది. పోలీసులు తమవద్దకు వచ్చిన కొన్ని క్లిష్టమైన కేసులు సివిలో క్రిమినలో తెలుసుకునేందుకు పదవీ విరమణ పొందిన న్యాయమూర్తులను జిల్లాలకు ఒకరు చొప్పున నోడల్ అధికారులు నియమించవచ్చని సలహా ఇచ్చింది.



# మహిళా పోలీసుల ఎన్కౌంటర్

## దోపిడీ దొంగ అరెస్టు

### బైక్, ఫోన్, ట్యాబ్ స్వాధీనం

**ఘజియాబాద్, సెప్టెంబర్ 23:** ఉత్తర్ప్రదేశ్లోని ఘజియాబాద్లో ఆదివారం రాత్రి అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ పోలీస్ చెక్ పోస్ట్ వద్ద అనుమానితుడు బైక్పై వెళ్తుండగా, అడ్డుకున్న పోలీసులపై కాల్పులకు పాల్పడ్డాడు. అప్రమత్తమైన పోలీసులు జరిపిన కాల్పుల్లో నిందితుడి కాలికి తూటా తగిలి కింద పడిపోయాడు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు 22ఏళ్ల జితేంద్రపై స్నాచింగ్, దోపిడీ, దొంగతనం తదితర కేసులు ఉన్నాయి. పోలీసుల విచారణలో నిందితుడు ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో బైక్లు, స్కూటర్లు దొంగలిస్తున్నాడు. ఫోన్లు, ట్యాబ్స్ తదితర ఖరీదైన ఎలక్ట్రానిక్ పరికరాలను దొంగలించి సొమ్ము చేసుకుంటున్నట్లు గుర్తించారు. నిందితుడి నుంచి బైక్తోపాటు ఓఫోన్, ట్యాబ్ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇవన్నీ కూడా దొంగలించినవేనని చెప్పారు. ఈ ఆపరేషన్లో పాల్గొన్న పోలీసులంతా మహిళలే కావడం విశేషం. ఘజియాబాద్లో తొలిసారి మహిళా పోలీసులు ఎన్కౌంటర్లో పాల్గొనడం ఉత్తంప్రదేశ్ చరిత్రలో మొదటిసారి అని సీనియర్ పోలీస్ అధికారి ఉపాసన పాండే తెలిపారు.

# భరణంకోసం గొంతెమ్మ కోరికలు అనుచితం

## పట్టుబడితే ప్రతికూల తీర్పులు ఎదుర్కోవాలి: 'సుప్రీం' ధర్మాసనం హెచ్చరిక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** పెళ్లైన 14 నెలల్లోనే విడాకులు కోసం దరఖాస్తు చేసిన ఓ వివాహిత తనకు భరణంగా రూ.5 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేయడంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మొత్తం కోసం పట్టుబడితే చాలా కఠినమైన తీర్పు తప్పదని జస్టిస్ జేబీ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం ఆ మహిళను హెచ్చరించింది. అమెజాన్లో ఇంజినీర్గా పనిచేస్తోన్న ఆమె భర్త విడాకుల సమయంలో భరణంగా రూ.35 లక్షలు ఇవ్వడానికి సిద్ధమయ్యాడు. కానీ, ఆ మహిళ మాత్రం తనకు రూ.5 కోట్లు ఇస్తేనే విడాకుల పత్రంపై సంతకం పెడతానని పట్టుబట్టింది. అయితే, మహిళ తరపు న్యాయవాది విచారణలో ఆమెభర్తతరపు లాయర్ వాదనలను తోసిపుచ్చారు. మధ్యవర్తిత్వ కేంద్రంలో ఈ మొత్తాన్ని తగ్గించారని, తన క్లయింట్ ముందు డిమాండ్ చేసినా తర్వాత రాజీకి వచ్చారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జస్టిస్ పార్థివాలా. భర్త తరపు న్యాయవాదిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆమెను వెనక్కిపిలిచి మీరు పెద్దతప్పు చేస్తున్నారు.. ఆమెను ఎవరూ ఆపలేరు ఆమె కలలు చాలా పెద్దవి" అని వ్యాఖ్యానించారు. భరణంగా రూ.5 కోట్లు కావాలనే డిమాండ్ అమోదయోగ్యం కాదని, అలాంటి వైఖరి ప్రతికూల తీర్పును ఆహ్వానించడమేనని న్యాయమూర్తి అన్నారు. తదుపరి సర్దుబాటు చర్చలకోసం దంపతులు ఇద్దరూ సుప్రీం కోర్టు మధ్యవర్తిత్వ కేంద్రానికి రావాలని అల్టమేటం జారీచేసింది. ఇదే సమయంలో రూ.5 కోట్ల భరణం డిమాండ్ చేస్తే ప్రతీకూల తీర్పు ఎదుర్కొక తప్పదని హెచ్చరించింది. గతేడాది ఏప్రిల్లో వివాహం చేసుకున్న ఓ జంట విబేధాల కారణంగా విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో విడాకుల కోసం కోర్టును ఆశ్రయించగా భరణంవిషయంలో భార్య గొంతెమ్మ కోరికలు కోరడం గమనార్హం. గతంలోనూ ఓ మహిళ కూడా ఇలాగే తనకు విడాకుల సమయంలో రూ.18 కోట్లు, బీఎండబ్ల్యూ కారు ఇవ్వాలని కోరింది. 14 నెలల కిందటే వివాహం చేసుకుని, ఏడాది పాటే దాంపత్య జీవితం కొనసాగించిన ఈజంట విడిపోవాలని నిర్ణయించుకుంది ఏది ఏమైనా ఇదిదురదృష్టకరం.. కానీ, వివాహబంధం రద్దు కోసం భరణంగా భార్య రూ.5కోట్లు కావాలని డిమాండ్చేసినట్టు మాకు సమాచారం ఉంది, భార్య ఇలాంటి పట్టుదలతోనే ముందుకువెళ్తే ఆమెకు వ్యతిరేకంగా ఆదేశాలు ఇవ్వాల్సిరావచ్చు. కాబట్టి ఈ వివాదానికి ముగింపు పలికేలా ఆమోదయోగ్యమైన, సబబైన డిమాండ్లు భార్యపెట్టాలని మేము ఆశిస్తున్నాం'అని జస్టిస్ పార్థీవాలాఅన్నారు. ఇరువర్గాలు అక్టోబర్ 5న సుప్రీం కోర్టు మధ్యవర్తిత్వ కేంద్రంముందు హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

# ప్రముఖ మలయాళ నటుల ఇళ్లల్లో కస్టమ్స్ అధికారుల సోదాలు

## స్మగ్లింగ్ద్వారా వచ్చిన హైఎండ్ కార్లు కొన్నట్లు వారిపై ఫిర్యాదులు



**కోచి, సెప్టెంబరు 23:** మలయాళ నటులు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్సుకుమారన్ నివాసాలపై కస్టమ్స్ అధికారులు దాడులుచేశారు. మంగళవారం ఉదయం కోచిలోని వారి నివాసాల్లో సోదాలు చేపట్టారు. లగ్జరీ కార్ల స్మగ్లింగ్ ఆరోపణలకు సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా అధికారులు 'ఆపరేషన్ నమకూర్' చేపట్టారు. ఇందులో భాగంగానే దుల్కర్, పృథ్వీరాజ్ నివాసాలతో పాటు కేరళలోని 5జిల్లాల్లో 30 చోట్ల సోదాలు జరుపుతున్నారు. ఒక ఆన్లైన్ మ్యాగజైన్ కథనం ప్రకారం లగ్జరీ కార్లను భూటాన్ నుంచి అక్రమంగా రప్పించుకున్నారని దుల్కర్, పృథ్వీరాజ్లపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు భూటాన్ ఆర్మీకి చెందిన హైఎండ్ వాహనాలను కొనుగోలు చేసి అక్రమంగా రీసేల్ చేసే గ్యాంగు నుంచి నటులు ఈ వాహనాలను కొనుగోలు చేసినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. భూటాన్లో నిర్వహించే వేలంలో ఖరీదైన వాహనాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి, హిమాచల్ప్రదేశ్ మీదుగా భారత్లోకి తీసుకొచ్చి సెలబ్రెటీలకు అమ్మడమే ఈ ముఠా పని అని అధికారులు గుర్తించారు. అయితే పృథ్వీరాజ్ సుకుమారన్ నివాసంలో జరిపిన సోదాల్లో అధికారులకు ఎలాంటి ఆధారాలు లభించలేదని సమాచారం. కాగా దుల్కర్సల్మాన్కు హైఎండ్ కార్ల సేకరణ ఎక్కువఇష్టం. ఇందుకోసం ఆయన ప్రత్యేక గ్యారేజినే ఏర్పాటుచేసు కున్నారు. పోర్షే, మెర్సిడిస్, బిఎండబ్ల్యులతోపాటు అత్యంత అరుదుగా కనిపించే హైఎండ్ లగ్జరీ వాహనాలను సేకరిస్తారని ఇందుకు ఆయనే స్వయంగా ఎక్స్లో పోస్టుపెట్టినట్లు సమాచారం.



# చుక్కల్లో పసిడి

## 5 రోజుల్లో రూ. 2,600 పెరిగి

## 10 గ్రా. రూ. 1,14,330కి చేరిన ధర

### బంగారాన్ని దాటేసిన వెండి.. కిలో రూ. 1,49,00 పైనే

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** పసిడి ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్యుడికి బంగారం అందని ద్రాక్షగా మిగిలిపోతున్నది. బంగారం రేటు తగ్గేదేలే అంటూ దూసుకుపోతోంది. దీపావళి నాటికి బంగారం ధరలు భారీగా పెరుగుతాయని అనుకుంటే, అంతకన్నా ముందే గోల్డ్ రేట్ షాక్ ఇస్తోంది. మంగళవారం ఒక్కరోజే బంగారం ధర భారీగా పెరిగింది. ఫెడ్ వడ్డీ రేటు ఎఫెక్ట్తో బంగారం ధర భారీగా పెరుగుతోంది. గత ఐదు రోజుల్లో తులం బంగారం ధర రూ.2,600 పెరిగింది. దీపావళి నాటికి బంగారం ధర ఎంత పెరుగుతుందా అని అనుకున్నారు కానీ, అంతకన్నా ముందే గోల్డ్ రేట్ భారీగా పెరుగుతోంది. కిలో వెండి ధర ఐదు రోజుల్లో రూ.8,000 పెరిగింది. ఇంకో రూ.1,000 పెరిగితే వెండి లక్షన్నర మార్క్ చేరుకుంటుంది.

సెప్టెంబర్ 23న బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. హైదరాబాద్లో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,260 పెరిగి రూ.1,13,070 నుంచి రూ.1,14,330కి తగ్గింది. అలాగే 22 క్యారెట్ బంగారం ధర కూడా రూ.1150 పెరిగి రూ.1,03,650 నుంచి రూ.1,04,800కి చేరుకుంది. ఇక 18 క్యారెట్ బంగారం ధర రూ.940 పెరిగి రూ.84,810 నుంచి రూ.85,750కి చేరింది. వెండి సైతం పైపైకి బంగారంతో పాటు వెండి ధరలు కూడా అంతే స్థాయిలో పెరుగుతున్నాయి. ఇవాళ కిలో వెండిపై ఏకంగా రూ.1,000 పెరగడంతో ధర రూ.1,49,000కి చేరుకుంది. డిసెంబరు డెలివరీకి సంబంధించిన వెండి ఫ్యూచర్స్ ధర రూ.461 (0.34 శాతం) పెరిగింది. దీంతో 1కేజీ వెండి ధర రూ.1,34,016కి చేరింది. ఎంసీఎక్స్లో వచ్చే సంవత్సరం (2026) మార్చి డెలివరీకి సంబంధించిన వెండి ఫ్యూచర్స్ ధర సైతం రూ.508 (0.37 శాతం) మేర పెరిగి, 1కేజీకి రూ.1,35,397కు చేరింది.

**పోటాపోటీగా సిల్వర్, గోల్డ్ రేట్లు పెరుగుదల**

ఇక మల్టీ కమాడిటీ ఎక్స్చేంజ్లో కూడా "సిల్వర్, గోల్డ్ రేట్ల పెరుగుదలలో వేగం ఏ మాత్రం తగ్గలేదు. వాటి రేట్లు కొత్త రికార్డులను క్రియేట్ చేస్తున్నాయి. లైఫ్ టైం హై లెవల్కు బంగారం ధర చేరింది. 15 ఏళ్ల గరిష్ఠ స్థాయికి వెండి రేటు పెరిగింది. గోల్డ్ అక్టోబర్ ఫ్యూచర్స్ ధర 0.35 శాతం అంటే రూ.396 పెరిగి రూ.1,12,626 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే డిసెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ ధర 0.17 శాతం అంటే రూ.230 పెరిగి రూ.1,33,785కి వచ్చింది. ఫెడరల్ రిజర్వ్ కామెంట్స్, నవరాత్రి, స్థానికంగా జరిగిన కొనుగోళ్లతో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డాలర్ బలపడుతుండటం, రూపాయి వీక్ అవుతుండటం కూడా బంగారం కొనుగోళ్లను పెంచింది. బంగారాన్ని అత్యంత సురక్షి త పెట్టుబడి సాధనంగా మదుపరులు చూస్తుండటం అతిపెద్ద సానుకూల అంశం" అని మెహతా ఈక్విటీస్ వైస్ ప్రెసిడెంట్ (కమొడిటీస్) రాహుల్ కలంత్రి విశ్లేషించారు. బంగారం ధరలు పెరుగుతుండటంతో, ఇప్పటివరకు గోల్డ్ కొన్నవాళ్లు ఆఫ్లోడ్ చేయడం కన్నా, అలాగే హోల్డ్ చేసేందుకు ఇష్టపడుతున్నట్లు కనిపిస్తోంది. లాభాల బుకింగ్ ఉండవచ్చని అందరూ అనుకున్నారు కానీ, డిమాండ్ ఇంకా పెరుగుతోంది. ఇన్వెస్టర్లకు బంగారం బాగా మద్దతు ఇస్తున్నట్లు కనిపిస్తోంది అని ఇండియా బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) వైస్ ప్రెసిడెంట్, ఆస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ ఎగ్జిక్యూటివ్ చైర్పర్సన్ అక్ష కాంబోజ్ అన్నారు. సాధారణంగా దసరా, దీపావళి పండుగ సీజన్లో బంగారం కొనుగోళ్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ధనత్రయోదశి రోజు బంగారం కొనేందుకు ఆసక్తి చూపిస్తారు.

# ఆధార్ నమోదులో కొత్త మార్పులు

## ఇక అన్నీ ఆన్లైన్లోనే

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** దేశవ్యాప్తంగా ఆధార్ వ్యవస్థను మరింత సులువుగా, సురక్షితంగా వినియోగించుకునేందుకు వీలుగా యుఐడిఎఐ మరి కొన్ని మార్పులను ప్రవేశపెట్టనుంది. ఆన్లైన్లో ఆధార్ వివరాలు మార్చుకునేలా ఇటీవలె కొత్త అప్డేట్ను తీసుకువచ్చారు. ఫలితంగా ఆధార్కు సంబంధించిన మొబైల్ నంబర్, ఈ మెయిల్ అడ్రస్, చిరునామాను సులభంగా ఇంట్లోనే కూర్చుని ఆన్లైన్లో చేసుకోవచ్చు. దీంతో ఆధార్ సెంటర్కు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఆ తర్వాత బయోమెట్రిక్ అథెంటికేషన్లో కూడా కీలక మార్పులు తీసుకువచ్చింది ఆధార్ సంస్థ. ఇప్పటి వరకు ఉన్న ఫింగర్ ప్రింట్, కంటి ఐరిస్ స్కాన్నుఇప్పుడు మరింత ప్రతిభావవంతంగా పనిచేసేలా మార్పులు చేశారు. ఫలితంగా బ్యాకింగ్, ఇన్సూరెన్స్తో పాటు ఇతర సేవలు ఉపయోగించే సమయంలో సులభంగా, వేగంగా పనులు పూర్తిచేసుకోవచ్చు. ముఖ్యంగా ప్రజల గోప్యతను దృష్టిలో పెట్టుకుని మాస్క్డ్ ఆధార్ను వినియోగించేలా ప్రచారం చేస్తుంది. ఇందులో12అంకెల పూర్తిఆధార్నంబర్ కాకుండా చివరి నాలుగు నంబర్లు మాత్రమే కనిపిస్తాయి. దీనివల్ల యూజర్ల ప్రైవసీ భద్రంగా ఉంటుందని అంటున్నారు. బ్యాకింగ్ రంగంలో ముఖ్యమైన ఈ కెవైసి ప్రక్రియను మరింత సులభంగా మార్చారు. ఫలితంగా కొత్త బ్యాంక్ ఖాతా, మొబైల్ కనెక్షన్, లేదా ఏదైనా ఆన్లైన్ సేవలను సులభంగా పొందే అవకాశం కలుగుతుంది. పాన్, బ్యాంక్ ఖాతాలకు ఆధార్ కార్డును లింక్చేసినప్పటి నుంచి ట్యాక్స్, ఆర్థిక సేవలకు సంబంధించిన మోసాలు తక్కువవయ్యాయి. ఆధార్ను మరింత సురక్షితంగా, ఆధునికంగా మార్చేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) అనేక మార్పులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే త్వరలోనే కొత్త మార్పులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుంది. ఇందులో ముందుగా బయోమెట్రిక్ వెరిఫికేషన్లో భాగంగా ఫేస్ అథెంటికేషన్ ఫీచర్ను తీసుకురానుంది.

# చుక్కలమందుతో కంటిచూపు మెరుగు!

## అర్జెంటీనా శాస్త్రవేత్తల పరిశోధనల్లో వెల్లడి



**బ్యూనస్ ఏరీస్, సెప్టెంబరు 23:** అర్జెంటీనాలోని సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఆఫ్ ప్రెస్బ్యోపియాకు చెందిన పరిశోధకులు ఈ కంటి చుక్కల మందును తయారు చేశారు. ప్రెస్బ్యోపియా సమస్యను సర్జరీ అవసరం లేకుండా, కళ్లద్దాలు వాడకుండా ఓ పరిష్కారం కనుగొనడం కోసం వీరు చాలా కాలంగా పరిశోధనలు చేస్తున్నారు. ఈ క్రమంలో దగ్గరి చూపును తిరిగి పొందేందుకు ఐ డ్రాప్స్ను అభివృద్ధి చేశారు. ఇటీవల జరిగిన యురోపియన్ సొసైటీ ఆఫ్ కాటరాక్ట్ అండ్ రిఫ్రాక్టివ్ సర్జన్స్ 43వ కాంగ్రెస్లో అర్జెంటీనా పరిశోధకులు తాము డెవలప్ చేసిన కంటి చుక్కల మందు గురించి వివరాలను వెల్లడించారు. ఈ కంటి చుక్కలు వేసుకుంటే సర్జరీ, కళ్లద్దాలతో పనిలేదు. వెల్లడించారు. ఈ మందులో ఉండే పిలోకార్పైన్ అనే పదార్థం కంటి ప్యూపిల్ను చిన్నగా చేస్తుంది. అన్ఫోకస్డ్ లైట్ కంట్లోకి రాకుండా చేస్తుంది. దగ్గరి, దూరం వస్తువులు స్పష్టంగా కనిపిస్తాయి. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ మెడిసిన్ డైక్లోఫెనాక్ కూడా ఉంటుంది. ఈ రెండింటినీ ఆప్తాల్మిక్ సొల్యూషన్లో కలుపుతారు. ప్రెస్బ్యోపియా ఉన్న 766 మంది వలంటీర్లకు ప్రయోగాత్మకంగా ఈ చుక్కల మందును ఇచ్చి చూశారు. 1 నుంచి 3 శాతం సాంద్రతలో పిలోకార్పైన్ను ఉపయోగించారు. ఈ మందు వేసుకున్న వారిలో 80-90 శాతం మంది తమ దగ్గరి చూపు మెరుగుపడిందని చెప్పారు. ఈ కంటి చుక్కలు వేసుకున్న గంటలోపే కొందరు వలంటీర్లు నియర్ విజన్ చార్ట్లో (కంటిచూపు పరీక్ష) 23 లైన్లు ఎక్కువ చదవారట. ఈ ఐ డ్రాప్స్ వలంటీర్లపై సమర్థంగా పనిచేశాయని కానీ కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ వచ్చినట్లు పరిశోధకులు తెలిపారు. కొందరిలో కొద్దిగా మసకగా కనిపించడం, చికాకు అనిపించినట్లు కానీ కొద్ది సేపటికే వాటికవే తగ్గినట్లు పరిశోధకులు తెలిపారు. ఈ కంటి చుక్కల మందు ఇప్పటి వరకు మంచి ఫలితాలు ఇచ్చినా దీనిపై ఇంకా పరిశోధనలు జరగాల్సి ఉందని పరిశోధకులు అంటున్నారు. ఈ చుక్కల మందును ఏళ్ల తరబడి ప్రతి రోజూ వాడితే.. కంటిపై ప్రతికూల ప్రభావం చూపుతుందా లేదా అనే విషయం తేలాల్సి ఉంది. దీని వల్ల కాటరాక్ట్, రెటీనల్ సమస్యల వస్తాయా? అనేది విషయంలోనూ స్పష్టమైన సమాచారం లేదు. ఈ కంటి చుక్కల మందును అందరూ ప్రతిరోజు వాడొచ్చని తేల్చడానికి దాదాపు 5 సంవత్సరాల ఫాలోఅప్ టెస్టింగ్ అవసరమని సైంటిస్టులు చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం 180 కోట్ల మంది ప్రెస్బ్యోపియా సమస్యతో బాధపడుతున్నారు. ఇందులో చాలా మందికి కళ్లద్దాలు కూడా అందుబాటులో లేవు. ప్రస్తుతం సైంటిస్టులు చేస్తున్న ప్రయోగాలు ఫలిస్తే.. భవిష్యత్తుల్లో లక్షలాది మందికి సర్జరీ, రీడింగ్ గ్లాసెస్ పెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. కేవలం కొన్ని చుక్కలు కంటి మందు వేసుకుంటే సరిపోతుంది. కంటిచూపు మెరుగుపరిచే పరిశోధనల్లో ఇదో కీలక ముందడుగు. శాస్త్రవేత్తల ప్రయోగాలు ఫలిస్తే మరి కొన్నేళ్లలోనే కేవలం కంటి చుక్కల మందుతోనే కంటి చూపు మెరుగుపర్చుకునే అవకాశం ఉంటుంది.

# సంక్షిప్తంగా..

## చైనా అత్యున్నత రక్షణ శాస్త్రవేత్త అరెస్టు!

**బీజింగ్, సెప్టెంబరు 23:** చైనాలో కీలక వ్యక్తుల అరెస్టులు కొనసాగుతున్నాయి. తాజాగా ఆ దేశ ఆయుధ వ్యవస్థల కోసం సెమీకండెక్టర్లను తయారుచేసిన అత్యున్నత శాస్త్రవేత్త యూ ఫాక్సిన్ అవినీతి ఆరోపణలపై అరెస్టు చేశారు. ఆయనకు చెందిన ఝిజియాంగ్ మైక్రోవేవ్ టెక్నాలజీ కంపెనీ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ నెల 21న తమ ఛైర్మన్ ఫాక్సిన్ను ది సూపర్వైజరీ కమిషన్ ఆఫ్ హావాంగ్షి అదుపులోకి తీసుకొన్నట్లు ఝిజియాంగ్ సంస్థ పేర్కొంది. ఈ విషయాన్ని సౌత్చైనా మార్నింగ్ పోస్టు కథనంలో వెల్లడించింది. ఫాక్సిన్ ఝిజియాంగ్ యూనివర్సిటీలోని ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ స్కూల్లో ప్రొఫెసర్గా కూడా పనిచేస్తున్నారు. ఆయన మైక్రోవేవ్ అండ్ మిల్లీమీటర్ వేవ్ రేడియో ఫ్రీక్వెన్సీ టెక్నాలజీలో నిపుణుడు. కమ్యూనికేషన్, నేవిగేషన్, రాడార్ టెక్నాలజీలో ఆయన ఎన్నో పరిశోధనలు చేశారు. దీంతోపాటు గాలియం నైట్రేడ్, గాలియం ఆర్సెనైడ్ సెమీకండెక్టర్లకు అవసరమైన మెటీరియల్ను ప్రాసెస్ చేయడంపై కూడా ఫాక్సిన్ పనిచేశారు.

## జర్మనీవైపే మొగ్గుచూపిస్తున్న అత్యధిక భారతీయులు



**బెర్లిన్,సెప్టెంబరు 23:** ఐరోపా దేశాల్లో జర్మనీ అత్యంత ఇష్టమైన దేశంగా మారుతోంది. ఈ ఏడాది తొలి ఏడు నెలల్లోనే భారత పర్యాటకులు జర్మనీలో 5.20 లక్షల మంది బస చేశారని జర్మన్ నేషనల్ టూరిస్ట్ ఆఫీస్ మంగళవారం వెల్లడించింది. ఈ గణాంకాలతో యూరప్లో భారతీయులు ఎక్కువగా సందర్శించే టాప్3 దేశాల్లో ఒకటిగా జర్మనీనిలిచింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఈ ఏడాది జనవరి జూలై మధ్య జర్మనీకి వచ్చే భారత పర్యాటకుల సంఖ్య 5.5 శాతం పెరిగింది. ముఖ్యంగా భారత్ జర్మనీ మధ్య విమాన సర్వీసులు గణనీయంగా పెరగడం ఈ వృద్ధికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. 2019తో పోలిస్తే 2024 నాటికి ఇరు దేశాల మధ్య విమానాల రాకపోకలు 26 శాతం అధికమయ్యాయి. మెరుగైన కనెక్టివిటీతో పాటు, ఆధునిక భారత పర్యాటకులను ఆకట్టుకునేలా రూపొందించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు కూడా సత్ఫలితాలనిచ్చాయని జిఎన్టిఓ తెలిపింది.

## ప్రధాని నివాసానికే గుంతల రోడ్డు!: డికె శివకుమార్

**బెంగళూరు, సెప్టెంబరు 23:** బెంగళూరు నగరంలోని అధ్వాన రోడ్లపై వెల్లువెత్తుతున్న విమర్శలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ గట్టిగా తిప్పికొట్టారు. ఈ సమస్య ఒక్క బెంగళూరుకే పరిమితం కాదన్న ఆయన, దేశ రాజధాని ఢిల్లీని ఉదాహరణగా చూపించారు. తాను ఢిల్లీలో పర్యటించాను. ప్రధానమంత్రి నివాసం ఉండే రోడ్డులోనే ఎన్ని గుంతలు ఉన్నాయో మీడియా గమనించాలని వ్యాఖ్యానించారు. రోడ్లపై గుంతలు ఉండటం దేశవ్యాప్త సమస్య అని, కానీ మీడియా మాత్రం కేవలం కర్ణాటకను లక్ష్యంగా చేసుకుని ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. దేశమంతటా ఇదే పరిస్థితి ఉంది. గతంలో బిజెపి ప్రభుత్వం సరిగ్గా పనిచేసి ఉంటే రోడ్లు ఎందుకిలా ఉంటాయని ఆయన ప్రశ్నించారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ, తమ సిబ్బంది ప్రతిరోజూ వేలాది గుంతలను పూడ్చివేస్తూనే ఉన్నారని శివకుమార్ స్పష్టం చేశారు. టెక్ హబ్ అయిన బెంగళూరు గుంతల నగరంగా మారిపోయిందంటూ ఇటీవల కేంద్ర మంత్రి హెచ్డీ కుమారస్వామి విమర్శించిన విషయం తెలిసిందే.

## బివైడిలో పూర్తి వాటాలు విక్రయించిన వారెన్ బఫెట్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** పెట్టుబడుల మాంత్రికుడు, ఇన్వెస్ట్ గురు వారెన్ బఫెట్కు చెందిన బెర్క్షైర్ హాత్వే చైనా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ దిగ్గజం బివైడిలో తమకున్న పూర్తి వాటాను విక్రయించి, 17 ఏళ్ల సుదీర్ఘ పెట్టుబడికి లాభాల ముగింపు ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 31, నాటికి బివైడిలో బెర్క్షైర్ హాత్వే వాటా పూర్తిగా ముగిసినట్లు స్పష్టమైంది. దీంతో ఆ సంస్థ నుంచి బెర్క్షైర్ పూర్తిగా బయటకు వచ్చినట్లయింది. బెర్క్షైర్ హాత్వే తొలిసారిగా 2008లో బివైడిలో పెట్టుబడులు పెట్టింది. అప్పట్లో కేవలం 230 మిలియన్ డాలర్లతో సుమారు 22.5 కోట్ల షేర్లను (10శాతంవాటా) కొనుగోలు చేసింది. గడిచిన 17 ఏళ్లలో బీవైడీ షేరు ధర ఊహించని రీతిలో పెరిగింది. 2008 సెప్టెంబరు నుంచి ఈ ఏడాది మార్చి 31 నాటికి ఆ కంపెనీ షేరు విలువ ఏకంగా 4500 శాతానికి పైగా వృద్ధి చెందడం విశేషం.



పూర్ణ కుంభంతో అచ్చెన్నాయుడుకు, రామ్మోహన్‌నాయుడులకు స్వాగతం పలుకుతున్న ఆలయ సిబ్బంది

## వైభవంగా కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు

**- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు**

**కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** భక్తుల పాలిట కల్పవల్లిగా పేరొందిన శ్రీకాకుళం జిల్లాలోని కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి శతాబ్ది జాతర ఉత్సవాలు మంగళవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కోరాడ చిన్నగోవిందలు స్వాగతం పలకగా వేదపురోహితులు సుసరాపు గణపతిశర్మ, లక్ష్మీకాంతం శర్మలు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్చరణల మధ్య ఆలయంలోనికి తీసుకుని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ మహ్మద్ ఖాన్, ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి, కింజరాపు హరివరప్రసాద్, హరిప్రభాకర్, టీడీపీ నాయకులు రామకృష్ణ, వెలమల విజయ లక్ష్మి, దేశం నేతలు బోయిన గోవిందరాజులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నవరాత్రులలో దేవి పూజల ద్వారా
# అమ్మవారి అనుగ్రహం



రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 23, ప్రభాతవార్త: నవరాత్రులలో దేవి పూజలు చేయడం ద్వారా శ్రీ లలితాంబికా దేవి అనుగ్రహం లభిస్తుందని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో రెండవ రోజైన మంగళవారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలింతాభికా దేవి, శ్రీ మహాలక్ష్మీదేవి, శ్రీ మహాసరస్వతీ దేవిలకు, శ్రీ మహాగణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. ఉదయం 6.30కి వేదపారాయణం, శ్రీ మహారుద్రాభిషేకం, శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహాలక్ష్మీదేవి, శ్రీ మహాసరస్వతీ దేవిల ఉత్సవ మూర్తులకు ఆశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులకు కావలసిన భోజన, వసతీ ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు పులిపాటి విజయ్ భరత్, విజయ్ గోకుల్, సింధు, సౌమ్య, తదితరులు పర్యవేక్షించారు.

## దసరా సందర్భంగా మహిళా మంత్రులు,
# ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల డ్రెస్ కోడ్

**● అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు దీక్షలోనే ఉంటామన్న మంత్రులు అనిత, సవిత**

**విజయవాడ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ, శాసన మండలిలో కూటమి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డ్రెస్ కోడ్ పాటిస్తున్నారు. దేవీ నవరాత్రులు సందర్భంగా కూటమి మహిళా నేతలు ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చారు. నవరాత్రుల సందర్భంగా రోజుకో కలర్ కోడ్ డ్రెస్‌తో అసెంబ్లీకి రావాలని మహిళా సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో గాయత్రీదేవి అలంకారం సందర్భంగా రెడ్ కలర్ కోడ్ దుస్తుల్లో కూటమి పార్టీల మహిళ సభ్యులు సభకు వచ్చారు. నేటి ఉదయం దుర్గమ్మ గుడికి వెళ్లిన కూటమి మహిళా నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ. అసెంబ్లీ, శాసన మండలిలో కూటమి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డ్రెస్ కోడ్ పాటిస్తున్నారని మంత్రి తెలిపారు. దేవీ నవరాత్రులు సందర్భంగా కూటమి మహిళా నేతలు ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చారు. నవరాత్రుల సందర్భంగా రోజుకో కలర్ కోడ్ డ్రెస్‌తో అసెంబ్లీకి రావాలని మహిళా సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో గాయత్రీదేవి అలంకారం సందర్భంగా రెడ్ కలర్ కోడ్ దుస్తుల్లో కూటమి పార్టీల మహిళ సభ్యులు సభకు వచ్చారు. నేటి ఉదయం దుర్గమ్మ గుడికి వెళ్లిన కూటమి మహిళా నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలు గురించి మంచి సందేశం వెళ్లాలనే డ్రెస్ కోడ్ పాటిస్తున్నామని చెప్పారు. అందరు గాయత్రీ దేవి అలంకారానికి అనుగుణంగా రెడీ శారీస్‌తో వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నామన్నారు. దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరికీ



దసరా సందర్భంగా మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాటిస్తున్న డ్రెస్ కోడ్‌తో చీరలు ధరించిన దృశ్యం

ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. మన సంస్కృతి సంప్రదాయాలు గురించి మంచి సందేశం వెళ్లాలనే డ్రెస్ కోడ్ పాటిస్తున్నా మని చెప్పారు. అందరు గాయత్రీ దేవి అలంకారానికి అనుగుణంగా రెడీ శారీస్‌తో వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నామన్నారు. దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగు తున్నాయని తెలిపారు. ఎవరికీ ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అందరికి హోం మంత్రి అనిత, బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలిపారు.



## దసరా ఉత్సవ సేవా కమిటీ సభ్యునిగా అట్లూరి రాజశేఖర్

**96 మందితో సేవా కమిటి**

**విజయవాడ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ కనకదుర్గమ్మ దసరా శరన్నవరాత్రుల ఉత్సవ సేవా కమిటీ సభ్యునిగా సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే నాయకులు అట్లూరి రాజశేఖర్ నియమితులయ్యారు. శరన్నవరాత్రుల్లో భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా దుర్గమ్మ దర్శనం సజావుగా జరిగేలా ఆలయంలో పలు కమిటీలు నియమిస్తుంటారు. దీనిలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లా నుండి 96 మందితో సేవా కమిటిని ఏర్పాటు చేసారు. ఈ కమిటీలో బాపులపాడుకు చెందిన రాజశేఖర్‌ను నియమించారు. నవరాత్రులలో తనకు దుర్గమ్మసేవ చేసే అవకాశం కల్పించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌కు రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. కాగా అట్లూరి గత 22 సంవత్సరాలుగా 'వార్త' జాతీయ దినపత్రికలో గన్నవరం పాత్రికేయునిగా పనిచేస్తున్నారు.

**శ్రీరాముడిపై ప్రమాణం చేస్తున్నా...**

## క్వారీలతో నాకెలాంటి సంబంధం లేదు!

**● శాసనసభలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావు**



**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** నా ఆరాధ్య దైవమైన శ్రీరాముడి పై ప్రమాణం చేస్తున్నా... క్వారీల గ్రావెల్ తవ్వకాలపై నాకు ఎటువంటి ఫైనాన్స్ లావాదేవీలు లేవని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరావు అన్నారు. సోమవారం శాసన సభలో జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎచ్చెర్ల నియోజకవర్గంలో గ్రావెల్ కొండలు ఎక్కువగా ఉన్నాయని గత వైసీపీ ప్రభుత్వం క్వారీల తవ్వకాల అనుమతులు ఆ పార్టీ మద్దతుదారులే పొందారు. మన కూటమి ఎమ్మెల్యే గత ఏడాది జూన్ 4న ఎన్నికైనప్పటికీ మరుసటి రోజున ఉదయం 10గంటలకు మైనింగ్ డీడీ వైసీపీ మద్దతుదారునికి ఒక క్వారీ తవ్వకాలకు అనుమతి ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ క్వారీ తవ్వకాలపై ఎచ్చెర్ల నియోజకవర్గంలో కూటమి నాయకులంతా వ్యతిరేకించి తవ్వకాలను అడ్డుకోవడంతో స్థానిక తహసీల్దార్, పోలీస్ సిబ్బంది ఈవిషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అయినప్పటికీ తవ్వకాలు ఆపడం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అంతేకాకుండా క్వారీ తవ్వకాలకు అనుమంతి పొందిన వైసీపీ మద్దతుదారునికి నా పక్క నియోజకవర్గం మన కూటమి ఎమ్మెల్యే మద్దతుగా నిలవడం బాధాకరంగా ఉందని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. అంతేకాకుండా నాపై లేనిపోని ఆరోపణలతో వివిధ పత్రికల్లో, టీవీ చానల్స్‌లో కథనాలు రాయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఈ క్వారీ తవ్వకాలపై విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.

# జగన్ ప్రభుత్వంలో 3,116 తప్పుడు కేసులు

**- రాజకీయ, మీడియా, అమరావతి ఉద్యమకారులపైనే అత్యధికం - మండలిలో హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

**విజయవాడ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం అమలు చేసిన తప్పుడు, అక్రమ కేసులపై శాసన మండలిలో చర్చ జరిగింది. కొణిదెల నాగబాబు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ కాలంలో అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడితే వందలాది మందిపై కేసులు పెట్టారని, తనపైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడంతో కడప కోర్టుకు హాజరయ్యానని తెలిపారు. గత ప్రభుత్వ చీకటి జీవోలు తెచ్చే సంస్కృతిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగించదని స్పష్టం చేశారు. అన్ని కేసులను లా ప్రకారం పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యమించిన టీచర్లపై నమోదైన కేసుల్లో 80 శాతం ఎత్తివేశామని, మిగిలిన కేసుల పరిష్కారానికి కూడా చర్యలు కొనసాగుతున్నాయని ఆమె వెల్లడించారు.



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2019 నుండి 2024 మధ్యకాలంలో మొత్తం 3,116 తప్పుడు కేసులు పెట్టిందని హోంమంత్రి వంగలపూడి అనిత శాసన మండలిలో వెల్లడించారు. ఈ కేసుల్లో రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వంపై అభిప్రాయాలు వ్యక్తం చేసిన సాధారణ ప్రజలపై కూడా కేసులు పెట్టారని ఆమె చెప్పారు. కేవలం ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే, సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకే లేదా ఫార్వార్డ్ చేసినందుకే ప్రజలపై కేసులు పెట్టారు అని ఆమె విమర్శించారు. అమరావతి రైతులు రాజధాని కోసం చేసిన ఉద్యమంలో వందలాది కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. ఈ కేసుల్లో కొన్ని ప్రస్తుతం విచారణ దశలో ఉండగా, మరికొన్ని ట్రయల్ పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని కేసులు కోర్టుల పరిధిలో విచారణలో ఉన్నాయి అని వివరించారు.

ఈ వ్యవహారంపై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తారని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. పోలీస్ శాఖ, న్యాయ శాఖలతో సమన్వయంగా సమావేశమై కేసుల పరిష్కారంపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. అంతేకాకుండా ఇటీవల సాక్షి పత్రికలో ఎన్డీయే కూటమి సభ్యుల్లో 94శాతం మందిపై కేసులున్నాయన్న వార్తలపై స్పందిస్తూ, వారు గుర్తించాల్సింది ఒక్కటే - మా నాయకులపై కోడి కత్తి కేసులు, గొడ్డలి వేటు కేసులు, లేదా తల్లి, చెల్లెలు పేరుతో పెట్టిన పర్సనల్ కేసులు లేవు. ఇవన్నీ రాజకీయ కేసులే. గత ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎత్తిచూపినందుకు మాత్రమే ఈ కేసులు నమోదయ్యాయి అని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.



## రాపూరులో 21 శతాబ్దం నాటి పోత్తాపి చోళుల శిలాశాసనం

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా రాపూరు మండలం మునగాల వెంకటాపురం గ్రామ సమీపాన గల అటవీ ప్రాంతంలో మంగళవారం 12వ శతాబ్దం నాటి శిలాశాసనం గుర్తించినట్లు జిల్లాకు చెందిన ప్రహుక చరిత్రకారుడు షేక్ రసూల్ అహమద్ తెలిపారు. స్థానికలు ఇచ్చిన సమాచారం మేరకు ఈ ప్రాంతంలో కేంద్ర పురావస్తు అధికారుల బృందంతో సంయుక్తంగా పర్యటించి ఈ శిలాశాసనం గుర్తించినట్లు చెప్పారు. ఈ ప్రాంతం వెయ్యేళ్ళ క్రింతం జనావాసాలతో వర్ధిల్లినట్లు ఈ చారిత్రాత్మక అవశేషాలను బట్టి తెలుస్తుందన్నారు. గ్రామానికి ఉత్తరాన గల అటవీ ప్రాంతంలోని దేవల్ల దిబ్బ సమీపంలోని శిధిలమైన శివాలయ ప్రాంతంలో శాసనాన్ని గుర్తించడం జరిగినట్లు ఈయన తెలిపారు. 4 అడుగుల పొడవు, 2 అడుగుల వెడల్పు గల గ్రానైట్ రాతిపై 3 వైపుల చెక్కబడిన ఈ శాసనంలో పోత్తాపి చోళుల పాలన కడప, చిత్తూరు, నెల్లూరు తదితర ప్రాంతాలకు విస్తరించినట్టుగా, అలాగే ఆయా ప్రాంతాలలో వివిధ ఆలయాలు నిర్మించినట్లుగా తెలుస్తుందని కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖ చెన్నై శాసన విభాగ అధికారి డాక్టర్ యం. యేసు బాబు తెలిపారు. ఈ శాసనం ద్వారా పోత్తాపిచోళ రాజైన నల్లసిద్దదేవ మహారాజు 12వ శతాబ్దానికి చెందిన చోళ చక్రవర్తి వీర రాజేంద్రునికి సమకాలీనుడుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ శిలాశాసనం కొంత శిథిలమవడంతో అనేక చారిత్రక విషయాలు మరుగున పడ్డాయని యేసుబాబు తెలిపారు. ఈ శిలా శాసనం చరిత్ర పునర్నిర్మాణానికి ఎంతో ముఖ్యమైనది కనుక దీనిని భద్రపరచవలసిన బాధ్యతను గ్రామస్తులకు, పురావస్తు శాఖ అధికారులకు కోరామన్నారు. పురావస్తు బృందం, చరిత్ర పరిశోధకుడు కార్తీక్ రెడ్డి, గ్రామస్తులు పెంచలయ్య, ప్రసాద్ తదితరులున్నారు.

# ఉప్పాడలో మత్స్యకారుల ఆందోళన

**● కాలుష్య పరిశ్రమలు తక్షణం మూసివేయాలి ● బీచ్ రోడ్డులో బైఠాయింపు... రాస్తారోకో ● డిప్యూటీ సీఎం హామీ ఇచ్చే వరకు కదలం**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లాయు కొత్తపల్లి మండలం ఉప్పాడ సెంటర్‌లో మత్స్యకారులు మంగళవారం తీవ్ర ఆందోళన చేపట్టారు. సముద్ర తీర ప్రాంతంలో పరిశ్రమల నుండి నుండి వ్యర్థ పదార్థాలను సముద్రంలోకి తరలించడం వలన మత్స్య సంపద నాశనం అవుతున్నదని, తీరప్రాంతంలోని నిర్మించిన పరిశ్రమలను తక్షణం మూసివేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై మహిళలు, మత్స్యకార కుటుంబ సభ్యులు బైఠా యించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హామీ ఇచ్చేవరకు రాస్తారోకో కొనసాగిస్తామన్నారు. ఫార్మా కంపెనీలు, పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యం కారణంగా సముద్ర జలాలు కలుషితమై మత్స్య సంపద లభించక జీవనోపాధికి ఇబ్బందులు పడుతున్నామని మా ఆకలి కేకలు వినండని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఉప్పాడ, అమీనాబాదు గ్రామాల మత్స్యకారులు




కుటుంబాలతో సహా ఉప్పాడ బీచ్ రోడ్డు సెంటర్‌లో ప్లకార్డులతో బైఠాయించి మంగళవారం ఆందోళన నిర్వహించారు. గత 6 నెలలుగా మత్స్య సంపద లభించక కుటుంబాలు వస్తులుండే పరిస్థితి వచ్చిందని, ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

**అధికారులు చర్చలు విఫలం**

ఆందోళన నిర్వహిస్తున్న మత్స్యకారులతో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్డీవో మల్లిబాబు, ఇన్‌చార్జి పాడా పీడీ వేణుగోపాలరావు జరిపిన చర్చలు సఫలం కాలేదు.

**వెనుదిరిగిన కలెక్టర్ షన్మోహన్**

మత్స్యకారులతో అధికారులు చర్చలు కొలిక్కి రాకపోవడంతో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి విచ్చేసి స్థానిక తహసీల్దారు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. మత్స్యకారులతో చర్చించడానికి సంప్రదింపులు జరపగా విముఖత వ్యక్తం చేయడంతో కార్యాలయం నుండే కలెక్టర్ వెనుదిరిగి వెళ్ళిపోయారు.

**డిప్యూటీ సీఎం హామీ ఇచ్చే వరకు ఆందోళన**

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వచ్చి తమ సమస్యలు పరిష్కరించేందుకు హామీ ఇచ్చే వరకూ ఆందోళన విరమించేదిలేదని మత్స్యకారులు చెప్పారు. ఆయన మత్స్యకారులు అభివృద్ధికి కృషి చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. దీంతో నేడు కూడా ఆందోళన కొనసాగుతుందని మత్స్యకారులు తెలిపారు.

## రైల్వే పెన్షనర్లు తమ సమస్యలను నెలాఖరులోగా తెలపాలి

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లు తమ తమ సమస్యలను ఈనెల 30 లోగా తెలియ జేయాలని అఖిల భారత రైల్వే పెన్షనర్ల సంక్షేమ సమాఖ్య (ఏఐఆర్‌పీడబ్ల్యూఎఫ్) డివిజనల్ కార్యదర్శి ఎస్. మస్తాన్ వలీ, కోశాధికారి వి.సాయి శేఖర్ తెలిపారు. రైల్వే మంత్రిత్వ శాఖ, గుంతకల్లు రైల్వే డివిజన్‌లో డిసెంబర్ 15న పెన్షన్ అదాలత్ ను నిర్వహించనున్న నేపథ్యంలో పెన్షనర్లు తాము ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన 2006 తర్వాత నుంచి నోషనల్ ఇంక్రిమెంట్‌లను పొందేందుకు సంబంధించి జూన్ 30, డిసెంబర్ 31 తేదీల్లో పదవీ విరమణ చేసిన పెన్షనర్లు జనవరి 1, జులై 1ల నుంచి నోషనల్ ఇంక్రిమెంట్‌లను పొందేందుకు అర్హులు. వీరికి నోషనల్ ఇంక్రిమెంట్‌లను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం, రైల్వేబోర్డు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే, అనేక మంది పెన్షనర్లకు నోషనల్ ఇంక్రిమెంట్‌లను స్థానిక డివిజనల్ అధికారులు మంజూరు చేయడంలో తీవ్ర అలసత్వం వహిస్తున్న కారణంగా పెన్షనర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. అలాగే సెకండరీ ఫ్యామిలీ పెన్షన్, ఉమ్మీద్ కార్డుల వంటి సమస్యలను పేర్కొంటూ, తమ సర్వీసు సర్టిఫికెట్ తమ సమస్యలకు సంబంధించిన రైల్వే అధికారులు జారీచేసిన ఆఫీస్ ఆర్డర్‌లను, ఇందుకు సంబంధించిన పత్రాలతో ఈనెల 30, అక్టోబర్ 15లోగా రైల్వే గ్రౌండ్ సమీపంలో ఉన్న రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయం ఆవరణలోని తమ ఏఐఆర్‌పీడబ్ల్యూఎఫ్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. వీటికి సంబంధించి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే డివిజనల్ కార్యదర్శి ఫోన్ నెంబర్ 98484 11632కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. బాధితుల సమస్యలను పరిశీలించి బాధిత పెన్షనర్ల సమస్యలను వివరిస్తూ, పేర్కొంటూ దరఖాస్తులను రూపొందించి రైల్వే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పెన్షనర్లకు న్యాయం చేకూర్చిందుకు తమ శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

## కుల గణన సామాజిక న్యాయం పుస్తకావిష్కరణ



**విజయవాడ ,సెప్టెంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీల అభ్యున్నతికి టీడీపీ ఆవిర్భావం నుంచి కృషి చేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కుల గణన సామాజిక న్యాయం పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాజానికి బీసీలు వెన్నుముక వంటివారన్నారు. వారి అభ్యున్నతి కోసమే ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆనాటి నుంచి బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేలా పార్టీ కృషి చేస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు బలహీన వర్గాలను రాజ్యాధికారంలోనూ, పాలనలోనూ భాగస్వామ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. బీసీ కుల గణనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కుల గణనతో బీసీలకు ఎంతో మేలు కలుగుతుందని మంత్రి సవిత అభిప్రాయపడ్డారు. జనాభాలో అధిక సంఖ్యలో ఉన్న బీసీలకు ఏవిధంగా న్యాయం జరగాలో కుల గణన సామాజిక న్యాయం పుస్తకంలో విపులంగా వివరించారన్నారు. ఈ పుస్తకావిష్కరణలో రచయిత నెల్లూరు నర్సింహారావు, ప్రచురణ కర్త కోయ చంద్రమోహన్, తోట నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్‌గా శ్రీనివాస్



**అంబాజీపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** అంబాజీపేటకు చెందిన నిమ్మకాయల ఎస్.ఎస్.ఎస్. శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ రంజీ క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్‌గా మరోసారి ఎంపికయ్యాడు. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నుంచి ఉత్తర్వులు అందినట్టు శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఆయన ప్రస్తుతం గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అకాడమీ క్రికెట్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో రెండుసార్లు ఆయన రంజీ జట్టుకు ఫీల్డింగ్ కోచ్‌గా సేవలందించారు. అంబాజీపేటకు చెందిన శ్రీనివాస్ క్రీడాకారునిగా సైతం రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందారు. 2005లో ఏపీ రంజీ క్రికెట్ జట్టు ప్రోబబుల్స్‌కు ఎంపికయ్యారు. వివిధ రాష్ట్రాల్లో జరిగిన క్రికెట్ పోటీల్లో ఏపీ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. అంబాజీపేటలో నిర్వహించిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా క్రికెట్ సబ్ సెంటర్ కోచ్‌గా ప్రస్థానం ప్రారంభించిన శ్రీనివాస్ అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. 2014 నుంచి 2022 వరకూ కడప జిల్లాలో ఏసీఏ అకాడమీ కోచ్‌గా సేవలించారు. అనంతరం మంగళగిరి, విజయనగరం అకాడమీలలో కూడా పనిచేశారు. ప్రస్తుతం మంగళగిరి అకాడమీ అసిస్టెంట్ కోచ్‌గా రాష్ట్ర అండర్-14 జట్టుకు రెండుసార్లు, అండర్-16 జట్టుకు ఒకసారి కోచ్ వ్యవహరించారు. తనను రంజీ జట్టు కోచ్‌గా ఎంపిక చేయడం పట్ల ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, ఏసీఏ ఎఫెక్స్ కౌన్సిల్ సభ్యులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.




# సేవ్ అనంతపురం సేవ్ ఆర్‌డీటీ

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సబిత**

**సచివాలయం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** రాయలసీమ అభివృద్ధిలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) ఎంతో కీలకమైన పాత్ర పోషించిన ఆ సంస్థను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి సవిత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... సుమారు 50సంవత్సరాలుగా రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైద్య, విద్య, మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్డీటీ సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు. ఆ సంస్థ రెన్యూవల్‌కు ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు అందరం సమిష్టిగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రి అమిత్ షా, ఇతర మంత్రులను కలిసి ఆసంస్థ రెన్యూవల్ కోసం విజ్ఞప్తి చేశామన్నారు.

మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ... ఆర్డీటీ సంస్థ రాయలసీమ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆర్డీటీ రెన్యూవల్‌కు సంబందించి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారని చెప్పారు.

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ 50ఏళ్ళుగా రాయలసీమ ప్రాంతంలో ఆర్డిటి సంస్థ పేద ప్రజలకు 70వేలకు పైగా గృహాలను నిర్మించిందన్నారు. అంతేకాక సుమారు కోటి మొక్కలు నాటారని తెలిపారు. 600పడకల ఆస్పత్రి ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో మెరుగైన వైద్యం అందించారని అన్నారు.

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ అనేది ఒక కల్పవృక్షం అని చెప్పవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా సామాజిక సేవా కార్యక్రమాలు, విద్య, వైద్యం, క్రీడలు తదితర రంగాల్లో ఆ సంస్థ గణనీయమైన సేవలు అందించిందని చెప్పారు. కావున సేవ్ అనంతపురం సేవ్ ఆర్డీటి అనే నినాదంతో ఆ సంస్థ పరిరక్షణలో మేమంతా వెన్నుదన్నుగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంకా ఉమ్మడి అనంతపరం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

24-9pg 9 Cheli.qxd:24-9pg 9 Cheli.qxd 1/1/02 7:51 AM Page 1



# విత్తన బ్యాంకు సిద్ధం..



సృష్టి ప్రతి మొక్క, జీవి కీలకమే. అన్నింటితోనే జీవవైవిధ్యం సాధ్యం. పట్టణీకరణ, జనాభా పెరుగుదలతో పొలాలు మాయమవడంతోపాటు ఎన్నో మొక్కలు ఉనికిని కోల్పోతున్నాయి. అందుకే వాటిని సంరక్షించాలనుకున్నారు బండి మాలిని. మన చుట్టుపక్కల పెరిగే మొక్కల విత్తనాలు సేకరించడమే కాదు.. వాటి ప్రాధాన్యం, ఔషధ గుణాలు చెబుతూ భావితరాలనూ సమాజాన్నీ జాగృతం చేస్తున్నారు.

ఖమ్మం జిల్లాలోని ఈరెంపల గ్రామం మాలినిది. 1994 ప్రభుత్వ ఉపాధ్యాయని (ఎస్టీటీ)గా ప్రయాణం మొదలుపెట్టారు. ప్రస్తుతం ఏదులాపురం పురపాలిక పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఎకో క్లబ్, గ్రీన్ కార్ప్స్, ప్రవారీ క్లబ్, సైబర్ సెక్యూరిటీ, గర్ల్‌చైల్డ్ ఎంపవర్‌మెంట్ (జిసిఈసి), కెరియర్ గైడెన్స్, జీవవైవిధ్యం కమిటీలను నడిపిస్తూ వీటిలో పిల్లలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులను భాగస్వాములను చేస్తున్నారు. పర్యావరణ, ధరిత్రి, ఓజోన్, పిచ్చుకలు, నీటి దినోత్సవాలను నిర్వహిస్తూ వీటిపై అవగాహన ఉండేది. వాటినే చిన్న చిన్న అనారోగ్యాలకు ఔషధాలుగానూ వాడేవాళ్లు. ఇప్పటి తరాలకు కనీస అవగాహన కరవైంది. అనే మాలిని స్థానిక మొక్కల విత్తనాల సేకరణ చేపట్టారు. వాటిని ప్యాకెట్లలో భద్రపరిచి, తెలుగు, ఆంగ్ల భాషల్లో విత్తనాలు పేరు, శాస్త్రీయ నామం, ఆయుర్వేదంలో ఏ అనారోగ్యానికి వాడేవారో కవర్‌మీద క్షుప్తంగా రాయడం మొదలుపెట్టారు. అలా గ్రామంలో ఇప్పటివరకు 215 మొక్కల విత్తనాలు సేకరించారు. పూలు, ఔషధ మొక్కలు, భిన్నరకాల మొక్కల మధ్య తేడాలను గమనించుకునేలా



హెర్బేరియంతోపాటు ఓ పుస్తకాన్నీ సిద్ధం చేస్తున్నారు. వీటన్నింటిపై విద్యార్థులు, స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రాంతాన్ని బట్టి జీవవైవిధ్యం ఉంటుంది. ఒక మొక్క లేదా జీవి ఉనికి కోల్పోతే పరోక్షంగా వాటిపై ఆధారపడిన జీవులకే కాదు.. మనుషులకీ నష్టం వాటిల్లుతుంది. అలా జరగొద్దనే ఈ విత్తన బ్యాంకు సిద్ధం చేస్తున్నా. తరవాత వాటిని పాఠశాలల ఆవరణ, ఖాళీస్థలాల్లో నాటొచ్చు. ఈ ఔషధ మొక్కలను రక్షించి, భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే నా తపన అంటారు మాలిని. ఈమె ఆకాశవాణి రేడియోస్టేషన్లో అంతర్జాతీయ, జాతీయ దినోత్సవాల సందర్భంగా ప్రసంగిస్తారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘానికి ఐదేళ్లపాటు జిల్లా మహిళా కార్యదర్శిగానూ పనిచేశారు. □

# ఆశయాల ఆలయం ఆమెను వైద్యురాలిని చేసింది!



మనుగడ కోసం పోరాటంలో మానవ సంకల్పం ఉదాత్తమైనదైతే దానికి విజయం తప్పదు. మురికివాడల నుండి మెడికల్ కళాశాలలో చేరేవరకు పింకీ అనే బిచ్చాగత్తె అసాధారణ ప్రయాణం ఎంతో ఆదర్శవంతమైనది. తన ఆశయం ముందు ఆశలు, ఆశ్రయాలు, మార్గదర్శకత్వం వంటి వేటికీ ఇబ్బంది కలుగలేదు. అందుకే ఆమె మానసేవలో తరించే సౌభాగ్యాన్ని అందుకో కలిగింది.

ఆకలితో దుర్భర దారిద్ర్యాన్ని చవిచూసిన ఓ బాలిక అందరికీ ఆరోగ్యాన్నందించే డాక్టర్‌గా ఎదిగింది. వీధుల్లో చేయిదాచి, చెత్తకుండీల్లో పొట్టనింపుకునేందుకు ఇతర చిన్నారులతో కలియబడిన ఆ చిన్నారి ఇప్పుడు సమాజానికి ఒక కీర్తి పతాకగా నిలబడింది. హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లా మెక్‌లియోడ్ గంజ్‌కు చెందిన పింకీ హర్యాన్, తన అకుంఠిత దీక్ష పట్టుదలతో పేదరికాన్ని జయించి ఆసా ధ్యాన్ని సుసాధ్యం చేసింది. పింకి హర్యాన్ అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించింది. చరణ్‌ఖుద్ అనే మురికివాడలో నివసించే ఆమె కుటుంబం భిక్షాటన చేస్తూ, కొన్ని సార్లు చెత్తలో దొరికిన ఆహారంతో ఆకలి తీర్చుకుంటూ దుర్భర జీవితం గడిపింది. అయితే, అలాంటి కష్టాలు ఆమెను నిరాశలోకి నెట్టలేదు.



వాటినే తన విజయానికి పునాదులుగా మార్చుకుంది. 2004లో టిబెటన్ శరణార్థి, బౌద్ధ సన్యాసి లాబ్సాంగ్ జామ్‌యాంగ్‌తో కలవగానే పింకీ అదృష్టరేఖలు ఒక్కసారిగా మారిపోయాయి. దర్మశాలలో టాంగ్-లెన్ చారిటబుల్ ట్రస్ట్ నడుపుతున్న ఆయన పింకీ చదువు బాధ్యతలను తీసుకుంటానని ముందుకొచ్చారు. మొదట ఆమె తండ్రి కశ్మీరీ లాల్ అందుకు అంగీకరించకపోయినా జామ్‌యాంగ్ నచ్చజెప్పి మరీ దయానంద్ పబ్లిక్ స్కూల్‌లో చేర్పించారు. ఆ ట్రస్ట్ హాస్టల్‌లో చేరిన మొదటి తరం పిల్లల్లో పింకి ఒకరు. చదువులో అద్భుతంగా రాణించిన పింకీ 12వ తరగతి తర్వాత వైద్య విద్య కోసం నీట్ పరీక్ష రాసింది. అయితే ప్రభుత్వ కళాశాలలో సీటు పొందేందుకు అవసరమైన ర్యాంకు సాధించలేకపోయింది. ప్రైవేట్ కళ్యాశ్యాలల్లో లక్షల ఫీజులు కట్టి స్తోమత లేకపోవడంతో ఆమె డాక్టర కావాలనే కల కల్లలయ్యేలా కనిపించింది. ఆ క్లిష్ట సమయంలో టాంగ్-లెన్ ట్రస్ట్ మరోసారి ఆమెకు అండగా నిలిచింది. తమ యుకె విభాగం సహాయంతో 2018లో చైనాలోని ఓ ప్రతిష్ఠాత్మక వైద్య కళాశాలలో పింకీకి అడ్మిషన్ ఇప్పించింది. పింకీ విజయం పట్ల లాల్సాంగ్ జామ్‌యాంగ్ గర్వంగా స్పందించారు. చదువు వ్యక్తిత్వాన్ని, వ్యక్తివికాసాన్ని నిలబెడుతుందని ఆయన నమ్ముతారు. తనను తండ్రిలా చూసుకుని, ప్రతి అడుగులోనూ మార్గనిర్దేశం చేశారని పింకీ ఆ బౌద్ధ సాన్యాసి గురించి ఎంతో గౌరవంగా, ఆత్మీతా భావాన్ని వెలిబుచ్చింది. ఆయన స్థాపించిన ఈ ట్రస్ట్ ద్వారా పింకీ లాంటి వందలాది మంది పేద పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి డాక్టర్లు, ఇంజినీర్లు, ప్రభుత్వ అధికారులుగా స్థిరపడ్డారు. □

## నేటి అలంకరణ

# శ్రీ అన్నపూర్ణాదేవి



"ఉర్వీ సర్వజయేశ్వరీ జయకరీ మాతాకృపాసాగరీ
నారీనీల సమానకుంతల ధరీ నిత్యాన్నదానేశ్వరీ
సాక్షాన్ మోక్షకరీ సదాశుభకరీ కాశీపురాధీశ్వరీ
బిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ"

దసరా ఉత్సవాలలో మూడవ రోజున అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. సకల ప్రాణకోటికి జీవనాధారం అన్నం అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఈ రూపంలో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. ఆదిబిక్షువైన ఈశ్వరుడికి కూడా భిక్షపెట్టిన దేవత అన్నపూర్ణాదేవి. ఆ తల్లిని ధ్యానిస్తే మేధాశక్తి, వృద్ధి చెందుతుంది. మధుర భాషణం, సమయస్ఫూర్తి, వాక్‌సిద్ధి, శుద్ధి, భక్తి శ్రద్ధలు, ఐశ్వర్య సంపదలతో పాటు జ్ఞాన సంపదలు కలుగుతాయి. సకల సంపదలు అనుగ్రహించి మానవుణ్ణి సంపూర్ణుడిగా ఈ దేవి అనుగ్రహిస్తుంది. ప్రపంచ సృష్టి పోషకరాలు 'అమ్మ' అనే అంతరార్థం ఈ అవతారంలో కనిపిస్తుంది. అమ్మ ధరించిన రసపాత్ర అక్షయ శుభాలను అందిస్తుంది. బుద్ధి, జ్ఞానాలను ఈ తల్లి వరంగా ప్రసాదిస్తుంది. పరిపూర్ణ భక్తితో తనను కొలిచే భక్తుల పోషణాభారం వహించటమే కాక, జ్ఞాన సంపద, వైరాగ్యం కలిగించి తద్వారా అత్యుత్తమమైన మోక్ష మార్గం ప్రసాదిస్తుందని ఆర్షవాక్యం.

**అలంకారం:** అమ్మవారిని గడపపచ్చ వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "హ్రీం శ్రీం క్లీం ఓం నమో భగవత్యన్నపూర్ణేశి మమాభిలషిత మహిదేవ్యన్నం స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నైవేద్యం:** అమ్మవారికి దధ్యన్నం, కట్టెపొంగలి నివేదించి తెల్లని పుష్పాలతో అన్నపూర్ణ అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణ చేస్తు అమ్మవారిని పూజించాలి.

- భట్టిప్రోలు నటరాజకుమార్

# అగరబత్తి అనుభూతి

ఆస్వాదించే మనసు ఉండాలే కానీ, చుట్టూ పెరిగే ఎన్నో ప్రక్రియలు మనలో అంతులేని ఆనందాన్ని నింపుతాయి. అంతెందుకు.. పడుగలు, శుభకార్యాల వేళ దీపంతో పాటు అగరబత్తులనూ వెలిగించడం మన సంప్రదాయం కదా! చాలాసార్లు వెలిగించామూ.. పూజ గది నుంచి బయటకు వచ్చేశామూ అనుకుంటాం కానీ, ఆ ధూపాన్ని నిశితంగా గమనిస్తే ఉండే అనుభూతే వేరు. నిశ్శబ్దంగా ఉన్న గదిలో అగర బత్తిని వెలిగించాక వచ్చే ఆ మొట్టమొదటి సువాసన మనసుకు ఎంతో హాయినిస్తుంది. ఆ పొగ గాల్లో రింగు రింగులుగా అటూ ఇటూ తేలిపోతూ నృత్యం చేస్తున్నట్లుగా అనిపిస్తుంది. ఎర్రగా వెలిగే దాని అంచు ఓ చిన్నసైజు నక్షత్రాన్ని తలపిస్తుంది. అగరుబత్తిని అలా చూస్తూ, సువాసనపీలుస్తుంటే మనసులో అనవసరపు ఆలోచనలు, గందరగోళం లాంటి దూరమవడంతోపాటు గతం తాలూకు జ్ఞాపకాలనూ పోగేస్తుంది. ఏదో తెలియని భక్తి భావాన్నీ అందిస్తుంది. అంతేనా, అర్థం చేసుకోవాలే కానీ, అందులో ఓ నీతిపాఠమూ ఉంది. అగరుబత్తీ కడ్డీ తనని తానే కాల్చేసుకుంటూ, సువాసనలను వెదజల్లుతూ చివరకు బూడిదను విడిచిపెడుతుంది. దీన్నిబట్టి శారీరక అందం శాశ్వతం కాదనీ, దాన్నుంచి వచ్చే సువాసన అంటే గుణం, విలువలు మాత్రమే శాశ్వతంగా నిలిచి పోతాయనే పరమార్థమూ మనకు చెప్పకనే చెబుతున్నట్లు అనిపిస్తుంటుంది. □



# భక్తితో గుడాన్నం..



తమిళనాడులో మధుర మీనాక్షీ, మైసూర్ చామండేశ్వరీ అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో గూడానాన్ని నివేదిస్తారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పరమాన్నం చేయడం మనందరికీ తెలిసిందే. నిజానికి సరైన కొలతలతో చేస్తే రుచి రెట్టింపు అవుతుంది. అదెలాగంటే.. ముందుగా కుక్కర్లో అరకప్పు బియ్యంలో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి గంటసేపు నాన బెట్టాలి. చిట్టి ముత్యాల బియ్యం వాడితే గూడాన్నం చాలా రుచిగా ఉంటుంది. ఇవిలేకపోతే మనం రోజూవాడే బియ్యంతోనే చేసు కోవచ్చు. నాలుగు విజిల్స్ వచ్చేంతవరకూ ఉడికించి బాగా మెదుపుకోవాలి. రెండు కప్పుబెల్లంతోనే చేసుకోవచ్చు. నాలుగు విజిల్స్ వచ్చేంతవరకూ ఉడికించి బాగా మెదుపుకోవాలి. రెండు కప్పుల బెల్లంలో పావుకప్పు నీళ్లు పోసి కరిగించాలి. బెల్లం ఎప్పుడూ బియ్యానికి నాలుగు రెట్లు ఉండాలి. పాత బెల్లం అయితే అన్నానికి మంచి రంగు వస్తుంది. కరిగిన బెల్లాన్ని వడకట్టుకోవాలి. దీంట్లో అన్నం కలిపి తక్కువ మంట మీద పావుగంటపాటు ఉడికించుకోవాలి. టేబుల్‌స్పూన్ చొప్పున నెయ్యివేసుకుంటూ మధ్యలో కలుపుతూ ఉండాలి. దీనికి అరకప్పు వరకూ నెయ్యి అవసరం అవుతుంది. దీంట్లో రెండు చిటికెల పచ్చ కర్పూరం, చిటికెడు యాలకుల పొడి వేసి బాగా కలిపి దించేయాలి. చివరగా కొంచెం నేతిలో గుప్పెడు జీడిపప్పు వేసి ఎర్రగా వేయించి గుడాన్నంలో కలపాలి. తర్వాత గూఆననన ప్రీత మానస అంటూ అమ్మవారిని శ్రద్ధాభక్తులతో ప్రార్థిస్తూ నివేదించడమే. దీన్ని అరటిపండు ముక్కతో కలిపి తమిళనాడు లోని ఆలయాల్లో భక్తులకు ప్రసాదంగా ఇస్తారు. □

# సిలిండర్‌కూ ఓ కవర్ !



గ్యాస్ స్టవ్‌ను తుడిచినంత తరచుగా సిలిండర్‌ను తుడవము. దాంతో దానిపై దుమ్మూ, ధూళి పేరుకుని చూడానడనికి ఇబ్బందిగా ఉంటుంది. అలా కాకుండా ఉండేందుకు ఇప్పుడు సిలిండర్ కవర్లు కూడా మార్కెట్లోకి వచ్చేశాయి. రకరకాల డిజైన్లలో అందుబాటులోకి వస్తున్నాయి. వీటివల్ల సిలిండర్‌పై దుమ్ము చేరకుండా ఉండడమేకాదు, చూడ్డానికీ అందంగా ఉంటుంది. □

# సమస్యను పరిష్కరించుకునేలా..



మీ పిల్లలు ఇంటి పనుల్లో మీకు సాయ పడతారా? అని ఎవరైనా అంటే కొందరికి చిర్రెత్తుకొస్తుంది. మా వాళ్లకి ఆ అవసరం లేకుండా చేస్తున్నాం అంటూ గొప్పగా చెబుతారు. కానీ, దీనివల్ల కష్టించే తీరునీ, కలుపుగోలుతనాన్నీ, సామాజిక చొరవనీ వారికి దూరం చేస్తున్నారని తెలుసా అని ప్రశ్నిస్తున్నారు నిపుణులు..

◆. ఏ తల్లిదండ్రులైనా తాము పడిన కష్టం తమ పిల్లలు పడకూడదనుకోవడం సహజమే. అలాగని వాళ్లకు కష్టం తెలియకుండా చేయడం వల్ల వారి భవిష్యత్తుని ప్రమాదంలో పడేస్తున్నారని గ్రహించాలి. దీనివల్ల నిజంగా వారికి ఏదైనా సమస్య వచ్చినప్పుడు పరిష్కరించుకునే విధానం తెలియక కంగుబాటుకు గురవుతారు. అందుకే, తమ పనులు తాము చేసుకోవడం, ఇతరులకు సాయం చేయడం వంటివి జీవనశైలిలో భాగం చేయాలి.

◆.. ఇంటి పనుల్లో సాయం చేయడం అంటే.. వారికి బాధ్యత అలవాటు చేయడం, వారి వయసుకి, శారీరక సామర్థ్యానికి తగ్గట్లు తమ గదిని శుభ్రంచేసు కోవడం, మొక్కలకు నీళ్లు పోయ డం, దుకాణానికి వెళ్లడం, కడిగగిన గిన్నెలు సర్దడం వంటివన్నీ ఈ తరహానే.

◆.. ఏ ఫలితం కూడా ఊరకనే రాదు. పెద్దలుగా మీకు ఆ విషయం తెలిసి ఉండొచ్చు. పిల్లలకీ నేర్పించండి. వాళ్ల కోరుకున్నవీ, లేనివీ మీరు మీ స్థాయికి తగ్గట్లు తెచ్చివ్వడం గొప్ప విషయమే అయినా వాటి విలువా వారికి తెలియాలి. ఏదైనా సంపాదించాలంటే బోలెడంత శ్రమిస్తేనే కానీ సాధ్యంకాదనే విషయాన్ని ఆచారణలో చూపించాలి. అప్పుడే జీవితంలో కష్టసుఖాలను అర్థం చేసుకుని అడుగులు వేస్తారు.

◆. పిల్లలకి ఎంత సేపూ నాది అనే భావనే కాదు. చుట్టూ ఉన్న ప్రపంచంతోనూ సంబంధాలు ఏర్పరచండి. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం, తోటివారితో వస్తువుల్నీ, పుస్తకాల్నీ పంచుకోవడం, స్నేహితులతో కష్టసుఖాలను షేర్ చేసుకోవడం వంటివన్నీ వారికి సామాజిక చొరవను అలవరుస్తాయి. □

# నేడు నానబియ్యం బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో నాలుగవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడుఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం:** నానబియ్యంలో బెల్లం, పాలు కలుపుతారు. . □

# సాధనం చిన్నది.. సాయం పెద్దది



ఘాటైన పరిమళాలు వెదజల్లే వెల్లుల్లిని అనేక వంటల్లో ఉపయోగిస్తాం. వీటిని వంటకు అనుకూలంగా మెదిపేందుకు వీలుగా ఉండే పరికరం మాన్యువల్ గార్లికన గ్రైండర్. అతి తక్కువ బరువుతో, ఆకర్షణీయంగా కనిపించే ఈ సాధనానికి కరెంట్‌తో పని లేదు. దీంతో వెల్లుల్లి మాత్రమే కాదు పండ్లు, అల్లం, ఉల్లి టొమాటోలు ఇలా అన్నిటికి ఉపయోగించ వచ్చు. ఈ చిన్ని సాధనం వంటలో ఎంతో సాయం చేస్తుంది. సిలికాన్ బేస్ వల్ల స్థిరంగా ఉంటుంది. ఎక్కువ కాలం మన్నుతుంది. □

# కాటన్ బాల్స్‌తో..

**కాటన్ బాల్స్..** ముఖానికి రోజ్ వాటర్ రాసుకోవడానికైనా, వేసుకున్న మేకప్ తొలగించుకోవడానికైనా, నెయిల్ పాలిష్‌ని తొలగించుకునే క్రమంలో.. ఇలా అతివల సౌందర్య సంరక్షణలో ఇవి చాలా రకాలుగానే ఉపయోగపడతాయని చెప్పచ్చు. ఇలా కేవలం బ్యూటీ విషయంలోనే కాదు.. ఈ కాటన్ బాల్స్‌ని ఇంట్లో మరిన్ని అవసరాల కోసం కూడా వాడచ్చంటున్నారు నిపుణులు.

**ఇంటి అవసరాల కోసం...**

◆. ఇంట్లో చీమల బెడదను తగ్గించుకోవాలంటే కొన్ని వేడి నీళ్లలో కొద్దిగా చక్కెర వేసి.. అందులో టీస్పూన్ బోరాక్స్ పొడి వేసి కలపాలి. ఇందులో ముంచిన కాటన్ బాల్‌ని చీమలున్న చోట పెడితే అవి చచ్చిపోతాయి.

◆ కొన్ని చుక్కల వెనీలా ఎక్స్‌ట్రాక్ట్‌ని కాటన్ బాల్‌పై వేసి వార్డ్‌రోబ్‌లో ఓ మూల ఉంచితే దుస్తులు సవాసనలు వెదజల్లుతాయి. అలాగే రిఫ్రిజిరేటర్‌లో నుంచి వచ్చే దుర్వాసనలు పోగొట్టడానికీ ఈ చిట్కాను పాటించచ్చు.

◆ వంటింట్లో అప్పుడప్పుడూ దుర్వాసనలు రావడం మామూలే. ఇలాంటి సమయాల్లో కొన్ని కాటన్ బాల్స్‌ని ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్‌లో కాసేపు ఉంచి.. ఆ గిన్నెను ఓ మూలన ఉంచడం వల్ల ఫలితం ఉంటుంది.

◆ స్విచ్ బోర్డులు, డోర్ నాబ్స్, డోర్ స్టాపర్స్.. వంటి చిన్న చిన్న వస్తువుల్ని శానిటైజ్ చేయడానికి పెద్ద, పెద్ద క్లాత్స్ కంటేచిన్న కాటన్ బాల్స్ ఉపయోగిస్తే సులభంగా పని పూర్తవుతుంది.

◆ ఎలుకలు, ఉడతలు, వంటివి గార్డెన్‌ను పాడుచేస్తుంటే.. వెనిగర్‌లో ముంచిన కొన్ని కాటన్ బాల్స్‌ని గార్డెన్ అక్కడక్కడా వేయండి. సమస్య ఇట్టే పరిష్కారమవుతుంది. □



# మహిళల ఆరోగ్యానికి శనగలు

నవరాత్రి వేడుకల్లో గణేశుడి ప్రసాదాల్లో శనగలు తప్పక ఉంటాయి. వీటిని తినడానికి చిన్న చూపు చూడకండి. ఎందుకంటే వీటిల్లో బోలెడన్ని పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా మహిళలకు ఎంతో మేలు చేస్తాయి. అందుకే ఇండియన్ సూపర్‌ఫుడ్స్ జాబితాలో ఇదీ చేరింది. శనగల్లో ఉండే ఇనుము, ఫోలేట్ రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిని పెంచి ఎనీమియాను తగ్గిస్తాయి. వీటిల్లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్‌లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల సత్తువను పెంచి వయసు పెరిగే కొద్దీ వచ్చే ఆస్టియోపోరోసిస్ సమస్యను నిరోధిస్తాయి. మహిళల శరీరంలో హార్మోన్ల మార్పులు మానసిక సమస్యలకు దారితీస్తాయి. శనగల్లో ఉండే ఫైటోఈస్ట్రోజన్స్ హార్మోన్ లెవెల్స్‌ను సర్దుబాటు చేయడానికి సాయం చేస్తాయి. గర్భం దాల్చినప్పుడు వీటిని తినడం వల్ల ఫోలిక్ యాసిడ్ శిశువు మెదడు, వెన్నె ముక అభివృద్ధికి దోహదపడు తుంది. అంతేకాదు, వీటిల్లో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావన కలిగించి ఎక్కువ తినకుండా అడ్డుకుంటుంది. దీంతో బరువు నియంత్రణ సాధ్యమవుతుంది. ఇక, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు ఇందులో చాలానే ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. □

# ఆ క్షణం ఆగితే చాలు !

జీవనశైలి మారింది. హార్మోనుల్లో అసమతుల్యత, పిసిఒడి వంటి సమస్య లొచ్చాయి. అంటుంటాం కదా! వీటన్నింటికీ ప్రధానకారణం మనం తినే తిండి కూడా. క్లిక్ దూరంలో కోరుకున్న ఆహారాన్ని అరచేతికి అందిస్తోంది. ఇంకేం. సోషల్‌మీడియా తిరగేస్తూ నోరూరించే వంటకం కనిపించినా.. బోర్ కొడుతోంది అనిపించినా వర్చువల్ కిచెన్ కేసి చూసేస్తున్నాం. పగలు, అర్ధరాత్రి అన్న తేడా లేకుండా కావాల్సినవన్నీ తెప్పించేసుకుని సంతోష పడిపోతున్నాం. కానీ ఇలా నోరూరినా.. బోర్‌కొట్టినా వేళకాని వేళల్లోనూ తెప్పించుకుని తింటే బరువు పెరగడమే కాదు. తీవ్ర అనారోగ్య సమస్యలూ వస్తాయి. ఇటీవల 'హా ఇండియా ఈట్స్' పేరుతో ఓ పరిశోధన జరిగింది. దానిలో ఎనీటైమ్ బింజింగ్.. అదేదండీ ఏ సమయంలోనైనా కావాల్సనని తినేయడం పెరిగిందట. ఇక ఇప్పుడు బ్రంచ్, ఈవెనింగ్, లేట్‌నైట్ స్నాక్, స్మాల్, బిగ్ క్రేవింగ్స్ అంటూ ఎన్నో పేర్లు పెట్టుకుని మరీ రుచులను ఆస్వాదించేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ యేడు ఇలా తినడం మరీ పెరిగిందట. ఇక అనారోగ్యాలు రాకుండా ఎలా ఉంటాయి చెప్పండి? కాబట్టి, పీరియడ్‌కదా.. చాక్లెట్ తినాలనుంది. బిర్యానీ తిని చాలా రోజులైంది. అబ్బా.. ఈ వీడియోలో ఆ వంటకం ఎంత బాగుందో అంటే వేళ కాని వేళల్లో తింటూ పోయారో మీకే హాని. అందుకే తినాలి అనిపించగానే ఫ్రిజ్ వంకో.. ఫుడ్ డెలివరీ యాప్‌ల వంకో చూస్తే మనసు కట్టడి చేసుకోండి. ఆ క్షణం ఓపిక పడితే.. ఇవన్నీ దూరమవు తాయి. □




24-09pg10.qxdo/p:24-09pg10.qxd 1/1/02 9:10 AM Page 1





## వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ నాల్గవ స్థానంలో హర్విందర్

**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025, పురుషుల రికర్వ్ ఓపెన్ క్వాలిఫికేషన్‌లో హర్విందర్ సింగ్ నాల్గవ స్థానంలో నిలిచాడు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో మంగళవారం జరిగిన ఆర్చరీ ఛాంపియన్‌షిప్ అర్హత రౌండ్‌లో భారత్‌కు చెందిన హర్విందర్ సింగ్ నాల్గవ స్థానంలో నిలిచాడు. పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఓపెన్‌లో పోటీ పడుతున్న ప్రస్తుత పారాలింపిక్ ఛాంపియన్ మొత్తం 645 పాయింట్లు సాధించి నాల్గవ ఉత్తమ ఆర్చర్‌గా నిలిచాడు. అలాగే భారత్‌కే చెందిన సాహిల్ 633 స్కోరుతో 14వ స్థానంలో నిలిచాడు. పురుషుల రికర్వ్ టీమ్ ఓపెన్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో హర్విందర్ మరియు సాహిల్ కలిసి 1278 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచారు. పురుషుల వ్యక్తిగత రికర్వ్‌లో మరో భారతీయుడు ధన్నా రామ్ గొడారా 617 స్కోరుతో 30వ స్థానంలో నిలిచాడు. మరోవైపు, మహిళల డబ్ల్యూ1 రికర్వ్ కాంపిటేషన్‌లో, భారతదేశానికి చెందిన శ్రియ 15 మంది అథ్లెట్లలో 422 స్కోరుతో 15వ స్థానంలో నిలిచింది.



## రెండో టెస్టులో 350 రన్స్‌తో ఆస్ట్రేలియా

### 5 వికెట్లతో చెలరేగిన భారత్ స్పిన్నర్ సుతార్

**న్యూఢిల్లీ:** భారత్‌తో జరిగిన రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 350 పరుగులు చేసింది. ఎకానా క్రికెట్ స్టేడియంలో ఇండియా, ఆస్ట్రేలియా మధ్య జరిగిన రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ తొలి రోజు మంగళవారం భారత్ యువ ఆటగాడు సుతార్ 5 వికెట్లతో చెలరేగాడు. భారత్‌తో రెండు అనధికారిక టెస్టులు, మూడు వన్డే మ్యాచ్‌ల కోసం ఆస్ట్రేలియా భారత్ పర్యటనలో ఉంది. తొలి టెస్టు డ్రా గా ముగియగా, రెండో మ్యాచ్ మంగళవారం ప్రారంభమైంది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వ్యక్తిగత కారణాలతో ఈ మ్యాచ్‌కు దూరం కాగా, ధ్రువ్ జురెల్ సారధ్య బాధ్యతలు చూస్తున్నాడు. టాస్ బోడి బ్యాటింగ్‌కు దిగిన పర్యాటక జట్టు తొమ్మిది వికెట్లకు 350 పరుగుల వద్ద నిలిచింది. ఏడో స్థానంలో వచ్చిన జాక్ ఎడ్వర్డ్స్ (78 బంతుల్లో 88 పరుగులు, 11 ఫోర్లు, ఒక సిక్స్) దూకుడుగా ఆడి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఓపెనర్ కాంప్‌బెల్ (9) ఆరంభంలోనే వెనుదిరిగాడు. అయితే మరో ఓపెనర్ సామ్ కొన్‌స్టాస్ (91 బంతుల్లో 49 పరుగులు, 7 ఫోర్లు), వన్‌డౌన్ బ్యాటర్ నాథన్ మెక్‌స్వీనీ ( 162 బంతుల్లో 74 పరుగులు, 10 ఫోర్లు) ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టాడు. ఓలివర్ పీక్ (29), జోష్ ఫిలిప్ (39) పరుగులు చేశారు. తర్వాత ఎడ్వర్డ్స్ ఎడాపెడా బౌండరీలు బాదడంతో స్కోరు 300 దాటింది. ప్రస్తుతం టాడ్ మర్ఫీ (29 నాటౌట్), హెన్రీ థోర్న్టన్ (10 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఇక భారత్ బౌర్లలో యువ స్పిన్నర్ మానవ్ సుతార్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 28 ఓవర్లలో 93 పరులిగిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. సుతార్‌తో పాటు, గుర్నూల్ బ్రార్ (13-0-71-2), ప్రసిద్ధ్ కృష్ణ (13-3-63-1), మొహమ్మద్ సిరాజ్ (13-1-73-1) వికెట్లు తీశారు.






## బిల్లీ జీన్ కింగ్ కప్ ఛాంపియన్‌గా పావోలిని

### 2-0 తేడాతో పెగులా ఓటమి

**న్యూఢిల్లీ:** ఇటలీ బిల్లీ జీన్ కింగ్ కప్-2025 ఛాంపియన్‌గా జాస్మిన్ పావోలిని నిలిచింది. జెస్సికా పెగులాను ఓడించడం ద్వారా టైటిల్‌ను నిలబెట్టుకుంది. షెన్‌జెన్‌లో జరిగిన ఫైనల్‌లో ఇటలీ 2-0 తేడాతో 18 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన యునైటెడ్ స్టేట్స్‌ను ఓడించి ఆరోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ప్రపంచ ఏడో ర్యాంకర్ పెగులాను 6-4 6-2 తేడాతో ఓడించడం ద్వారా పావోలిని విజయాన్ని కైవసంచేసుకుంది. తొలి సెట్‌లో బ్రేక్ పాయింట్లు ఇచ్చినప్పుడు పెగులా వృధాగా ఆడి నాలుగు ప్రయత్నాల తర్వాత గోల్‌ను మార్చలేకపోయింది. చివరికి పావోలిని ఆధిక్యంలోకి వెళ్లడంతో ఆమె ఓటమి పాలైంది, మరియు ఇటాలియన్ క్రీడాకారిణి రెండవ సెట్‌లో 5-1 ఆధిక్యంలోకి వెళ్లినప్పుడు దాన్ని అడ్డుకోవడంలో విఫలమైంది. పావోలిని తన మొదటి మూడు మ్యాచ్ పాయింట్లను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైనందున కొంత తడబడింది. కానీ తరువాతి ఆటలో సర్వీస్ బ్రేక్ చేయడం వల్ల ఇటలీ విజయం సాధించింది. ఇక ఎలిసబెట్టా కోకియారెట్టో ఎమ్మా నవారోను 6-4 6-4 తేడాతో ఓడించిన తర్వాత ప్రపంచ ఎనిమిదో నంబర్ క్రీడాకారిణి విజయం సాధించింది.

## స్లో రన్ రేటుతో భారత్ మహిళా జట్టుకు ఫైన్




**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో స్లో ఓవర్ రేట్ కారణంగా భారత మహిళల జట్టుకు ఫైన్ పడింది. ఈ నెల 20వ తేదీన ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో స్లో ఓవర్ రేట్‌ను కొనసాగించినందుకు భారత మహిళా క్రికెట్ జట్టుకు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించారు. ఫిరోజ్ షా కోట్లాలో జరిగిన మ్యాచ్‌లో స్మృతి మంధాన 125 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియాకు 12 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకున్నప్పటికీ, ఆతిథ్య భారతదేశం 43 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. సమయాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత, లక్ష్యానికి రెండు ఓవర్లు తక్కువగా ఉన్న కారణంగా ఐసీసీ ఇంటర్నేషనల్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీలకు చెందిన జిఎస్ లక్ష్మి ఈ ఆంక్షలు విధించారు. కనీస ఓవర్ రేట్ నిబంధనలకు సంబంధించిన ఐసీసీ ఆటగాళ్ళు మరియు సహాయ సిబ్బంది ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం, నిర్ణీత సమయంలో బౌలింగ్ చేయని ప్రతి ఓవర్‌కు వారి మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధించబడుతుంది" అని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. "భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్లు అంగీకరించింది. మరియు ప్రతిపాదిత శిక్షను అంగీకరించింది. కాబట్టి అధికారిక విచారణ అవసరం లేదు" అని పేర్కొంది. కాగా ఆన్‌ఫీల్డ్ అంపైర్లు లారెన్ అగెన్‌బాగ్, జనని నారాయణన్, మూడవ అంపైర్ గాయత్రి వేణుగోపాలన్, నాల్గవ అంపైర్ బృందా రతి భారత్ జట్టుపై ఈ అభియోగాన్ని మోపారు.

## ఆసియా కప్‌లో తుఫాన్

### పాక్ ఓపెనర్ ఫర్హాన్ ఫైరింగ్ స్టిల్

### జెంటిల్‌మన్ గేమ్‌లో కాంట్రవర్సీ సెలబ్రేషన్స్

**న్యూఢిల్లీ:** జెంటిల్ మేన్ గేమ్ అయిన క్రికెట్‌లో ఓడినా, గెలిచినా కూడా ఇరు జట్ల ఆటగాళ్లు ఎంతో హుందాగా ప్రవర్తిస్తూంటారు. అయితే కొందరు ఆటగాళ్ల ప్రవర్తన వల్ల చెడ్డపేరు వస్తుంటుంది. ఆసియా కప్, సూపర్4లో ఈ నెల 21న దుబాయ్‌లో పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో












భారత్ విజయం సాధించింది. అయితే మ్యాచ్ సమయంలో పాక్ ఓపెనర్ ఫర్హాన్ అర్ధశతకం కొట్టి తదుపరి చేసుకున్న సెలబ్రేషన్స్ వివాదాస్పదమైంది. సాహిబ్జాదా ఫర్హాన్ ఈ మ్యాచ్‌లో బ్యాట్‌తో రాణించాడు. 45 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లు బాది 58 రన్స్ చేశాడు. అయితే హాఫ్ సెంచరీ తరువాత అతడు డగౌట్ వైపు తిరిగి తన బ్యాట్‌తో గన్ పట్టుకుని ఫైరింగ్ చేసిన తరహాలో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ప్రస్తుతం భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అతడి చర్య రెచ్చగొట్టేలా ఉందనే బిసిసిఐ భావిస్తోంది. గతంలో ఇలాంటి చర్యలకు సీసీఐ జరిమానాలు, డీమెరిట్ పాయింట్లను విధించింది. వాటిల్లో భారత్ స్టార్ విరాట్ కోహ్లీ 2012లో సిడ్నీ మ్యాచ్‌లో అనుచితంగా ప్రవర్తించాడు. ఆస్ట్రేలియా ఫ్యాన్స్ స్టేడియంలో దుర్భాషలాడటంతో




కోహ్లీ తన మిడిల్ ఫింగర్‌ను స్టాండ్స్ వైపు చూపించాడు. దీన్ని ఐసీసీ లెవెల్ 1 నేరంగా పరిగణించి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించింది. అలాగే దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబాడ 2018లో ఆస్ట్రేలియా మ్యాచ్‌లో స్టీవ్ స్మిత్‌ను ఔట్ చేశాడు. ఆ ఆనందంలో భుజాలను ఎగరేస్తూ పెవిలియన్‌కు వెళుతున్న స్మిత్‌ను తాకుతూ దూకుడుగా సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. దీనిని లెవెల్2 నేరం కింద 2 టెస్టు మ్యాచ్‌ల సస్పెన్షన్ విధించింది. ఇక ఢాకీ ప్రీమియర్ లీగ్ 2021 మ్యాచ్‌లో అంపైర్ నిర్ణయంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ బంగ్లాదేశ్ స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ స్టంప్స్‌ను కాలితో తన్నాడు. దీన్ని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీవ్రంగా పరిగణించి 3 మ్యాచ్‌ల సస్పెన్షన్, భారీ జరిమానా వేసింది. 2015లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ప్లేయర్ రోహిత్ శర్మను డేవిడ్ వార్నర్ తిట్టడమే కాకుండా అనుచితంగా సెడాంప్ ఇచ్చాడు. దీంతో వార్నర్ మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా, 2 డీమెరిట్ పాయింట్లు విధించింది. 2017లో లీడ్స్‌లో వెస్టిండీస్ మ్యాచ్‌లో ఔటైన తరువాత పెవిలియన్‌కు వెళుతూ బెన్‌స్టోక్స్ అభ్యంతరకరమైన చేతి సంజ్ఞ చేశాడు. దీనిని తీవ్రంగా పరిగణించిన ఐసీసీ అతడిని మందలించి, మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించింది. మరి ఇప్పుడు పాక్ ఓపెనర్ ఫర్హాన్ తీరుపై సీసీఐ ఏవిధంగా స్పందిస్తుందనేది చూడాలి.

వాణిజ్యం

## 45% వృద్ధిని నమోదు చేసిన బజాజ్ ఫైనాన్స్



**ముంబయి, సెప్టెంబరు 23:** ఎన్ఎస్ఇ నిఫ్టీసూచీలో ఈ ఏడాదిలో బజాజ్‌ఫైనాన్స్ ఇప్పటివరకూ 45శాతం లాభాలు ఆర్జించింది. నిఫ్టీ ఆర్థికసేవల సూచీ 13శాతంమాత్రమే పెరిగితే బజాజ్ మాత్రం 45శాతం లాభపడింది. ఇన్వెస్టర్లకు స్వల్పకాలిక రివార్డులుకూడా ఇచ్చింది. గతనెలలో 12శాతంమేర పెరిగిన ఈ స్టాక్ ఆరునెలల్లో 11శాతంపెరిగింది. దీర్ఘకాలిక షేర్ హోల్డర్లు ఈ స్టాక్‌తో సంపదసృష్టిని కూడా చేపట్టుకోగలిగారు ఐదేళ్ల కాలంలో 220శాతంమేర వృద్ధి ఉంటుందని అంచనా. 2015నుంచి 2025వరకూ బజాజ్ స్టాక్ 60 రూపాయలనుంచి 1006 రూపాయలకు పెరిగింది. 33శాతం వృద్ధిని నమోదుచేసింది. కంపెనీ లాభనష్టాల పట్టీకూడా శరవేగంగాపెరిగింది. నికరలాభాలు 898 కోట్లవరకూ 2015లో నమోదుచేస్తే 2025లో 16,661 కోట్లునమోదుచేసింది. సమిష్టివార్షిక వృద్ధిరేటులో 34శాతం వృద్ధిని నమోదుచేసింది. నిర్వహణ ఆస్తులు 32,410 కోట్లునుంచి 29శాతం వృద్ధిచెంది 4.17 లక్షలకోట్లుపెరిగింది. పది కేలండర్‌సంవత్సరాల్లో ఎనిమిది ఏళ్ల సానుకూల రిటర్నులే సాధించింది. స్టాక్స్ 2022, 2024లో క్షీణించినా తర్వాత శరవేగంగా రికవరీ అయ్యాయి. మార్కెట్ నిపుణుల అంచనాలనుపరిశీలిస్తే 21 బ్రోకింగ్ సంస్థలు కొనుగోలుచేయవచ్చుని, 13 సంస్థలు అలాగే కొనసాగించాలని, ఐదుగురు విక్రయించవచ్చని సూచించాయి.

## రికార్డు కనిష్టానికి రూపాయి

### డాలర్ వర్సెస్ రూపాయి 88.73



**ముంబయి, సెప్టెంబరు 23:** భారత్‌రూపాయి డాలరు మారకం విలువల్లో మరింతగా క్షీణించింది. 41 పైసలు క్షీణించి మంగళవారం 88.73 రూపాయలుగా నమోదయింది. అంతకుముందురోజు 88.32 రూపాయలుగా చెలామణి అయిన రూపాయి 24 గంటల్లోనే మరింత క్షీణించింది. అంతర్జాతీయంగాను, దేశీయంగాను నెలకొన్న ఆర్థిక సంఘటనలే ఇందుకు కారణం అని తెలుస్తోంది. అంతకుముందు ట్రేడింగ్‌ప్రనారంభంలో దేశీయ కరెన్సీ 18 పైసలు క్షీణించి 88.50వద్ద రికార్డు అయింది. లండన్ ఎఫ్‌టిఎస్ఇనుంచి నిధుల విత్‌డ్రా, అంతకుముందు ఎఫ్‌పిఐల విత్‌డ్రాలతో డాలరు కొంత బలపడింది. దేశీయ కరెన్సీ ట్రేడింగ్ సెషన్ ఆరంభంలో 18 పైసలు క్షీణించి 88.50 వద్దప్రారంభం అయింది. ముందురోజు డాలరు బయర్లు 2900 కోట్ల విలువైన వాటాలను కొనుగోలుచేసారు. అమెరికా ట్యారిఫ్‌లు పెంచడం, యుఎస్ వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచడం వంటివి రూపాయి అత్యంత కనిష్టానికి చేరడానికి దారితీసాయి. ఐపిఒలద్వారా కొంతమేర 7500 కోట్లవరకూ రాగలదని అంచనావేసినా ఆర్బీఐ డాలర్ కౌంటర్‌ను ప్రారంభిస్తే కొంతమేర క్షీణతను కట్టడిచేయవచ్చని అంచనా. ఇక వాణిజ్య విధానాల్లో అనిశ్చితికూడా రూపాయి క్షీణతకు తోడయింది. ఫెడ్‌రిజర్వు 25 బేసిస్ పాయింట్లు తగ్గించినసంగతి తెలిసిందే. అంతకుముందు సెప్టెంబరు తొలినాళ్లలోనే రూపాయి రికార్డుస్థాయిలో క్షీణించింది. డాలరుతో పోలిస్తే 88.44 రూపాయలవదనద స్థిరపడింది. రూపాయితోపాటే ఇతర ఆసియా కరెన్సీలు కూడా క్షీణించడంవల్ల డాలరు పటిష్టం అయ్యేందుకు దోహదంచేసింది.



## దీపావళి గిఫ్ట్‌లేవీ కొనవద్దు

### ప్రభుత్వశాఖలకు ఆర్థికశాఖ సర్క్యులర్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** ప్రభుత్వ శాఖల్లో వృధా ఖర్చును తగ్గించేందుకుగాను తక్షణ చర్యలుచేపట్టింది. ప్రభుత్వం అన్ని మంత్రిత్వశాఖలు, ప్రభుత్వశాఖలు ఇతర చట్టబద్ధమైన కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు కూడా దీపావళికి బహుమతులు, అలంకరణలు వంటివాటిని నిషేధించినట్లు ఆర్థికశాఖ మార్గదర్శకాలుజారీచేసింది. కేంద్ర బ్యయనియంత్రణశాఖ ఆధ్వర్యంలో ఈ మార్గదర్శకాలను జారీచేసింది. ప్రభుత్వం వృధా ఖర్చును కట్టడిచేయడం అనేది ఈరోజుకొత్తగా వచ్చిందేమీ కాదు. కొవిడ్ 19 కాలంలోకూడా ప్రభుత్వం ఇదే విధమైన మార్గదర్శకాలు విడుదలచేసింది. ప్రభుత్వ వనరులను న్యాయవద్ధంగా వినియోగించాలన్న లక్ష్యంతో దీపావళి ఇతర పండుగల సందర్భంగా ఎలాంటి బహుమతులు ప్రభుత్వ నిధులతో కొనుగోలుచేయవద్దని సూచించింది. జాయింట్ సెక్రటరీ పికె సింగ్ సంతకంతో వెలువడిన ఈ ఉత్తర్వులు జిఎస్టీ 2.0 అమలుకు వచ్చినతర్వాతనే రావడం గమనార్హం. కొత్త జీఎస్టీ రేట్లుతో రోజువారి ఉత్పత్తులు, కార్లు, ఇతర ఉత్పత్తులపై ధరలు తగ్గనున్నాయి. ఈక్రమంలో ప్రభుత్వం అత్యవసరం కాని ఖర్చులన్నింటినీ కట్టడిచేసేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లు ఆర్థికశాఖ వెల్లడించింది. 2020 సెప్టెంబరులోకూడా కేంద్ర ప్రభుత్వరంగసంస్థలు, మంత్రిత్వశాఖలు అన్నీ కూడా క్యాలెండర్లు, డైయిరీలు ముద్రించడం, బహుమతులు కొనుగోలుచేయడం, గ్రీటింగ్‌కార్డులు పంపిణీ వంటివాటిని నిలిపివేయాలనికోరింది. ఇపుడు తాజాగా వచ్చిన ఉత్తర్వుల్లోకూడా ఈ పండగసీజన్‌లో ప్రభుత్వ అధికారులు అధిపతులు ఎలాంటి దుబారా వ్యయం చేయవద్దని సూచించింది.

## ఇపిఎఫ్ఒ పరిధిలోకి అదనంగా 21.04 లక్షల ఉద్యోగులు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** ఎంప్లాయిస్ ప్రావిడెంట్‌ఫండ్ ఆర్గనైజేషన్ జులై నెలలో 21.04 లక్షలమంది సభ్యులను అదనంగాచేర్చుకోగలిగింది. వార్షికప ద్ధతిలో చూస్తే 5.55శాతం వృద్ధిఉన్నట్లు తెలుస్తోంది. రోజురోజుకూ ఉపాధి అవకాశాలు పెరుగుతుండటంతో ఉద్యోగుల ప్రయోజనాలపట్ల అవగామణ కూడాపెరుగుతోంది. ఇపిఎఫ్ఒ విజయవంతమైన చైతన్య కార్యక్రమాలునిర్వహిస్తుండటంతో కార్మికులకు కూడా తమకు లభించే బెనిఫిట్స్‌పై అవగాహనపెరిగింది. కొత్త చందాదారులే 9.79 లక్షలమంది ఉన్నట్లు ప్రకటించింది. 18-25 ఏళ్లమధ్య గ్రూపులో 61.06శాతంగా ఉన్నారు. అంటే 5.98 లక్షలమందివరకూ ఉన్నట్లు అంచనా. వీరిలో ఎక్కువమంది మొదటిసారి ఉదోనయగంలోకి వచ్చినవారే కావడం గమనార్హం. 18-25 ఏళ్లమధ్య వయసు ఉన్నవారు జూన్‌నెలలో 9.13 లక్షలమందివరకూ ఉన్నారు. అంటే గత ఏడాదితోపోలిస్తే 4.09శాతం మందిపెరిగారు. సంఘటిత రంగంలో వర్క్‌ఫోర్స్‌లో ఎక్కువమంది మొదటిసారి ఉద్యోగం పొందినవారు అందునా యుక్తవయస్కులే ఎక్కువమంది ఉన్నారు. గతంలో ఇపిఎఫ్ఒనుంచి వైదొలిగిన 16.43 లక్షలమంది సభ్యులు మళ్లీ రీజాయిన్ అయ్యారు. ఈ సంఖ్యకూడా ఈ ఏడాది 12.12శాతంపెరిగింది. ఇపిఎఫ్ఒ పరిధిలో ఉన్న సంస్థల్లోనే వీరు మళ్లీచేరినట్లు తెలుస్తోంది. మహిళా చందాదారులు కూడా 2.80 లక్షలమందివరకూ ఉన్నారు. ఇక సగటు మహిళా ఉద్యోగులు ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చినవారు 4.42లక్షలమందివరకూ ఉన్నారు. రాష్ట్రాలపరంగాచూస్తే మహారాష్ట్ర 20.47శాతంమందితో ఎక్కువగా ఉంది. తర్వాత కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ, గుజరాత్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అదనంగా ఐదుశాతంగా ఇపిఎఫ్ఒ చందాదారులు పెరిగినట్లు తెలుస్తోంది. ఐదు కేంద్రపాలిత ప్రాంతాల్లో 60.85శాతంమందివరకూ పిఎఫ్ పొందేవారున్నారు.

## మూడో రోజూ ఈక్విటీల్లో నష్టాలే!



**ముంబయి, సెప్టెంబరు 23:** దేశీయ స్టాక్ సూచీలు మంగళవారం స్వల్పనష్టాల్లోముగిసాయి. వరుసగా మూడోరోజు కూడా ప్రతికూలంగానే సెన్సెక్స్ నిఫ్టీలు ట్రేడింగ్‌ముగించాయి. హెచ్‌వన్‌బి వీసాఫీజు పెంపు భారత్ అమెరికా వాణిజ్య చర్చల్లో అనిశ్చితి నెలకొనడం వంటివాటితో ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. నిఫ్టీ 25,200 మార్కు దిగువనే ముగిసింది.పిఎస్‌యు బ్యాంకులు, మెటల్స్, ఆటో స్టాక్స్ కొంతమేర పెరిగితే ఎఫ్ఎంసిజి, ఐటి షేర్లు ఒత్తిడికి లోనయ్యాయి. స్మాల్‌క్యాప్,మిడ్‌క్యాప్ సూచీలుకూడా వెనకబడ్డాయి. డాలరుతో రూపాయి మారకం కనిష్టానికి చేరింది. వాణిజ్యలోటు కలవరం కూడా పెరిగింది. భౌగోళిక ఉద్రిక్తతలు తోడుకావడంతో స్టాక్‌సూచీలపై ప్రభావం పడింది. ఫెడ్‌రేట్ కట్‌తో బంగారంధరలు పెంచింది. దేశీయంగా ఎనిమిది కీలక పరిశ్రమలు కొంత మద్దతునిచ్చాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 57.87 పాయింట్లు క్షీణించి 81,102.10 పాయింట్లవద్దట్రేడింగ్ నిలిపివేస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 32.85 పాయింట్లు క్షీణించి 25,169.50 వద్ద ట్రేడింగ్ ముగించింది. మూడు సెషన్లలోసెన్సెక్స్ 1.09శాతం క్షీణిస్తే నిఫ్టీ 0.99శాతం తగ్గింది. స్టాక్స్‌లో హిందూస్థాన్ యూనిలీవర్ 1.94శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 0.49శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.65శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.29శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.35శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో మొత్తం 1798 కంపెనీలు పెరిగితే 2356 కంపెనీలషేర్లు క్షీణించాయి. 166 కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. వచ్చేనెల 3 నాటికి ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ 1.60శాతంపెరిగి 1,14,023వద్ద ట్రేడ్ అయింది. బ్రెంట్‌ముడిచమురు నవంబరు నాటికి 30 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 66.87 డాలర్లుగా ట్రేడ్ అయింది.




## ఈ యేడాది భారత్ వృద్ధిరేటు 6.5%

### ఎస్అండ్‌పి గ్లోబల్ అంచనా..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ భారత్ జిడిపి వృద్ధి 6.5శాతంగా ఉంటుందని అంచనావేసింది. పటిష్టమైన డిమాండ్, పెట్టుబడుల వృద్ధి, పన్నులరంగంలో సంస్కరణలు వృద్ధిని 6.5శాతంగా కొనసాగిస్తాయని వెల్లడించింది. ఆసియా ఆర్థిక ముఖచిత్ర నివేదిక పసిఫిక్ నాలుగోత్రైమాసికం పేరిట విడుదలచేసిన నివేదికలో ఎస్అండ్‌పి గ్లోబల్ జిడిపి వృద్ధి 6.5శాతంవద్ద స్థిరంగా ఉంటుందని తేల్చింది. దేశీయంగా మంచి డిమాండ్ ఉందని, రుతుపవనాల సీజన్ సగటు కంటే ఎక్కువ వర్షపాతం జిఎస్టీలో మార్పులు, శ్లాబుల కుదింపుతో పాటు పెట్టుబడులు పెరుగుతుండటం కూడా శుభసూచిక అని తెలిపింది. భారత్ ద్రవ్యోల్బణం 2026 సంవత్సరంలో 3.2 శాతంగా ఉండవచ్చని అంచనావేసింది. ఆహారద్రవ్యోల్బణం కొంతమేర తగ్గుతుందని తెలిపింది. అలాగే ఆర్బీఐ మానిటరీ పాలసీలో కూడా 25 బేసిస్‌పాయింట్లు సర్దుబాటుచేయవచ్చని తెలిపింది. ఈనెల 29నుంచి అక్టోబరు ఒకటివరకూ మానిటరీ పాలసీ కమిటీ సమీక్షలు ఉంటాయి. రెపోరేటు 50 బేసిస్ పాయింట్లవరకూ ఉంటుందని రెపోరేటు5.5శాతంవరకూ ఉండవచ్చని అంచనా.జిడిపివృద్ధి 7.8శాతంగా జూన్‌త్రైమాసికంలో నమోదయింది. ఈ వృద్ధి మరింతగా పెరుగుతుందని, ఆదాయపు పన్నుకుదింపు, జిఎస్టీ సంస్కరణలతో వ1ద్ధిమరింతపెరిగే అవకాశం ఉందని అంచనావేసింది. భారత్ జిడిపి 330 లక్షలకోట్లవద్ద స్థిరపడుతుందని, అదే వినియోగం కూడా 202 లక్షలకోట్లరూపాయలవరకూ ఉంటుందని, గత ఏడాది 181 లక్షలకోట్ల నుంచి 12శాతంపెరుగుతుందని ఎస్అండ్‌పి గ్లోబల్ అంచనావేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# లలితాదేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి

## మహిళా భక్తులచే కోటి కుంకుమార్చన -బాలాలయంలో అమ్మవారికి భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం

విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

విశాఖపట్నం కురుపాం మార్కెట్ ప్రాంతంలో కొలువైయున్న 148 సంవత్సరాల చరిత్ర కలిగిన కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం అమ్మవారు లలితాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయంలో తెల్లవారు ఝామున మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యములు, వివిధ రకాల పండ్ల రసములతో కలిసి మొత్తం108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం 10వ పేజీలో

# పసిడి ధర
# పరుగో.. పరుగు..!

## రోజురోజుకీ పెరుగుతున్న ధర -మహిళలకు ఊహించని దెబ్బ.. - రికార్డ్ స్థాయిలో పెరిగిన బంగారం ధర



(విశాఖపట్నం- ప్రభాతవార్త)

దేశంలో బంగారం ధర మళ్లీ పరుగులు పెడుతోంది. మహిళలకు ఊహించని దెబ్బ కొట్టింది. తగ్గినట్లే తగ్గి ఒక్కసారిగా రికార్డు స్థాయిలో దూసుకు పోతోంది. తాజాగా ఢిల్లీలో మరో రూ.2 వేలకుపైగా పెరిగి రూ.1,18,900లకు చేరుకుంది. ముందు రోజు .1,16,000గా నమోదైన విషయం తెలిసిందే. అటు వెండి కూడా భారీగా పెరిగింది. ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడి దారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నమాట. గత కొన్ని రోజులుగా పసిడి ధరలు ఊగిసలాడుతున్నాయి. సోమవారంతో పోలిస్తే మంగళ వారం బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఎగబాకింది. తులం బంగారం ధర ఎంత పెరిగిందో తెలిస్తే మీరే షాక్‌కి గురుకావాల్సిందే. మార్కెట్లో కిలో వెండి రూ.1,39,600కు 10వ పేజీలో

# విశాఖ ఉక్కును కాపాడినందుకు
# కేంద్రానికి ధన్యవాదాలు




తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రి లోకేష్ -ప్రభుత్వ తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలిపిన వైసీపీ

# గంజాయి అక్రమ రవాణాకు ఉమ్మడి వ్యూహం



## ఏపీ, ఒడిశా పోలీసుల నిర్ణయం -విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రాంతీయ భద్రత, శాంతిభద్రతలను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా పోలీసు బలగాల మధ్య కీలక అంతర్-రాష్ట్ర సమన్వయ సమావేశం ఈ రోజు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విజయవంతంగా జరిగింది. ఈ సమావేశం విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి, ఆలోచన మేరకు జరిగింది, ఇందులో ఇరు రాష్ట్రాల సీనియర్ పోలీసు అధికారులు సరిహద్దు సమస్యలను పరిష్కరించడానికి, సహకార యంత్రాంగాలను బలోపేతం చేయడానికి సమావేశమయ్యారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సౌత్ వెస్టర్న్ రేంజ్, కోరాపుట్ డాక్టర్ కన్వర్ విశాల్ సింగ్,ఎస్పీ, రాయగడ స్వతి ఎస్.కుమార్, ఎస్పీ, కోరాపుట్ రోహిత్ వర్మ,ఎస్పీ, మల్కన్‌గిరి వినోద్ పాటిల్ హెచ్‌తో పాటు 10వ పేజీలో

# విశాఖలో భారీ రికవరీ మేళా

## గత ఆగస్టులో నమోదైన 105 కేసుల్లో 75 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు -103 మంది నేరస్తులు అరెస్ట్ -రూ.1,21,24,953లు చోరి సొత్తును స్వాధీనం -చాట్బాట్ / సీఈఆర్‌ల ద్వారా 380 సెల్ ఫోన్లను రికవరి -పలు ప్రాంతాల్లో 247 సీసీ కెమెరాల ఏర్పాటు -157 అవగాహన సమావేశాల నిర్వహణ -మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గత ఆగస్టు నెలలో నమోదైన డెకాయిటీ, దోపిడీ ఇళ్ల చోరీలు, స్నాచింగ్స్, వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ ఆగస్టు నెలలో నగరంలో మొత్తం 105 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 103 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ. కోటి 21 లక్షల 24 వేల 953లు విలువైన చోరి సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేదించిన 75 కేసుల్లో 3 కేసులు రోబరీ, ఒకటి పగటిపూట ఇంటి చోరీ, 10వ పేజీలో

# విశాఖలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్' స్థాపన

విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:

విశాఖ నగర పరిధి సాగర్ నగర్‌లో రూ.13.5 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక సూపర్ ఈసీబీసీ భవనాన్ని సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.5 కోట్లు ఇప్పటికే ఏపీఈపీడీసీఎల్ కు బ్యూరో అఫ్ ఎనర్జీ ఏఫిషియన్సీ నుంచి గ్రాంట్ రూపంలో లభించాయి. రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ మార్పు విధానంలో జాతీయ స్థాయిలో నిలిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఏపీపీసీసీ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించగా, భవిష్యత్ ఖర్చులను ఏపీ డిస్కాంలు, ఏపీజెన్కో, ఏపీ ట్రాన్స్కో సంయుక్తంగా భరించనున్నాయి సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ రాష్ట్రానికి క్లీన్ ఎనర్జీ హబ్‌గా మాత్రమే కాకుండా, ఇన్నోవేషన్, స్కిల్ డెవలప్మెంట్, స్టార్టప్‌లు మరియు పాలసీ సపోర్ట్ కు వేదికగా కూడా పనిచేయనుంది. ఇది ఒక రిజిస్టర్ సొసైటీగా ఏర్పాటై, విద్యుత్ రంగంలోని సంస్థలు, విద్యాసంస్థలు, థింక్ ట్యాంకులు, పరిశ్రమలు, స్టార్టప్‌లు కలిసి పనిచేసే వేదికగా మారనుంది. ఈ వేదిక ద్వారా పునరుత్పాదక శక్తి, నిల్వ సిస్టమ్స్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీలు, ఈవి ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్



# అందని ద్రాక్షగా 'ములగాడ రైతు బజార్' !




## ప్రభుత్వ ఆశయానికి తూట్లు..? -రైతులకు.. వినియోగదారులకు జరగని మేలు..? - శ్రీహరిపురంలో రైతుబజార్ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్

# వైభవంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు మంగళ వారం ముహూర్తమును అనుసరించి ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఉత్సవ కావిడితో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ముందుగా స్వామివారిని భక్తుల దర్శనార్థం విశేష అలంకరణ చేశారు. 23వ తేదీ మంగళవారం నుండి అక్టోబర్ 2 వరకు పది రోజులు పాటు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఉత్సవాల ఘనంగా జరుగుతాయి. ఉత్సవ కావిడితో గ్రామ తిరువీధి సేవ సాయంత్రం 10వ పేజీలో

# లలితాదేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి

9వ పేజీ తరువాయి ..

అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా లలితాదేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించారు. ఆలయ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవికి దాతలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు శ్రీయుతులు పూసర్ల సురేష్ కుమార్, సుగ్గశివ, కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. విశాఖ నగరం వన్ టౌన్ ప్రాంతంలో రోడ్డు విస్తరణలో భాగంగా దేవాలయానికి సంబంధించిన ముఖద్వారం, ధ్వజస్తంభం, నవగ్రహ మండపం పూర్తిగా కోల్పోయిన సందర్భంలో దేవాలయం పునర్నిర్మించవలసి ఉంటుందని, ఆ కారణంగా బాలాలయం క్రొత్తగా నిర్మించి అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు, భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం శరన్నవరాత్రుల్లో నిర్వహిస్తునట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ప్రత్యక్షంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలతో పాటు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు ముందుగా నమోదు చేసుకున్న భక్తుల పేరిట పూజాదికాలు నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు.

దేవాలయ మండపంలో ఆస్థాన పురోహితులు ఆర్‌బిబి కుమార్ శర్మ నేతృత్వంలో సుమారు 200 మంది మహిళలచే ఉదయం మరియు సాయంత్రం విడత వారీగా కోటి కుంకుమార్చన నిహిస్తున్నట్టు తెలిపారు. దేవాలయ మహిళా కమిటి సభ్యులు కుంకుమ పూజల నిర్వహణలో సేవలందించారని ఉత్సవ కమిటి చైర్మెన్ కంకటాల సతీష్ తెలిపారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన సంఘ కోశాధికారి శ్రీ దోమ వెంకట బాలాజీ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన వాసవి కనకదుర్గాదేవికి ప్రత్యేక కుంకుమ పూజలు, హెూమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కట్టమూరి ప్రసన్న బృందం వారిచే లలితాదేవి పారాయణం కడు రమ్యంగా నిర్వహించారు. బుధవారం కన్యకాపరమేశ్వరి అమ్మవారికి కాశి అన్నపూర్ణాదేవి రూపంలో అలంకరణ జేస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

# విశాఖ ఉక్కును కాపాడినందుకు..

విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్బాణాలతో వాడివేడిగా సాగుతున్న శాసనమండలి సమావేశాల్లో మంగళ వారం సంచలన పరిణామం చోటుచేసుకుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడినందుకు ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి కుమార స్వామిని అభినందించడంతో పాటు కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని సభ్యులను కోరారు. అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వేగంగా అడుగులు పడుతున్నాయంటూ వైసీపీ సభ్యులు స్పష్టం చేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, ఈ అంశంపై వందసార్లు చెప్పామని, అయినా వైసీపీ సభ్యులకు క్లారిటీ లేదని నిలదీశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని వారే చెప్పి.. మళ్లీ సభను వారే తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రొడక్షన్ కెపాసిటీని దాదాపు 80శాతానికి తీసుకువచ్చాం. ఐదేళ్లలో వైసీపీ చేసిందేమీ లేదు. వైసీపీ హయాంలో ఉత్పత్తి సామర్థ్యం 48శాతానికి పడిపో యింది. 25వేల కోట్ల అప్పులు తేలాయి. మీరా మాట్లాడేది? సొంత కేసుల గురించి మేం ఢిల్లీ వెళ్లలేదు. కేంద్రాన్ని భయపెట్టాలని, మద్దతు ఉపసంహరించాలని అడుగుతున్నారు. దేశ ప్రయోజనాల కోసం మేం ఎన్డీయేకు బేషరతుగా మద్దతు ఇస్తున్నాం. కేంద్రంతో గొడవ పెట్టుకోం, మేం చర్చిస్తాం, మాట్లాడతాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. తాను ప్రవేశపెట్టిన తీర్మానానికి వైసీపీ సభ్యులు ఆమోదం తెలుపుతున్నారా, లేదా వ్యతిరేకిస్తున్నారా అని మంత్రి సూటిగా ప్రశ్నించారు.

## ప్రభుత్వ తీర్మానానికి మద్దతు తెలిపిన వైసీపీ

మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన తీర్మానానికి వైసీపీ మద్దతు తెలిపింది. మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఎవరు ఏ ప్రయత్నం చేసినా వైసీపీ సహకరిస్తుంది. సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు.

## వైసీపీ తీర్మానంపై పెదవి విరుపు!

మండలిలో వైసీపీ పక్షనేత బొత్స సత్యనారాయణ ప్రవేశపెట్టిన తీర్మానం అసందర్భంగా ఉందని, ఇప్పటికే మంత్రి తాము ఏం చేస్తున్నామో స్పష్టంగా చెప్పారని అధికారపక్ష సభ్యులు అభిప్రాయపడ్డారు. మంత్రి లోకేష్ కలుగజేసుకుని.. అసలు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదనే లేదు, ఇక ఉపసంహరణ ఎక్కడ? స్టీల్ ప్లాంట్ ను ఇప్పటికే రివైవ్ చేశాం. వైసీపీ తీసుకువచ్చిన తీర్మానం అసందర్భంగా ఉంది. ఆరు నెలల ముందు అయితే తీర్మానం రిలవెంట్‌గా ఉండేది. ఆరు నెలల ముందు డ్రాఫ్ట్ చేసిన కాపీని ఇప్పుడు తీసుకువచ్చారు. ఇది ఇప్పటికే మేం చేసేశామన్నారు. దీనిపై బొత్స స్పందిస్తూ.. తమ తీర్మానాన్ని కూడా ఆమోదించాలని, లేదంటే డివిజన్ కోరాలన్నారు. దీనిపై మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ పై మంత్రి తాము ఏం చేస్తున్నామో ఇప్పటికే స్పష్టంగా చెప్పారని, వైసీపీ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటారా లేదా అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

## నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా...

పరిశ్రమలకు విలువైన భూములు ధారాదత్తం చేస్తున్నారంటూ మండలిలో వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ చేసిన దుష్ప్రచారాన్ని మంత్రి లోకేషే సమర్థంగా తిప్పికొట్టారు. విశాఖలో ఉర్సా కంపెనీకి రూపాయికే ఎకరం భూమి కట్టబెట్టారని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. టీసీఎస్, కాగ్నిజెంట్ పరిశ్రమల ఏర్పాటుద్వారా ఒక్కో కంపెనీ 25వేల ఉద్యోగాలు కల్పిస్తుంది. రూ.15వేల కోట్ల ఎకనామిక్ యాక్టివిటీని క్రియేట్ అవుతుంది. ఈ రెండు కంపెనీలకు మాత్రమే రూపాయికు భూములు ఇచ్చాం. ఇక ఏ కంపెనీకి ఇవ్వలేదు. ఈ రెండు కంపెనీలకు భూములు ఇవ్వొచ్చా, ఇవ్వకూడదా బొత్స సత్యనారాయణ క్లారిటీ ఇవ్వాలన్నారు. తాము అధికారంలోకి వస్తే కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు కేటాయించిన భూములను రద్దు చేస్తామంటూ వైసీపీ బెదిరిస్తోందని, ఈ విషయాన్ని టీసీఎస్ అడుగుతోందని మంత్రి లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బొత్స క్లారిటీ ఇవ్వాలన్నారు.

# పసిడి ధర పరుగో.. పరుగు..!

9వ పేజీ తరువాయి ..

చేరుకుంది. ఓవైపు డాలరుతో రూపాయి విలువ కనిష్ఠ స్థాయికి పడిపోవడం, హెచ్-1బీ వీసా రుసుము పెంపు నేపథ్యంలో బంగారం ధర సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది.

## ఒక్కరోజే రెండు సార్లు పెరుగుదల

మంగళవారం ఉదయం గరిష్ఠంగా రూ.1,260 పెరిగిన గోల్డ్ రేటు.. సాయంత్రానికి రూ. 2,620లకు చేరింది. దీంతో పసిడి ప్రియులు ఒక్కసారిగా షాక్ నుంచి తెరుకోలేక పోతున్నారు. దేశంలోని విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్‌లతో పాటు ప్రధాన నగరాల్లో కూడా గోల్డ్ రేటు అమాంతం పెరిగిపోయింది. వెండి కూడా బంగారం బాటలోనే పయనించింది.

## పెరుగుదలకు కారణాలెన్నో?

బంగారం ధరలు పెరగడానికి కారణాలు అధికంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం లేదా ఆర్థిక మార్కెట్ల గురించి ప్రజలకు అనిశ్చితి ఉన్నప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి. ఆర్థిక లేదా భౌగోళిక రాజకీయ సంక్షోభ సమయాల్లో బంగారాన్ని సురక్షితమైన స్వర్గధామంగా చూస్తారు. ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ తగ్గింపుకు వ్యతిరేకంగా బంగారాన్ని ఒక హెడ్జ్‌గా భావిస్తారు. కరెన్సీ హెచ్చుతగ్గులకు లోనవుతుంద కానీ బంగారం ధర చాలా కాలం పాటు స్థిరంగా ఉంటుంది. కరెన్సీ విలువ తగ్గుతుందని పెట్టుబడిదారులు భయపడినప్పుడు బంగారాన్ని కొనుగోలు చేస్తారు. డాలర్ బలహీనపడినప్పుడు, బంగారం బలపడుతుందని నిపుణులు వివరిస్తున్నారు. కేంద్ర బ్యాంకులు ద్రవ్యలోటును ఎదుర్కొంటున్నప్పుడు, పెట్టుబడిదారులు తమ సంపదను కాపాడుకోవడానికి బంగారం వంటి స్పష్టమైన ఆస్తులను కొనుగోలు చేస్తారు. వడ్డీ రేట్లు తగ్గినప్పుడు, ఇతర పెట్టుబడులతో పోలిస్తే బంగారాన్ని నిల్వ చేసుకోవడానికి అవకాశ వ్యయం తక్కువగా ఉంటుందని తెలుస్తోంది.

# వైభవంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి ..

9వ పేజీ తరువాయి ..

నిర్వహించారు. ఆలయంలో విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకీలో అదిష్ఠింప చేసి మృత్స్యగ్రహణ (పుట్టమన్ను) సేవతో గ్రామ తిరువీధి సేవ రాత్రి అశ్వ వాహనంపై ఉభయ నాంచారులతో కూడిన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ అనంతరం నిత్య సేవాకాలములు ప్రసాద నివేదనలు, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ గోష్టి తాత్కాలిక యాగశాలలో విశేష హెూమాలు చతుస్థాన అర్చనలతో మొదటి రోజు కార్యక్రమాలు పూర్తి చేశారు.

# విశాఖలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్' స్థాపన

9వ పేజీ తరువాయి ..

హైడ్రోజన్ పైలట్లు, గ్రిడ్ ఆపరేషన్స్‌లో కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ వినియోగం వంటి ముఖ్య లక్ష్యాలతో కార్యకలాపాలు సాగిస్తూ పరిశోధనలకు, నైపుణ్యాభివృద్ధికి కేంద్రంగా నిలవనుంది. అదేవిధంగా ఇంజనీర్లు, టెక్నీషియన్లకు సర్టిఫికేట్ కోర్సులలో శిక్షణ కల్పించేందుకు అకడెమిక్ సంస్థలతో కలిసి షార్ట్ టర్మ్ కోర్సులను, విద్యార్థులు, పరిశోధకులకు ఇంటర్న్షిప్స్, ఫెలోషిప్స్, ఫ్యాకల్టీ అభివృద్ధి ప్రోగ్రామ్‌ల ద్వారా శిక్షణ అందించనుంది. ఇన్క్యుబేషన్ బే ద్వారా సౌకర్యాలను కల్పిస్తూ పరిశ్రమ నిపుణులకు మెంటార్‌షిప్, ఇన్వెస్టర్లతో కనెక్టివిటీ ఏర్పాటు చేయడమే కాకుండా స్టార్టప్ లకు నిధుల సేకరణకు మద్దతుగా నిలవనుంది.

సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ సొసైటీ జనరల్ బాడీలో ఛైర్మన్ గా ఎనర్జీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వైస్ ఛైర్మన్‌గా ఏపీఈపీడీసీఎల్ సీఎండీ, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో సీఎండీ/ఎండీలు, నెడ్ క్యాప్ ఎండీ, అకాడెమిక్ సంస్థల ప్రతినిధులు (ఐఐఎం - విశాఖపట్నం, ఆంధ్రా యూనివర్సిటీ, డిఎస్ ఎన్‌ఎల్‌యూ- ఐఐపీ), థింక్ ట్యాంకులు, ఎగ్జిక్యూటివ్ బాడీలో ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీట్రాన్స్కో సీఎండీలు, ఏపీఈపీడీసీఎల్ హెచ్‌ఆర్ డి డైరెక్టర్ సభ్యులుగా వ్యవహరించనున్నారు. సాగర్ నగర్‌లోని ఈ సూపర్ ఈసీబీసీ భవనం ఆధునిక ఇన్నోవాషన్ ల్యాబ్, ఆర్ అండ్ డి వర్క్‌స్పేస్, ట్రైనింగ్ క్లాసురూమ్స్, సెమినార్ హాల్స్, స్టార్టప్ ఇన్క్యుబేషన్ బే, డిజిటల్ ట్విన్ అండ్ స్మార్ట్ గ్రిడ్ సిములేషన్ సెటప్ వంటి సౌకర్యాలతో సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ సొసైటీ స్థాపనతో, విశాఖపట్నం దేశవ్యాప్తంగా "క్లీన్ ఎనర్జీ ఇన్నోవాషన్ హబ్ " గా గుర్తింపు పొందనుంది.

# అందని ద్రాక్షగా 'ములగాడ రైతు బజార్' !

గాజువాక,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త

విసిరి పారేసినట్లు ఊరుకి చివరలో ఉన్న ములగాడ "రైతు బజార్" వినియోగదారులకు అందని ద్రాక్ష గా ఉంది. వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు దారులకు అందించి తద్వారా దళారీ వ్యవస్థను నిర్మూలించి రైతుకు లాభం కల్పించాలననే ప్రభుత్వ ఆశయం..."కల"గానే మిగిలిపోతుంది. రైతుకు కొనుగోలు దారుడుకు మేలు కోసం గత కొన్నేళ్లు క్రితం టీడీపీ ప్రభుత్వం రైతు బజార్ వ్యవస్థను తీసుకొచ్చింది. అయితే అధికారులకు ముందు చూపు లేక లక్ష్యానికి దూరమైంది. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 59వ వార్డ్ ములగాడ మండల కార్యాలయం ఆవరణలో సుమారు 40 స్టాల్స్ లో రైతులు కాయగూరలు,ఆకు కూరలు, పండ్లు ఇలా కాలనుగుణంగా పండించే పంటలను తీసుకొచ్చి ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు రైతులు నేరుగా వినియోగదారులకు ప్రతిరోజూ అమ్మకాలు చేస్తుంటారు.

## కొనుగోలు లేక అమ్ముకోలేక......ఆర్థిక భారంతో సతమతం...

అరుకు,పాడేరు,నర్సీపట్నం,పెందుర్తి,నరవ,ఆనందపురం, తగరపువలస,వెళ్ళంకి,సబ్బవరం,ఇలా అనేక గ్రామాలనుంచి రైతులు తీసుకొచ్చిన వ్యసాయ ఉత్పత్తులను రైతు బజార్ లో అమ్మకాలు చేస్తుంటారు. అయితే వినియోగదారులకు రైతు బజారు దూరంగా ఉండడంతో కొనుగోలు దారుల తాకిడి లేక,ఆశించినంత అమ్మకాలు లేక రైతులు భారీగా నష్టపోతున్నారు. రవాణా భారంతో...తీసుకొచ్చిన సరుకులు తిరిగి తీసుకెళ్లలేక ఎక్కడివి అక్కడే వదిలేసే పరిస్థితి. వాటికి రక్షణ లేక దొంగలు పాలయ్యే దుస్థితి. దింతో రైతులు భారీ గా నష్ట పోతూ ఆర్థిక భారాన్ని మోస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. కొన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులు టమాటా,కొన్ని రకాల వంకాయలు,బెండకాయలు,దొండకాయలు, క్యారెట్,ఆకు కూరలు ఎప్పటికప్పుడు అమ్మాలని లేకపోతే అవి పూర్తిగా పాడై పోవడమే కాకుండా,బరువు కూడా తగ్గి నష్టపోవడం జరుగుతుందని రైతులు కన్నీరుకార్చుతున్నారు.

## రైతులకు...వినియోగదారులకు జరగని మేలు...?

పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న 45,58,59,60,61,62,63 వార్డులలో సుమారు 1లక్ష 50వేలుకు పైగా ఉన్న జనాభా కు ఏకైక రైతు బజారు ఇదొక్కటే. 59వ వార్డుకు తప్ప మిగిలిన ప్రజలకు 2నుంచి 4కిలోమీటర్లు దూరంగా ఉండడంతో ఇక్కడకి వచ్చి కొనుగోలు చెయ్యాలంటే ప్రయాణ భారంతో పాటు సమయం వృధా అవుతుంది దింతో కాయగూరలు కొనాలంటే దగ్గరలో ఉన్న మార్కెట్టే దిక్కు. అధిక ధరలు ఇచ్చి కొనుక్కోవడం తప్ప మరొక మార్గం లేదు. దింతో " రైతు బజార్" కు కొనుగోలుదారులు తాకిడి తక్కువై రైతులు,కొనుగోలుదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

## కొనుగోలు దారులకు మేలు జరగాలంటే......

కొనుగోలు దారులకు,రైతులకు మేలు జరగాలంటే ములగాడ లో రైతు బజార్ శ్రీహరిపురం గుల్లల పాలెం మహాత్మా గాంధీ మార్కెట్ సముదాయంలో ఏర్పాటు చేస్తే రైతు బజార్ ప్రయోజనాలు అందుతాయని స్థానికులు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు. అన్నీవార్డుల ప్రజలకు అందుబాటులో ఉంటాదని, రైతు బజార్ కు కొనుగోలు దారుల తాకిడి ఎక్కువై అమ్మకాలు పెరిగి రైతుకు,కొనుగోలు దారులకు మేలుజరుగుతుందని, అలాగే తాజా కాయ గూరలు,సరసమైన ధరలకు అందుబాటులోకి రావడం వలన స్థానికులు కృషి అవుతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రైతు బజార్ ను శ్రీహరి పురం గుల్లల పాలెం మార్కెట్ కు తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అయితే రైతు బజార్ అక్కడే కొనసాగిస్తారో....లేదా శ్రీహరిపురానికి తరలిస్తారో....దీనిపై ఎమ్మెల్యే గణబాబు, ఎస్టేట్ అధికారులు ఎ లా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# గంజాయి అక్రమ రవాణాకు ఉమ్మడి వ్యూహం

9వ పేజీ తరువాయి ..

ఒడిశాలోని వివిధ సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్స్ (ఎస్‌డిపిఓలు) చురుగ్గా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి, అల్లూరి సీతారామ రాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్, పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మాధవ్ రెడ్డి వారి వారి ఎస్‌డిపిఓలు ప్రాతినిధ్యం వహించారు.

## విశాఖపట్నం రేంజ్ పోలీసులు సమర్పించిన ముఖ్యమైన సమాచారం మరియు సాధించిన విజయాలు

విశాఖపట్నం రేంజ్ పోలీసులు సమగ్రమైన ప్రజెంటేషన్ ద్వారా వారి చురుకైన చర్యలు మరియు ముఖ్యమైన విజయాలను వివరించారు. ఈ సమాచారం గంజాయి సమస్య మరియు ఇతర సరిహద్దు నేరాలను ఎదుర్కోవడానికి అమలు చేస్తున్న ప్రభావవంతమైన వ్యూహాలను హైలైట్ చేసింది:

## పంట ధ్వంసం...

గంజాయి సాగులో గణనీయమైన తగ్గింపు నమోదైంది. ఏఎస్ఆర్ జిల్లాలో గంజాయి పంట ధ్వంసం 2021-22లో 7,515 ఎకరాల నుండి 2024-25లో 93 ఎకరాలకు తగ్గింది. ఇది పోలీసు మరియు అంతర్-విభాగాల ప్రయత్నాల ప్రభావాన్ని చూపుతుంది.

## ప్రత్యామ్నాయ జీవనోపాధి..

రైతులను అక్రమ సాగు నుండి దూరం చేయడానికి, పోలీసులు 10,817.25 ఎకరాల్లో 22 రకాలకు చెందిన 4.68 మిలియన్ మొక్కలను పంపిణీ చేశారు. అలాగే 10,308 గ్రామాల్లోని 35,618 మంది రైతులకు 32,760 క్వింటాళ్ల రాజ్‌మా విత్తనాలను అందించారు. ఈ సంవత్సరం 35,000 ఎకరాల్లో 30,000 మంది రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఈ కార్యక్రమాన్ని విస్తరించడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి.

## కేసుల గణాంకాలు..

గత మూడు సంవత్సరాల (2023, 2024, 2025) తులనాత్మక విశ్లేషణను పంచుకున్నారు, ఇది శాంతిభద్రతల చర్యల వివరాలను వెల్లడించింది. 2023 : 553 కేసులు నమోదయ్యాయి, 32,261 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, 1,764 మంది నిందితులను అరెస్టు చేశారు, 393 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 2024: పోలీసులు 652 కేసులు నమోదు చేసి, 35,062 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, 1,941 మంది నిందితులను అరెస్టు చేసి, 483 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 2025: ఇప్పటివరకు, 377 కేసులు నమోదయ్యాయి. దీని ఫలితంగా 22,207 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, 1,038 మంది నిందితులను అరెస్టు చేసి, 244 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

## పోలీసు చర్యలు, ఆర్థిక విచారణ

పోలీసులు 51 మంది వ్యక్తులపై పీడీ చట్టం, 80 మందిపై పిఐటి ఎన్‌డిపిఎస్ చట్టాన్ని ప్రయోగించారు. 13 మంది నిందితులకు చెందిన రూ.10,04,89,621లు విలువైన ఆస్తులపై ఆర్థిక విచారణ కూడా నిర్వహించారు. 1,119 కంటే ఎక్కువ ఎన్‌డిపిఎస్ షీట్లు తెరవబడ్డాయి.

## "సంకల్పం" అవగాహన కార్యక్రమం

"సంకల్పం" అనే విస్తృత సమాజ కార్యక్రమం అపారంగా విజయవంతమైంది. ఈ కార్యక్రమం 15,992 కార్యక్రమాలను నిర్వహించి, 11,896 గ్రామాలు, పట్టణాల్లో 9,19,199 మంది ప్రజలకు చేరువైంది. ఇది 3,912 కళాశాలలు, పాఠశాలల్లో 3,04,619 మంది విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసింది. 94,330 పోస్టర్లు/పత్రాలను పంపిణీ చేసింది.

## సహకార చర్చలు, భవిష్యత్ ప్రణాళిక

ఈ సమాచారం ఆధారంగా, ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య సమర్థవంతమైన సమన్వయం, సహకారాన్ని బలోపేతం చేయడానికి చర్చలు జరిగాయి. చర్చించిన కీలక సమస్యలు:

## మెరుగైన సమన్వయం, సహకారం

నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సరిహద్దు అధికారుల మధ్య మెరుగైన కమ్యూనికేషన్, నిరాటంకమైన సహకారాన్ని ప్రోత్సహించడానికి ఇరుపక్షాలు కట్టుబడి ఉన్నాయి.

## పరారీలో ఉన్న నిందితుల పట్టుకోవడానికి..

సరిహద్దు రాష్ట్రంలో ఆశ్రయం పొందిన పరారీలో ఉన్న నిందితులు నాన్-బెయిలబుల్ వారెంట్స్ (ఎన్‌బిడబ్ల్యులు) ఉన్నవారిని పట్టుకోవడానికి ప్రయత్నాలను ముమ్మరం చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు.

## ఆర్థిక విచారణలు

నేరాల కోసం నిధులు సమకూర్చే వ్యవస్థలను అడ్డుకోవడానికి నిందితుల ఆస్తులను గుర్తించి, ఆర్థిక విచారణలు నిర్వహించడం, ప్రాముఖ్యతను ఈ సమావేశం హైలైట్ చేసింది.

## చెక్ పోస్టుల పునర్వ్యవస్థీకరణ

అక్రమ కార్యకలాపాలు, రాకపోకలను అడ్డుకోవడంలో వాటిని మరింత ప్రభావవంతంగా మార్చడానికి చెక్ పోస్టులను పునర్వ్యవస్థీకరించాలని అధికారులు అంగీకరించారు.

## అవగాహన కార్యక్రమాలు

సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలకు నేరాల నివారణపై అవగాహన కల్పించడానికి, వారి సహకారాన్ని పొందడానికి ఉమ్మడి అవగాహన కార్యక్రమాల ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

## అక్రమ పశువుల రవాణా, ఆస్తి నేరాలు

అంతర్-రాష్ట్ర ముఠాలు పాల్పడుతున్న అక్రమ పశువుల రవాణా, పెరుగుతున్న ఆస్తి నేరాల సమస్యలను కూడా ఈ సమావేశం ప్రస్తావించింది.

## కోటియా గ్రామాల సమస్య..

ఈ ప్రాంతంలో శాంతి, సామరస్యం ఉండేలా కోటియా గ్రామాలకు సంబంధించిన సమస్యలను మరింత సున్నితంగా, మెరుగ్గా పరిష్కరించడానికి చర్చలో గణనీయమైన భాగం కేటాయించారు.

## తీవ్రవాదం..

తీవ్రవాద కార్యకలాపాలను ఎదుర్కోవడానికి ఇంటెలిజెన్స్ పంచుకోవడం మరియు ఉమ్మడి కార్యకలాపాలను నిర్వహించడంపై కూడా చర్చించి, తీర్మానం చేశారు.

## నాటు సారా సమస్య..

ప్రజల ఆరోగ్యానికి, శాంతిభద్రతలకు తీవ్రమైన ముప్పు కలిగించే అక్రమ సారా తయారీ మరియు అమ్మకాల సమస్యను అధికారులు పరిష్కరించారు.ఒక చారిత్రాత్మక నిర్ణయంలో, ఈ కీలక సమస్యలపై నిరంతర కొనసాగింపు, నిరంతర దృష్టిని నిర్ధారించడానికి ఇటువంటి సమన్వయ సమావేశాలను రెండు నెలలకు ఒకసారి నిర్వహించాలని ఏకగ్రీవంగా అంగీకరించారు. ఈ చురుకైన చర్య పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడానికి మరియు కొత్త వ్యూహాలను వేగంగా అమలు చేయడానికి వీలు కల్పిస్తుంది.

ఈ సమావేశం ఎంతో సానుకూల వాతావరణంలో ముగిసింది, ఇరు రాష్ట్రాల అధికారులు విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి చొరవ మరియు దూరదృష్టిని ప్రశంసించారు. ఈ సమా వేశం ఆంధ్రప్రదేశ్, ఒడిశా పోలీసు బలగాలు తమ సరిహద్దులను సురక్షితం చేయడానికి, తమ పౌరుల భద్రత, శ్రేయస్సును నిర్ధారించడానికి ఒకే, సమగ్ర యూనిట్‌గా కలిసి పనిచేయాలనే బలమైన సంకల్పానికి నిదర్శనం. ఈ ఉమ్మడి నిబద్ధత, సహకార స్ఫూర్తి ఈ ప్రాంతంలో సమర్థవంతమైన శాంతిభద్రతల అమలుకు ఒక కొత్త శకానికి నాంది పలికింది.

# విశాఖలో భారీ రికవరీ మేళా

9వ పేజీ తరువాయి ..

4 రాత్రి ఇళ్ల చోరీలు, 18 మోటార్ సైకిల్ దొంగతనాలు, 4 స్నాచింగ్ కేసులు, ఒక సైకిల్ దొంగతనం, 4 వైరు దొంగతనాలు, 40 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా జులై నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 247 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 157 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు. అలాగే చాట్బాట్/ సీఈఆర్‌ల ద్వారా దొంగిలించబడిన కోల్పోయిన మొబైల్స్‌ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.57 లక్షలు విలువజేసే 380 సెల్ ఫోన్లను రికవరి చేశామమని రికవరి రూ.10.74 కోట్లు విలువజేసే 7164 మొబైల్ ఫోన్లను రికవరి చేసినట్టు తెలిపారు.


## CLASSIFIEDS

## CHANGE OF NAME

★ I, VEMPATI SREE DEEPTHI W/O VISHNUBHOTLA SRAVAN KUMAR, previously called VISHNUBHOTLA SREE DEEPTHI R/O 7-5-112/2, PANDURANGAPURAM,BEACH ROAD, VIZAG now changed my name from VISHNUBHOTLA SREE DEEPTHI to VEMPATI SREE DEEPTHI. Henceforth I will be called as VEMPATI SREE DEEPTHI for all purposes.
(Ro.No.23875)

★ I, JEAN THOMAS W/O KENNETH JOSEPH THOMAS previously called THOMAS MARGARET SHIRLEY JEAN R/O 23-28-4, LAXMI VIHAR APTS., SOLIDERPETA, VIZAG now changed my name from THOMAS MARGARET SHIRLEY JEAN to JEAN THOMAS. Henceforth I will be called as JEAN THOMAS for all purposes.
(Ro.No. 23880)

★ I, VASIREDDY SARASWATHI W/O VASIREDDY NAGABHUSHAN previously called VASIREDDI SARASWATHI R/O 30-59-7, GAVARA STREET, KANITHI RH COLONY, GAJUWAKA, VIZAG now changed my name from VASIREDDI SARASWATHI to VASIREDDY SARASWATHI. Henceforth I will be called as VASIREDDY SARASWATHI for all purposes.
(Ro.No. 23881)

★ I, VASIREDDY NAGABHUSHAN S/O VASIREDDY TRINADHA RAO previously called VASIREDDI NAGBHUSHAN R/O 30-59-7, GAVARA STREET, KANITHI RH COLONY, GAJUWAKA, VIZAG now changed my name from VASIREDDI NAGBHUSHAN to VASIREDDY NAGABHUSHAN . Henceforth I will be called as VASIREDDY NAGABHUSHAN for all purposes.
(Ro.No.23882)

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2)
ఎక్సోటికా, హేమూ'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1. బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007.

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. బి. శ్రీనివాసరావు (ఛీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80966 61316, ఇ-మెయిల్ ఐడి: sbi.18241@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 93984 85746.

**ఇ-వేలం అమ్మకము ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము).

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి / ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : శ్రీ. విజయ్ ప్రసాద్ గొన్నాబత్తుల, తండ్రి: నాగేశ్వరరావు గొన్నాబత్తుల, ఫ్లాట్ నెం.202, డి.నెం.3-1-3/5, శ్రీనిధి ఎమరాల్డ్స్, సానివాడ, గొల్లవానిపాలెం, అగనంపూడి, విశాఖపట్నం. హామీదారు : శ్రీ. బుడిరెడ్డి అప్పారావు, తండ్రి: బి అప్పలస్వామి, 5-126, దిబ్బపాలెం, పోర్రమాంబ గుడి దగ్గర, అగనంపూడి, ఆర్‌హెచ్‌సి-3, పెదమడక, విశాఖపట్నం-530046.

డిమాండ్ నోటీసు తేది: 05.02.2025. బకాయి మొత్తం: తేది.05.02.2025 నాటికి రూ.29,76,523/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును).

**షెడ్యూలు ఆస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి జిల్లా రిజిస్ట్రేషన్, లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి, గాజువాక మండలం, అగనంపూడి గ్రామం, సర్వే నెం.31/10, ప్లాట్ నెం.772, జివియంసి ఆమోదించిన బి.పి.నెం. 11472/2010/ACP-V/GI, శ్రీ విజయ లక్ష్మీ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, మొత్తం 723.31 చ॥గ॥ / 604.781 చ॥మీ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 36 చ॥గ॥ లేదా 30.100 చ॥మీ॥ వాటాతో "శ్రీ నిధి ఎమరాల్డ్స్" మొదటి అంతస్తులో ప్లింత్ ఏరియా 1,053 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.202. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: కె. మూర్తి ప్రకాష్ యొక్క ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: గల్లా రామునాయుడు యొక్క ఆస్తి, ఉత్తరం: ఇతరుల యొక్క స్థలం. కొలతలు: తూర్పు: 116.5 అ॥ లేదా 35.50 మీ॥, దక్షిణం: 55.0 అ॥ లేదా 16.76 మీ॥, పడమర: 115.0 అ॥ లేదా 35.05 మీ॥, ఉత్తరం: 57.5 అ॥ లేదా 17.52 మీ॥, శ్రీనిధి ఎమరాల్డ్స్‌లోని ఫ్లాట్ నెం. 202 కు హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: ఉమ్మడి వరండా మరియు లిఫ్ట్, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా మరియు మెట్లు.

రిజర్వు ధర : రూ. 24,26,000/- | ధరావత్తు : రూ.2,42,600/- | బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం తేది : 28-10-2025, సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 24-09-2025 నుండి తేది 27-10-2025 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :**

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టవరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు పిఎస్‌బి అలయన్స్ నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క 'వాలెట్'లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 23.09.2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2)
ఎక్సోటికా, హేమూ'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1. బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007.

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. బి. శ్రీనివాసరావు (ఛీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80966 61316, ఇ-మెయిల్ ఐడి: sbi.18241@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 93984 85746.

**ఇ-వేలం అమ్మకము ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము).

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి / ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు : 1) శ్రీ కింతాడ గోవిందరావు, తండ్రి: కింతాడ తవుడు, ఎఫ్.నెం. 116, నార్త్ బ్లాక్, ఉడా అపార్ట్‌మెంట్స్, రాజీవ్‌నగర్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం-530046. మరొక చిరునామా : శ్రీ కింతాడ గోవింద రావు, తండ్రి: కింతాడ తవుడు, ఫ్లాట్ నెం. LIG-1-515, ఐదవ అంతస్తు, డి.నెం.31-32-21/171, కూర్మన్నపాలెం, గాజువాక, జివియంసి, విశాఖపట్నం- 530046. 2) శ్రీమతి నవలపురపు సువర్ణ, భర్త: కింతాడ గోవిందరావు, ఎఫ్.నెం. 116, నార్త్ బ్లాక్, ఉడా అపార్ట్‌మెంట్స్, రాజీవ్‌నగర్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం-530046. మరొక చిరునామా : శ్రీమతి నవలపురపు సువర్ణ, భర్త: కింతాడ గోవిందరావు, ఫ్లాట్ నెం. LIG-1-515, ఐదవ అంతస్తు, డి.నెం. 31-32-21/171, కూర్మన్నపాలెం, గాజువాక, జివియంసి, విశాఖపట్నం -530046

డిమాండ్ నోటీసు తేది: 26.12.2024. బకాయి మొత్తం: తేది 26.12.2024 నాటికి రూ.12,80,038/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును).

**షెడ్యూలు ఆస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా మరియు గాజువాక రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా పరిధి, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం, ఫ్లాట్ నెంబర్ LIG-1-515, 5వ అంతస్తు, డి.నెం. 31-32-21/171, మున్సిపల్ పాత అసెస్‌మెంట్ నెం. 520100 1088213310, కొత్త అసెస్‌మెంట్ నెం. 1086349544, ఎలక్ట్రికల్ కరెంట్ మీటర్ నెం. 1635, మొత్తం 72.42 చ॥గ॥ లేదా 60.55 చ॥మీ॥లో ఉమ్మడి అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 14.75 చ॥గ॥ల వాటాతో 651.85 చ॥అ॥ల నిర్మాణపు ఏరియా కలిగిన ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా మరియు ఫ్లాట్ నెం. LIG-518, దక్షిణం: కామన్ ఓపెన్ టాట్-లాట్ స్పేస్, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: ఉమ్మడి మెట్లు.

రిజర్వు ధర : రూ. 16,92,000/- | ధరావత్తు : రూ.1,69,200/- | బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం తేది : 28-10-2025, సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 24-09-2025 నుండి తేది 27-10-2025 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :**

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టవరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు పిఎస్‌బి అలయన్స్ నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క 'వాలెట్'లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 23.09.2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

మాధవధార, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సీతాన గార్డెన్స్ లో వెలసిన కనకమహాలక్ష్మి, గాయత్రీ దేవి, దుర్గాదేవి ఆలయం లో శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా రెండోవ రోజు అమ్మవారిని గాయత్రి దేవి అలంకరణలో అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద ఎత్తున మహిళలు సామూహిక కుంకు మార్చనలో పాల్గొన్నారు. భక్తులకు కావాల్సిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కీర్తి తెలిపారు. ఈనెల 30వ తారీఖున భారీ అన్నదానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

గాజువాక,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త



శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు 76వ వార్డులో ఘనంగా నిర్వహించారు. శ్రీ గణేష్ దుర్గా యూత్ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా నిర్వహిస్తున్నారు. ఈ పూజా కార్య క్రమాలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక బీజేపీ నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఈ ప్రాంతంలో యువకులు, మహిళలు ముందుకు వచ్చి ఆధ్యాత్మిక సేవ చేయడం అభినందనీయం అని అన్నారు. కార్య క్రమంలో కమిటీ సబుల్యులు మహిళలు యువకులు తది తరులు పాల్గొన్నారు.

## బాడీ బిల్డర్ ఉప్ప హరికృష్ణకు అభినందనల వెల్లువ



గాజువాక,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త

బాడీ బిల్డింగ్ క్రీడా పోటీలలో పాల్గొని రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించిన బాడీ బిల్డర్ ఉప్ప హరికృష్ణకు పలువురు అభినందనలు తెలిపారు. జీవీఎంసీ 85వ వార్డ్ బొర్రమాంబ సగర కాలనీకి నివాసితుడు ఉప్పా రామ్ కుమారుడు అయిన ఉప్ప హరికృష్ణ ఈ నెల 21వ తారీఖున భీమవరంలో జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొని రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా 85వ వార్డులో జరిగిన కార్యక్రమంలో వార్డ్ టీడీపీ అధ్యక్షులు కర్రి దసేంద్ర ఆధ్వర్యంలో హరికృష్ణను ఘనంగా సత్కరించారు. శాలువ వేసి పుష్ప గుచ్చానిచ్చి ఘనంగా సత్కరించారు. యువత క్రీడల ఆసక్తి పెంచుకోవాలని తద్వారా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. హరికృష్ణ మాట్లాడుతూ మొదటి మూడు స్థానాలలో గెలిచిన వారిని డిసెంబర్ 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో జరగబోయే నేషనల్ బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు వార్డ్ అధ్యక్షులు కర్రి దసేంద్ర ఆర్థిక చేయూతనందించారని వారికి కృతజ్ఞతలు అని అన్నారు. జనసేన అధ్యక్షులు గవర సోమశేఖర్, వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, డొక్కా రమేష్, గొల్లివిల్లి నూకరాజు, సింగిడి సింహాచలం, గజ్జల నూకరాజు, పాముల వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెంటగ్రామంలో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై ప్రజలకు అవగాహన

పద్మనాభం,సెప్టెంబరు 23, ప్రభాతవార్త



మండలంలో పెంటగ్రామంలో అనంతవరం ఎస్‌బిఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలపై అర్ బి ఐ జనరల్ మేనేజర్ ఆర్ కె.మహనా, ఎస్‌బిఐ ఏజిఎం రాధాకృష్ణ మూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష యోజన, జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ పథకాలు, ఈకెవైసీ, నామిని తదితర వాటిని సద్వినియోగం చేసుకుంటే కుటుంబలలో రానున్న తరాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. జనధన్ ఖాతాలు నవీకరణ దిశగా చర్యలు, అలాగే గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో ఎస్‌బిఐ సేవలను అందించడానికి కృషి చేస్తున్నట్లు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోదల పావని, ఎస్‌బిఐ మేనేజర్ బెనయోనా, అధిక సంఖ్యలో ఖాతాదారులు పాల్గొన్నారు.

## శ్రీ గాయిత్రీ దేవి అలంకారంలో శ్రీ దుర్గాలమ్మ



విశాఖపట్నం, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త

పూర్ణ మార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. వచ్చే నెల రెండో తేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శేఖర్ బాబు చెప్పారు.శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు మంగళవారం శ్రీ గాయిత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు ఉదయం నుండి అమ్మవారికి కుంకుమార్చనలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. బుధవారం శ్రీ అమ్మవారు అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిస్తారు.

## ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రులు

విశాఖపట్నం,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



పెద్ద వాల్తేరు దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో మంగళధ్వని వేదమంత్రముల తో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు జరుగుతున్నాయి. ఈరోజు అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో అర్చనలు, విశేష పూజలు, ఉత్సవమూర్తికి అభిషేకములు నిర్వహించారు. వేద పండితుల సారధ్యంలో చండీ హెూమం జరిగింది. ఈ రోజు సన్నిధిలో నిర్వహించిన కలగా మురళి కృష్ణ ప్రవచనం మరియు రాగమాలిక సేవ సాంస్కృతిక సంస్థ వారి భక్తి గీతాలాపన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఆలయ ఈవో కే గాయత్రి చేతుల మీదుగా కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదములు స్వీకరించారు.

## శరన్నవరాత్రుల సందర్భంగా ఘనంగా అమ్మవారి అంబలం పూజా కార్యక్రమం



గాజువాక,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం అంబేద్కర్ కాలనీలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పైడ్రాజు గురుభవాని, యానాపు శీను భవాని వెంకటస్వామి గురుభవాని సమక్షంలో రైటర్ రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారి శరన్నవరాత్రులు సందర్భంగా మంగళవారం అబలం పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పైడ్రాజు గురుభవాని మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది కూడా అమ్మ వారు ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. అలాగే ప్రతి ఒక్కరికి కూడా అమ్మవారి ఆశీస్సులు చేరాలని భారతదేశ సనాతని ధర్మాన్ని కాపాడాలని ముఖ్య ఉద్దేశంతో అమ్మవారి నవరాత్రు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదముల అందజేశారు. ఈ కార్యక్రమం లో గణేష్ సేవా సంఘం కమిటీ, భవానిలు, భవాని మాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం మార్చడం సరికాదు

### జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దద్దిమి కోటేశ్వరరావు

ఆరిలోవ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహం ఉన్నచోట నుండి వేరే చోటికి మార్చడం సరికాదని జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దద్దిమి కోటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురంలో చాలా ఏళ్లుగా ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని వేరేచోట కి మార్చడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామకృష్ణాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం చాలా ఏళ్లుగా ఉండేదని, అంబేద్కర్ వర్ధంతి, జయంతి కార్యక్రమాలు ఎంతో ఘనంగా చేసే వాళ్ళమని, అంబేద్కర్ విగ్రహంతో రాజకీయం చేయడం సరి కాదని, విగ్రహం ఉన్నచోట నుండి పక్కకు మార్చడంలో లాలూచి ఏంటో అర్థం కావట్లేదు అని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు, జీవీఎంసీ కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు కోటేశ్వరరావు తెలిపారు.

## ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి కుడో పోటీలు

### -విజేతలకు సర్టిఫికేట్లు మెడల్స్ అందజేత

గాజువాక,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



గాజువాకలో రాష్ట్ర స్థాయి కుడో పోటీలు ముగింపు సభ మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర కుడో సంఘం గౌరవ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర కుడో సంఘం అధ్యక్షుడు శశిధర్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి కుడో పోటీల్లో 15 జిల్లాల నుండి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. వీరిలో 160 మంది జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. వీరంతా అక్టోబర్ నెల ఆఖరిలో సూరత్ రాష్ట్రంలో జరుగబోయే జాతీయ స్థాయి కుడో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఆలూరి శశిధర్ మాట్లాడుతూ కుడో పోటీల్లో జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఉన్నత చదువుల కోసం యూనివర్సిటీల్లో సీట్లు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటాలో ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. వచ్చే ఏడాదిలో విశాఖపట్నంలో జాతీయ స్థాయి కుడో పోటీలు నిర్వహిస్తామని అన్నారు. దానికి జాతీయ గౌరవ అధ్యక్షులు ప్రముఖ సినీ హీరో అక్షయ్ కుమార్ ముఖ్య అతిథిగా వస్తారని తెలిపారు. కేలో ఇండియా పథకం ద్వారా క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ కుడో టీం అబ్జర్వర్ జాస్మిన్ మక్వానా, జాతీయ కోచ్ రానా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, టెక్నికల్ ఇంచార్జ్ కిరణ్ కిషోర్,జాయింట్ సెక్రటరీ రవిబాబు, ట్రెజరర్ శామ్యూల్ రాజు, డైరెక్టర్ అనురాధ, క్రీడాకారుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో గుర్తు తెలియని వ్యక్తి మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



గుండెపోటుతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు సుమారు 45 నుండి 50 సంవత్సరాల వయసు కలిగిన ఓ వ్యక్తి హరిత జంక్షన్లో ఉన్నటువంటి గుండెపోటుతో నేలకొరిగాడు.. స్థానికలు గమనించగా అతను మృతి చెందినట్లు గుర్తించారు. వెంటనే టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వ్యక్తి మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు. మృతుడికి సంబంధించిన బంధువులు గాని స్నేహితులు గాని ఉన్నట్లయితే టూటౌన్ పోలీసులను సంప్రదించాలని ఈ సందర్భంగా సిఐ ఎర్రం నాయుడు తెలిపారు. కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు.



## భర్తతో గొడవపడి మహిళ అదృశ్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

భర్తతో గొడవపడి ఓ మహిళ అదృశ్యమైన ఘటన పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.. పోలీసుల సమాచారం మేరకు మధురవాడ ,స్వతంత్రనగర్ కు చెందిన పల్లకిల మాధురి (32) ఈనెల 19వ తేదీ రాత్రి 9:30 సమయంలో భర్త అశోక్ కుమార్‌తో గొడవ పడింది.. ఆ తర్వాత ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి అదృష్టమైంది. ఆమె కోసం భర్త అన్నిచోట్ల గాలించినప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో ఈనెల 22 పీఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఆమె కోసం గాలింపు చర్యలు మొదలుపెట్టారు.

## విశాఖపట్నం జోన్ విశ్రాంత పోలీసు అధికారుల సంఘ వార్షిక సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ విశ్రాంత విశాఖపట్నం జోన్ పోలీస్ అధికారుల సంఘం ఈ నెల 21 సాయంత్రం స్థానిక రామక్రిష్ణ బీచ్రోడ్, పోలీస్ ఆఫీసర్స్ విశ్రాంత భవనంలో వార్షిక సమావేశం నిర్వహించారు. 22,23 తేదీలలో స్థానిక జోన్ సభ్యుల పెన్సన్, మెడికల్ బిల్లుల గురించి కూడా చర్చించుకుని పరిష్కారాలోచనలు చేశారు. ఈ సమావేశా నికి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.మాలకొండయ్య, గౌరవ అధ్యక్షుడు డా.సి.ఆర్.నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్యన్నారాయణ, కోశాధికారి డా.కె.వి.నారాయణ, సంయుక్త కార్యదర్శి సి. హెచ్.చక్రపాణి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కె.రామక్రిష్ణ, విజయవాడ సంఘ అధ్యక్షుడు ఎ.ఎస్.ఎన్.రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో విశాఖపట్నం పోలీస్ కమీషనర్ శంకబ్రాత భాగ్చి, విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి గోపీనాథ్ జెట్టి, విశ్రాంత ఐ.జి.పి వి.వి. గోపాలక్రిష్ణ, విశ్రాంత డి.ఐ.జి కె.బాలకొండయ్య పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర పోలీస్ సంఘ అధ్యక్షులు డాక్టర్ మాలకొండయ్య మాట్లాడుతూ సంఘానికి సభ్యులు అండగా ఉండాలి, కింది స్థాయి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. గౌరవ అధ్యక్షులు సి.ఆర్. నాయుడు మాట్లాడుతూ అసోసియేషన్ సమావేశాలకు అందరూ హాజరై యోగక్షేమాలు తెలుసుకుంటూ సహాయం చేయాలని సూచించారు. విశ్రాంత ఐ.జి.పి గోపాలక్రిష్ణ మాట్లాడుతూ రసాయనాలు కలపని ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. విశాఖ డి.ఐ.జి కె. బాలకొండయ్య మాట్లాడుతూ గతంలో ఆయన 5 సంవత్సరాలు విశాఖపట్నంలో పనిచేసిన సంఘటనలు గుర్తుచేసి, అప్పటి అధికారులను గుర్తించారు.

## దసరా నవరాత్రుల ఉత్సవంలో భాగంగా పెదగదలి వద్ద అమ్మవారిని దర్శించుకున్న పద్మజ



విశాఖపట్నం,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

పెదగదలి వద్ద శ్రీ వంశీకృష్ణ యువసేన అధ్యక్షులు ధూళి రఘు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సతీమణి పద్మజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ అనంతరం తీర్ధ ప్రసాదములను అందజేశారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే అమ్మవారి నవరాత్రుల మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పద్మజ తెలిపారు. కార్యక్రమంలో దూళి రఘు కుటుంబ సభ్యులు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నర్సింగ్ విద్యార్థుల రాష్ట్ర సదస్సు ప్రారంభం

### ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా రెండు రోజుల కార్యక్రమాలు -నర్సింగ్ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం లక్ష్యం




విశాఖపట్నం సెప్టెంబర్ 23. ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వేదికగా ది ట్రైన్డ్ నర్సస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (టి.ఎన్.ఏ.ఐ) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో 24, 25 తేదీల్లో రెండు రోజులపాటు నర్సింగ్ విద్యార్థుల ద్వైవార్షిక రాష్ట్ర స్థాయి కాన్ఫరెన్స్- 2025ను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ మిడ్ వైఫ్ కౌన్సిల్ రిజిస్ట్రార్, టి.ఎన్.ఏ.ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ కె. సుశీల తెలిపారు. సోమవారం సాయంత్రం రామ్ నగర్ లోని ఒక హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాన్ఫరెన్స్ వివరాలను ఆమె వెల్లడించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వేదికగా రెండు రోజులపాటు లెర్నింగ్ టుడే, లీడింగ్ టుమారో జర్నీ ఆఫ్ నర్సింగ్ స్టూడెంట్స్ అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో సామర్థ్యాలను వెలికితీసి, వారిలో నాయకత్వాన్ని ప్రోత్సంహించే విధంగా రెండు రోజుల కార్యక్రమాలు ఉంటాయన్నారు. నర్సింగ్ విద్యార్థుల జీవితాలో ఒక మరపురాని సందర్భంగా ఈ కార్యక్రమం నిలచిపోతుందన్నారు. సదస్సును ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ హాజరవుతారన్నారు. టి.ఎన్.ఏ.ఐ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ సి.ఆర్ శంషీర్ బేగం మాట్లాడుతూ వేలాది మంది నర్సింగ్ విద్యార్థులు రంగోలి, పోస్టర్ ప్రజంటేషన్, సైంటిఫిక్ పేపర్ ప్రజంటేషన్, పెయింటింగ్, మోనో ఏక్టింగ్, వ్యాస రచన, నృత్య పోటీలను నిర్వహిస్తామన్నారు. నర్సింగ్, వైద్య రంగంలోఉన్న నిపుణులు విచ్చేసి ప్రత్యేక ప్రసంగాలు ఇస్తారన్నరారు. విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడం, నాయకులుగా ఎదగడంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతలుగా నిలచిన వారిని జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో ఎగ్జిక్యూటివ్ సభ్యులు కె.ఝూన్సీ లక్ష్మీభాయి, డి.ఉష పన్నగ వేణి,ఆచార్య బి.అనంతమ్మ, కె.వి శ్రీ దేవి, కె.పద్మావతి, ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్ పర్సన్ ప్రీతం లూక్స్, కో చైర్ పర్సన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి విక్రయదారుల మేలు దిశగా.. ఆపరేషన్ లంగ్స్!

### అర్హులైన వీధి విక్రయదారుల గుర్తింపునకు జీవీఎంసీ చర్యలు -అపోహలు, వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దు : జీవీఎంసీ యూసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం.సత్యవేణి



విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

జీవీఎంసీ చేపట్టిన ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమం కొనసాగుతోంది. పాదచార మార్గాలు, రహదారులు, ముఖ్య కూడళ్లలోని తాత్కాలిక ఆక్రమణలను తొలగించి ప్రజల రక్షణ, సౌకర్యాలను కల్పించడం ఒక వైపు జరుగుతుండగా, మరోవైపు వీధి విక్రయదారుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపడుతోందని, జీవీఎంసీ అర్హులైన వీధి విక్రయదారులను గుర్తించి వారికి వ్యాపార అవకాశాలు, జీవనోపాధి ప్రయోజనాలు కల్పించే చర్యలు తీసుకుంటోందని, ఈ కార్యక్రమంపై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని జీవీఎంసీ యూ.సీ.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం.సత్యవేణి వీధి విక్రయదారులు, ప్రజలకు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా కమిషనర్ ఆదేశాల మేరకు జోనల్ కమిషనర్లు ఇప్పటికే జోనల్ కార్యాలయాలలో వీధి విక్రయదారుల కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారన్నారు. ఆపరేషన్ లంగ్స్ ముఖ్య ఉద్దేశ్యం నగర పరిశుభ్రత, రక్షణతో పాటు ప్రజలు, పాదచారులు, వాహనదారులకు సౌకర్యాలు కల్పించడం, అలాగే వీధి విక్రయదారుల వ్యాపార ప్రయోజనాలను కాపాడుతూ వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీధి విక్రయదారుల చట్టం, వీధి విక్రయ విధాన మార్గదర్శకాల్లో అర్హులుగా గుర్తింపు పొందిన వారికి ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పిస్తామని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఇప్పటికే నగరంలో 21 విక్రయ జోన్లను టౌన్ ప్లానింగ్ శాఖ గుర్తించి ప్రభుత్వానికి నివేదించిందని, అదనంగా మరిన్ని విక్రయ జోన్లను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్ లంగ్స్‌లో భాగంగా ఆక్రమణల తొలగింపు విషయమై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని ప్రజలు, వీధి విక్రయదారులకు ప్రాజెక్ట్ డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఈపీడీసీఎల్ సహకారంతో ఏఐ కోర్సు

విశాఖపట్నం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



విశాఖలో క్లైమేట్ కలెక్టివ్ సంస్థ, మహతి కాలేజీ సంయుక్తంగా క్లైమేట్ చేంజ్ లో నాలుగేళ్ల డేటా ఏఐ కోర్స్ ప్రోగ్రామ్ ప్రారంభించిన క్లైమేట్ కలెక్టివ్ టీమ్. ఈ కోర్స్ కి వైజాగ్ పట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ తో పాటు ఈపిడిసిఎల్ సహకారం అందిస్తున్నాయి. క్లైమేట్ కలెక్టివ్ సి ఈవో జి ప్రతాప్ రాజు మాట్లాడుతూ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్సీ ద్వారా ప్రకృతి విపత్తులు అధ్యయనం మా ప్రధాన ధ్యేయం.. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెంట్ దేశంలో విశాఖలో కూడా పెద్ద సంఖ్యలో ప్రతిభావంతులు ఉన్నారు.ఈ కోర్స్ ద్వారా ఉత్తరాంధ్ర విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారికి ఈ క్లైమేట్ స్టార్ట్ అప్ ద్వారా ఉపాధి కల్పిస్తాం. ఏఐను వినియో గించడం వల్ల అమెరికా ఇతర దేశాలు మేలు పొందుతున్నాయన్నారు.దీని వల్ల భవిష్యత్‌లో సమాజానికి మేలు జరుగుతుంది. మహతి కాలేజీ చైర్మన్ జిఎల్‌యన్ రాజు మాట్లాడుతూ 25 ఏళ్ల నుంచి మహతి కళాశాలను నడుపుతునామన్నారు. క్లైమేట్ కలెక్టివ్ సేల్స్ ఫోర్స్ సంస్థ సహకారంతో తమ కళాశాలలో నాలుగేళ్ల నూతన్ కోర్స్ ప్రవేశ పెడుతున్నట్టు చెప్పారు.ఈ కోర్స్ ద్వారా నాలుగేళ్ల హానర్ డిగ్రీ ఇస్తున్నట్టు చెప్పారు. ఫలితంగా రానున్న రోజుల్లో అనేక ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. పల్లెటూరి లో ఉండే వ్యవసాయ కుటుంబాల విద్యార్థులకు, పేద విద్యార్థులకు వైజాగ్ పట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో ఉచితంగా కోర్స్ నేర్పుతున్నారు.ఈ కోర్సు ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి ఇస్తున్నాం. పల్లెటూరు లో ఉన్న వ్యవసాయ దారులు బిపిఎల్ కుటుంబాల్లో విద్యార్థులకు ఉచితంగా ఈ కోర్సు నేర్పుతాం. రానున్న రోజు క్లైమేట్ చేంజ్ అధ్యయనం చేయడంలో ఉపాధి వస్తుంది. పర్యావరణ అధ్యాపకులు ఆచార్య బాల ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే వాతావరణ మార్పులు అనుభవం చూస్తున్నామన్నారు ప్రతి రోజు ఆ ప్రభావం మనం చూస్తున్నామున్నారు నీటి లభ్యతలో మార్పు వచ్చే పరిస్థితి ఉందనీ, క్లైమేట్ చేంజ్‌పై ఎద్యుకేషన్ ఇవ్వడం వల్ల ఉపాధి ఉంటుందని అన్నారు. ఇంజనీరింగ్‌లో కూడా భవిష్యత్‌లో కంప్యూటర్, పర్యావరణ అనుబంధ విద్యా కోర్సులు ఉంటాయన్నారు. వైజాగ్ పటం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మంగళగిరి సుదర్శన స్వామిలి మాట్లాడుతూ మహతి కాలేజీ ప్రవేశ పెట్టే కోర్సుకి విసిసి మద్దతు ఇస్తోంది అన్నారు. దీని ద్వారా అనేక మంది విద్యార్థులకు కోర్స్ అందుతుంది అన్నారు. డేటా, ఏఐతో కూడిన క్లైమేట్ చేంజ్ కోర్సు భవిష్యత్‌లో ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు. సుమన్ కళ్యాణి, ఈపిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ కస్టమర్ సర్వీస్‌గా ఈ కోర్స్‌కి సహకార ఇస్తున్నట్టు చెప్పారు. ఒక స్టూడెంట్ హాక్ దాన్ కూడా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. క్లైమేట్ కలెక్టివ్ సంస్థ మహతి విద్య సంస్థ మధ్య ఏంవోయు పత్రాలను సేల్ ఫోర్స్ సీఈవో ప్రతాప్ రాజు, మహతి సంస్థల చైర్మన్ జిఎల్‌యన్ రాజులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విసిసిఐ ప్రెసిడెంట్ మంగళ గిరి సుదర్శన స్వామి, ఆచార్య బాల ప్రసాద్, సుమన్ కళ్యాణి ఏపీ ఈపిడిసిఎల్‌సిజిఎం, యూత్ వీసీసిఐ సంపత్ కేతవరపు పాల్గొనారు.

## దొండపర్తి శ్రీరామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రుల ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



శ్రీ దుర్గాదేవి శరవన్నవరాత్రులు పూజా మహోత్సవములు దొండపర్తి గ్రామం శ్రీరామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారు. ఈ పూజ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా నగర్ పోలీస్ కమిషనర్ శంక బ్రత భాగ్చి విచ్చేసి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ పూజ మహోత్సవాన్ని నిర్వహించిన నిర్వాహకులను పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంగిరెడ్ల పైడి నాయుడు, అల్లూరి నాగేందర్ రెడ్డి, పేరి శెట్టి గణేష్, దళాయి ఎర్ని బాబు, అంగటి కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఐసిసిఐ, ఎఫ్ఎల్ఓతో కలిసి వాల్టేర్ డివిజన్ వర్క్ షాప్

విశాఖపట్నం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ఎఫ్ఐసిసిఐ, ఎఫ్ఎల్ఓ తో కలిసి వాల్టెయిర్ డివిజన్ పోష్ అవేర్‌నెస్ వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించింది. సురక్షితమైన పని ప్రదేశాన్ని ప్రోత్సహించడానికి చురుకైన చర్యలు తీసుకుంటూ, వాల్టెయిర్ డివిజన్ పనిలో లైంగిక వేధింపులను నివారించడంపై దృష్టి సారించిన విస్తృత అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా, జ్యోత్స్న బోహ్రా, సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ జుసుఫ్ కబీర్ అన్సారీల మార్గదర్శకత్వంలో ఈ చొరవ, లైంగిక వేధింపులకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు బాధ్యతలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ ప్రచారంలో భాగంగా, వాల్టెయిర్ డివిజన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతో కలసి పోర్ట్ స్టేడియంలోని సాగర్‌మాల కన్వెన్షన్ హాల్‌లో సమాచార వర్క్‌షాప్‌ను నిర్వహించింది. పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు (నివారణ, నిషేధం పరిష్కారం) చట్టం, 2013లోని కీలక నిబంధనలపై అన్ని వర్గాల ఉద్యోగులకు అవగాహన కల్పించడానికి ఈ సెషన్ రూపొందించబడింది. మహిళా ఉద్యోగులలో విశ్వాసాన్ని పెంపొందించడం ఏ విధమైన వేధింపులనైనా సంకోచం లేకుండా నివేదించమని వారిని ప్రోత్సహించడంపై దృష్టి సారించారు. వర్క్‌షాప్‌లో చట్టం యొక్క మార్గదర్శకాలు, రిపోర్టింగ్ విధానాలు మరియు ఉల్లంఘనల చిక్కులపై వివరణాత్మక చర్చలు జరిగాయి. ఎఫ్ఐసిసిఐ మహిళా విభాగం, ఎఫ్ఐసిసిఐ, ఎఫ్ఎల్ఓ, భారతదేశం అంతటా దాని 21 అధ్యాయాల ద్వారా నాలుగు దశాబ్దాలకు పైగా మహిళలకు మద్దతు ఇస్తోంది. వర్క్‌షాప్‌లో విశిష్ట అతిథులుగా ఎఫ్ఎల్ఓ విజయవాడ అధ్యాయం వ్యవస్థాపకురాలు అంబ్రీన్ అంజుమ్ శిక్షకురాలు డాక్టర్ వై హేమబీ ఇతర ఎఫ్ఎల్వో కార్యనిర్వాహక సభ్యులు ఉన్నారు. వారి నిపుణుల మార్గదర్శకత్వం సమ్మతి చట్టపరమైన మరియు ఆచరణాత్మక అంశాలపై విలువైన అంతర్దృష్టులను పొందడానికి హాజరైన రైల్వే సిబ్బందికి వీలు కల్పించింది. గౌరవం తోపాటు భద్రత అత్యంత ముఖ్యమైన వాతావరణాన్ని పెంపొందించడానికి వాల్టెయిర్ డివిజన్, నిబద్ధతను డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా తెలియజేశారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు అన్ని సిబ్బందికి, ముఖ్యంగా మహిళలకు భయం లేదా అయిష్టత లేకుండా పని చేయడానికి శక్తినిస్తాయని ఆయన హైలైట్ చేశారు. అనుకూలమైన ఉపాధి పద్ధతులు మరియు ఉద్యోగ పాత్రలలో పాల్గొనే అవకాశాల ద్వారా మహిళా సాధికారతను ముందుకు తీసుకెళ్లడంలో భారత రైల్వేల పాత్రను బోహ్రా కూడా చెప్పారు. జ్యోత్స్న బోహ్రా తన మాట్లాడుతూ, మహిళా హక్కులను ముందుకు తీసుకెళ్లడంలో, మహిళా ఉద్యోగులు వారి జీవిత భాగస్వాములకు సామాజిక భద్రతను నిర్మించడంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో అవగాహన డ్రైవ్‌లను నిర్వహించడంలో మహిళా సంక్షేమ సంస్థ యొక్క ముఖ్యమైన పాత్రను చెప్పారు.



Main tab page 12_Main tab page 12.qxd 9/23/2025 10:51 PM Page 1






# సంస్కృతి,కళల పూర్వవైభవానికి కృషి

## - రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ చైర్మన్‌గా డాక్టర్ వంపూరు గంగులయ్య ప్రమాణస్వీకారం

**పాడేరు,సెప్టెంబర్23,ప్రభాతవార్త**

విజయవాడ పున్నమిఘాట్‌లోని హరిత రిసార్ట్ (బెరం పార్క్)లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ చైర్మన్‌గా డాక్టర్ వంపూరు గంగులయ్యతో మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కళా, చారిత్రక, పర్యాటక రంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. అందులో ఆయా రంగాల ప్రాధాన్యత, చారిత్రక, పర్యాటక విషయాలను తెలియజేసేలా జరిగే కృషిలో కవులు, కళాకారులు, రచయితలకు సముచితస్థానం కల్పిస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే జానపద కళలు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. అలాంటి కళలకు మన రాష్ట్రంలో పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామన్నారు. జానపద కళారూపాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. గడచిన ఐదేళ్లలో అనేక కళారూపాలు విస్మరణకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంతరించిపోతున్న జానపద కళలకు పునరుత్తేజం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా వచ్చిన జానపద కళలు, సాహిత్యాన్ని అందిస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో వినూత్నమైన జానపద కళలతో కూడిన కార్యక్రమాలు పెద్దఎత్తు చేపడతామన్నారు. సినీనటులు స్వయాన కళాకారుడైన పవన్ కళ్యాణ్ తన సినిమాల్లో ఏదో ఒక జానపదం పాటల





రూపంలో తప్పకుండా ఉండేలా కృషిచేస్తున్నారని వివరించారు. ఇటీవలే తాను న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను ఏపీకి కేటాయించాలని కోరానన్నారు. అందుకు సానుకూల స్పందన వచ్చిందన్నారు. అతి త్వరలోనే రాజమండ్రికి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా వస్తుందన్నారు. రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వంపూరు గంగులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా సమర్థవంతంగా పనిచేస్తానన్నారు. జానపద కళలు, విజ్ఞానం, సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావటం ద్వారా పూర్వ వైభవం వచ్చేలా కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ మంత్రి దుర్గేష్ అద్భుతమైన రంగస్థల నటుడని కొనియాడారు. జన హృదయం నుండి పుట్టిన జానపద కళల అభివృద్ధికి గంగులయ్య కృషి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక, సృజనాత్మక సమితి చైర్మన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో సాంస్కృతిక వికాసం మరింతగా ఫరిడవిల్లేలా కృషిచేస్తామన్నారు. మంత్రి దుర్గేష్ సాంస్కృతిక శాఖకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని వివరించారు. తమ శాఖ ద్వారా గతంలో జరగనన్ని అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. మంత్రి కందుల దుర్గేష్‌ను అభిమానులు గజమాలతో సత్కరించారు. పెందుర్తి, రంపచోడవరం ఎమ్మెల్యేలు శిరీషా దేవి, పంచకర్ల రమేష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డప్పల నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, వీర మహిళలు రాయపాటి సౌజన్య, అన్నపూర్ణ, గంగులయ్య కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పని గంటల అసెంబ్లీ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలి.. సిఐటియు డిమాండ్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**




కార్మికులకు వున్న 8 గంటల పని విధానాన్ని 10 నుండి 13 గంటలకు పెంచుతూ. అలాగే మహిళలతో రాత్రిపూట పని చేయించుకోవచ్చని అసెంబ్లీలో పెట్టిన బిల్లును వ్యతిరేకిస్తూ ఉపసంహరించుకోవాలంటూ సిఐటియు రంపచోడవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాజవొమ్మంగిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మికులకు పని భారాన్ని తగ్గించాలని స్కీం వర్కర్ లు అయిన అంగన్వాడి,ఆశ,మిడ్డే మీల్స్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు, ఉద్యోగ భద్రత,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు కే వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి, కార్మిక, ప్రజా సంఘాల నేతలు ఎస్ వీరబాబు, సత్యవతి, మేరీ, మంగ, లక్ష్మణ్, రమణ, చిన్నమ్ములు, ప్రసన్న పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ 7వ వర్ధంతి వేడుక

**అరకులోయ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ 7వ వర్ధంతి వేడుక మంగళవారం అరకులోయలో ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా ముందుగా స్థానిక సివేరి సోమ ఘాట్ వద్ద ఆయన తనయుడు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం నేతృత్వంలో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు దివంగత నేత సివేరి సోమకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ తన తండ్రి సివేరి సోమ లేని లోటు పూడ్చలేనిదన్నారు. ఆయన మన మధ్యలో లేరన్న విషయాన్ని ప్రజలు ఇప్పటికీ నమ్మలేకపోతున్నారని చెప్పారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి ఎంతో కృషి చేసి ప్రజ హృదయాలను గెలుచుకున్న నేత సివేరి సోమ అని, ఆయన అడుగు జాడల్లో నడుచుకుని , వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు కిల్లో సాయిరాం, అనంతగిరి జెడ్పీటీసీ దీశరి గంగరాజు, మాజీ జెడ్పీ ఉపాధ్యక్షుడు కోట్యాడ అప్పారావు, పెదలబుడు సర్పంచ్ దాసుబాబు, అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, మాజీ జిసిసి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు మరియు 6 మండలాల ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిపి డౌన్‌తో నుర్మతి క్లస్టర్ పీజీ హెచ్‌ఎం రూపవతి ఆకస్మిక మృతి

**పాడేరు,సెప్టెంబర్23,ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం నుర్మతి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు బేర రూపవతి మంగళవారం తెల్లవారు జామున విశాఖ కేజీహెచ్ చికిత్స పొందుతూ మృతి చెందారు. బిపి కీ సంబంధించిన సమస్యతో కేజీహెచ్ చికిత్స పొందుతూ హెచ్‌ఎం రూపవతి బిపి తగ్గిపోవడంతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.మృతి చెందిన హెచ్‌ఎం రూపవతి శ్రీశైలం గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ డి.సింహాచలం భార్య. హెచ్‌ఎం రూపవతి మృతితో ఉపాధ్యాయులు, విద్యాశాఖ,జిసిసి శాఖలో తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు.హెచ్ ఎం రూపవతి ఆకస్మిక మృతిపై ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, అలాగే జిసిసి శాఖలో ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు. హెచ్ ఎం రూపవతి అంత్యక్రియలు బుదవారం పాడేరు మండలం సలుగు గ్రామంలో అంత్యక్రియలు కుటుంబ సభ్యులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

## బరిస్టా కాఫీ తయారీపై గిరిజన యువతకు శిక్షణ

### : జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.రోహిణి

**పాడేరు,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త**




అరకు ప్రాంతంలోని గిరిజన యువతకు బరిస్టా కాఫీ తయారీపై శిక్షణ కార్యక్రమం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి. రోహిణి 23 నుంచి 27 వరకు అరకు వైటీసీలో ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కాఫీ బోర్డు ఆఫ్ ఇండియాతో సంప్రదింపులు జరిపి శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివ్రిద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది అని తెలియచేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వంజంగి గ్రామ పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవస్థాపక మార్గాలు, నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కాఫీపై నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఎపిఎస్ఎస్డిసి, కాఫీ బోర్డు సహకారంతో 5 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ శిక్షణతో గిరిజన యువతను పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలతో శక్తి వంతం చేయొచ్చన్నారు. కాఫీ రంగంలో భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో యతిష్ గౌడ, ట్రైనర్, కాఫీ బోర్డు, వై ఉమా శంకర్, ప్రిన్సిపాల్, గవర్నమెంట్ ర్.ఐటీఐ కాలేజీ, అరకు,గోపాల్ రావు, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అరకు, నైపుణ్యాభివ్రిద్ధి సిబంది నవీన్, మధు, ప్రసాద్ పాల్గొన్నారు.

## గాయత్రీదేవి అవతారంలో రాజరాజేశ్వరి అమ్మవారు

**పాడేరు,సెప్టెంబర్23,ప్రభాతవార్త**



పాడేరు శ్రీశ్రీశ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి ఆలయం వద్ద దుర్గాదేవి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవి నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా గాయత్రీ దేవి అవతారం లో రాజరాజేశ్వరి అమ్మవారు మంగళవారం భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ ఉత్సవాలు ఆలయ కమిటీ,ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో జరుగుతున్నాయి.

## పానిరంగని గ్రామంలో వైద్య శిబిరం

**అరకు రూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జువాలజీ, హెల్త్ విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పాండురంగనీ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతి రావు ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కొంతమంది విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపారు. శిబిరంలో మాడగడ పీహెచ్సీ బృందం పాల్గొని విద్యార్థులకు మానసిక ఆందోళన చెందకుండా, వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అలాగే ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రతను ఏ విధంగా పాటించాలో వివరించారు. అలాగే విద్యార్థులకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ సమస్యల కోసం, కిషోర బాలికల ఆరోగ్య సమస్యలు, క్షయ వ్యాధి వంటి వ్యాధుల కోసం అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో జువాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ బలరాం, డి కె వి ఎస్ ప్రణీత, ఎకనామిక్స్ అధ్యాపకురాలు డాక్టర్ కే లక్ష్మి, కళాశాల హెల్త్ ఎడ్యుకేటర్ సిహెచ్ రక్షిత రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావుకు ఘన నివాళి

**పాడేరు,సెప్టెంబర్23,ప్రభాతవార్త**





అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు కిడారి ఘట్ వద్ద రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 7వ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఘన నివాళి అర్పించిన అనంతరం ఉచిత రక్తదాన శిభిరాన్ని అయన నివాసం వద్ద ఏర్పాటు చేసారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు ఘన నివాళులుఅర్పించారు. అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకుడని అరకు నియోజక వర్గం పరిధిలో ఆయన చేసిన అభివృద్ధి మరువలేమన్నారు. మారుమూల గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ సీసీ రోడ్డు మంచినీటి సదుపాయాలు కల్పించిన ఘనత కిడారి సర్వేశ్వర్రావు దేనన్నారు. అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప నాయకుడని కిడారి సర్వేశ్వర్రావు ఆశయాలను అమలు పరచడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,బీజేపీ సీనియర్ నాయకుడు పాంగి రాజారావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, మండల అధ్యక్షులు కిల్లో ఆనంద్, శతక బొంజుబాబు, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి,పేటెలి దాసుబాబు,తామర్ల సత్యనారాయణ, వనుము లక్ష్మణ్, శివశంకర్, బొంజన్న దొర, కృష్ణారావు,లకే పార్వతమ్మ, ఉషారాణి, అంబిడి జ్ఞాన ప్రకాష్,ఎంపీటీసీ కొమ్మ రమ,మాజీ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు,శెట్టి బాబురావు, అంటిపర్తి బుజ్జిబాబు, కిల్లో బలరాం,టీడీపీ సీనియర్ నాయకుడు గద్దంగి రాంమూర్తి, మండల ప్రధాన కార్యదర్శిలు సిర్గం సూర్యకాంతం, తేదాబారికి ఆనంద్,కొంతేరి జగత్రాయ్,బొడ్డ శ్యామ్,మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణీ, పిఎసిఎస్ చైర్మన్లు నరంజి ప్రసాద్, సామల బాబూజీ, పాంగి సుబ్బారావు మాజీ ఎంపీటీసీ అంబిడి రాంబాబు టీడీపీ నాయకులు మంద్యాగురు స్వామి, పెల్లమల రామలింగం త్రినాధ్,మజ్జి చిన్ని, రామారావు,రవి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలో తెగుళ్లను గుర్తించండి...ఏ. ఓ చక్రధర్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**



వరి పంటలో వచ్చే పొడతెగులను ముందుగా గుర్తించి రైతులు వాటి నివారణ చర్యలను చేపట్టాలని రాజవొమ్మంగి మండల వ్యవసాయాధికారి చక్రధర్ సూచిస్తున్నారు. మంగళవారం రాజవొమ్మంగి పంచాయితీ విద్యానగర్ లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. వరి పోలాలను రైతులుతో కలిసి ఏ. ఓ, సచివాలయ వ్యవసాయ సహాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చక్రధర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్తితులో వరి పొడ తెగులు అనేది వ్యాప్తి చెందుతుందన్నారు. తెగుళ్ల కూడా సచివాలయ వ్యవసాయ సహాయకులకు చూపించి నివారణచర్యలు చేపట్టాలన్నారు. పిచికారీ సమయంలో జాగ్రత్తలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏ.ఓ చక్రధర్, సచివాలయ సహాయకులు సాయి,భరద్వాజ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు శ్రీశ్రీశ్రీ దుర్గ నవరాత్రులు ఘనంగా ప్రారంభం

**పాడేరు, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు వద్ద అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ దుర్గ నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ దుర్గా దేవి భారీ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు, రొబ్బీ రాము, దోంకి నాగు,ప్రెసిడెంట్ వియ్యపు వెంకట్,సెక్రటరీ బండారు మాణిక్యం(బుజ్జి),కోశాధికారి అప్పారావు,ఉపాధ్యక్షులు గబ్బంగి ప్రసాద్, కొట్టగుల్లి మత్స్యరాజు, మొద ప్రసాద్,కే.రవి, షారుక్ ఖాన్, డి.వెంకట రమణ,సంజీవ్,నాయుడు భక్తులు పాల్గొన్నారు.

## వట్టిగడ్డలో డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారంభం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**



తంటికొండ పంచాయితీ వట్టిగడ్డ గ్రామంలో మంగళవారం సర్పంచ్ అగూరి శుభలక్ష్మీ ఆధ్వర్యంలో డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారంబమయ్యాయి. గ్రామంలో గల వీధి రోడ్లుకు ఇరుప్రక్కల ఉన్న డ్రైనేజీల్లో చెత్తను ప్రోక్లయిన్ ద్వారా తొలగించి దానికి ట్రాక్టర్ పై సుదూరంగా తరలించారు.గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలనకు ప్రజలు సహకారం అవసరమని సర్పంచ్ అన్నారు. ప్రతీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరం, అనారోగ్య సమస్యలు పట్ల నిర్లక్షయం చేయకూడదన్నారు. అనంతరం ప్రభాతవార్తతో ఆమె మాట్లాడుతూ ఇటీవల సింగంపల్లి గ్రామ జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న గాంధీనగర్ సమీప అంగన్వాడీ కేంద్రం వద్ద, ఆవూరి సత్తిబాబు ఇంటి సమీపంలో నూతనంగా త్రాగునీటి చేతిపంపులు ఏర్పాటు చేసి సామాగ్రిని కూడా బిగించడం జరిగిందని అన్నారు. నీటి సమస్య ఈ ప్రాంతంలో తీరిందని శుభలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆగూరి. శుభలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ పల్లి.వెంకటరమణ. ఎంపీటీసీ నిర్మలాదేవి, మాజీ ఎంపిటిసి కొంగర సావిత్రి, పల్లి నానాజీ పంచాయతీ కార్యదర్శి కె. బాలురెడ్డి.గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మ్యూటేషన్ల పనులు వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు,సెప్టెంబర్23, ప్రభాతవార్త**



మ్యూటేషన్ల పనులు వేగవంతం చేయాలని, సంతృప్తికరమైన సేవలు అందించి, పిజిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, సబ్ కలెక్టర్లు, 22 మండలాల రెవెన్యూ అధికారులతో రేషన్ కార్డు సర్వీసెస్, రెవెన్యూ సదస్సులు, హౌసింగ్, పిబిఎస్ఎల్ఎ సర్వీసెస్, ఎపి సేవాపోర్టల్, క్యాస్ట్ సుమోటో డ్రైవ్, రెవెన్యూ తదితర అంశాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. నేటికీ పెండింగ్ లో ఉన్న మ్యూటేషన్ పనులపై మండలాలవారీగా రివ్యూ చేపట్టారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యూటేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్లకు సంబందించి ప్రణాళికలు రూపొందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అలాగే రీసర్వే పురోగతిపై ఆరా తీశారు. ప్రణాళికలు వేసుకొని పనుల పురోగతికి చర్యలు చేపట్టాలన్నారు. అటవీ, రెవెన్యూ కి సంబంధించిన భూముల రీ రీసర్వే కోసం ఒక కమిటీ వేయాలన్నారు. అనంతరం పిజిఆర్ఎస్ నిర్వహణ కలెక్టర్ మాట్లాడుతూ లాప్సెస్ పై మండలాల వారీగా సమీక్షించి పనుల వేగవంతం చేయాలన్నారు. చౌకధర దుకాణల పరిశీలన కార్యక్రమం పై ఆరాతీశారు. పిజిఆర్ఎన్, రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తాహశీల్దారులు చొరవ చూపించాలన్నారు. ప్రతీ వారం సమస్యలు పరిష్కారానికి క్షేత్రస్థాయి సిబ్బందితో రివ్యూ చేయాలని సూచించారు. మూడు డివిజన్లలోని సబ్ కలెక్టర్లు సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ శాఖలకు ఏవైనా భూములు అప్పగించినట్లయితే ఆ భూములు ప్రభుత్వ శాఖల అధీనంలో లేకుండా వేరే ఎవరి అన్యాక్రాంతం లో ఉన్నట్లు ఐతే గత మూడు సంవత్సరాలు కు సంబంధించిన హ్యాండ్ ఓవర్ చేసిన భూములు వివరాలు క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి నివేదికలు పంపించమని తహసీల్దార్లకు కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ కె. పద్మలత, ప్రత్యేక ఉప కలెక్టర్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఎం.వి.ఎస్ లోకేశ్వర రావు, వర్చువల్గా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, 22 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్స్ మండల సర్వేర్లు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ ఆలయంలో అన్న సమరాధన

**పాడేరు,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త**



పాడేరు శ్రీశ్రీ మోదకొండమ్మ ఆలయంలో మంగళవారం పాత పాడేరు గ్రామస్తులు కీ.శే.లు గిడ్డి రామునాయుడు జ్ఞాపకార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భవానీ భక్తులు మరియు భక్తులు అన్న ప్రసాద కార్యక్రమం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జడ్డంగిలో సామూహిక చండీ హోమం.. పోటెత్తిన భక్తులు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**



దసరా ఉత్సవాల్లో భాగంగా జడ్డంగి గ్రామ జాతీయ రహదారి ప్రక్కనే గల ఏడుళ్లమ్మ తల్లి ఆలయం వద్ద వేద పండితులు ఈమని లక్ష్మీ నరసింహామూర్తి వారి సహకారంతో సామూహిక చండీహోమాన్ని నిర్వహించారు. వినాయకుడు పూజ, రక్షబంధన, కలశస్థాపన, చండీ హోమాన్ని చేశారు. అనంతరం ప్రసాదాన్ని భక్తులకు పంచారు. హోమంలో వివిధ రకాల ఫలాలు, సుగంధద్రవ్యాలుతో బాటు ఆయుర్వేద వస్తువులుతో వేదపండితులులక్ష్మీ నరసింహామూర్తి, కాకినాడ నుండి వచ్చిన పండితులు చెంబోలు రామకృష్ణ, భవానిభట్ల మణికంఠలు వేదమంత్రాలతో హోమాన్ని చేశారు. హోమాన్ని చూడటానికి భక్తులు బారీగా తరలి వచ్చారు. సకల ప్రజల శాంతి కోసం హోమాన్ని నిర్వహించిన్నట్లు లక్ష్మీ నరసింహామూర్తి అన్నారు. ఈకార్యక్రమంలో సుంకర ప్రకాశం, వెల్నాటి నందిబాబు , సుంకు ప్రసాద్, అడపా నూకరాజు, అడపా వెంకటరమణ, కురుముళ్ళ శ్రీనివాస్, అడపా రామకోటి, కురుముళ్ళ చిట్టిబాబు, కురుముళ్ళ గంగాభవాని, అడపా మల్లేశ్వరరావు, కురు ముళ్ల వెంకట్ ( గొల్లబాబు ), సుంకర దొరబాబు, మార్నీడి భద్రం, కేశనకుర్తి భద్రరావు, మార్నీడు చక్రం, అడపా సాయి, వెల్నాటి వినయ్, అడపా రాజా, అడపా వరప్రసాద్, బారీగా భక్తులు పాల్గొన్నారు

## 104 సేవలపై రీజినల్ మేనేజర్ ఆకస్మిక తనిఖీలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**



జడ్డంగి పి. హెచ్. సి పరిధిలో గల మంగళవారం వెలగలపాలెం గ్రామంలో జరిగిన సంచార వైద్య శిభిరంలో 104 సేవలును నిర్వహణపై రీజనల్ మేనేజర్ అల్లం లక్ష్మణ్ రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలను చేశారు ప్రజలకు మెరుగైన సేవలు కొరకు 104 సిబ్బంది కి తగు సూచనలు ఇచ్చారు , 104 సేవలు మరింత పటిష్టంగా అమలయ్యే దిశగా ప్రతి జిల్లాలో గల ప్రతీ ఒక వాహనంలో డీఈవోగా విధులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు, రెండు గ్రామాల ప్రజల్లో గల ప్రజలను 104 వైద్య సిబ్బంది సేవలపై అడిగి తెలుసుకున్నారు, పాతవెలగలపాలెం, కొత్త వెలగలపాలెం గ్రామాల్లో నిర్వహించిన వైద్యశిభిరంలో డా పావని 47 మంది రోగులకు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్డంగి పి. హెచ్. సి వైద్యాధికారిణి డా. బి పావని, ఎమ్ ఎల్ హెచ్ పి రమ్య, ఏ ఎన్ ఎమ్. వంతు నూకరత్నం, కొరకూటి లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ సింగిరెడ్డి పద్ధరాజు, డీఈవో శ్రీనివాస్, పైలట్ శివ కనకరాజు, ఆశ వర్కర్స్ ఆర్. సీతాదేవి, మడకం లక్ష్మీ పాల్గొన్నారు

## పశు దాన పంపిణీ కార్యక్రమం

**ఎటపాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో ఉన్నప్రాంతీయ పశు వైద్యశాలలో గోదావరి వరద వల్ల పశు మేత దొరకని ప్రాంతాలలో పశు కాపరులుకు ప్రభుత్వం ద్వారా అందించిన ఉచిత పశువుల దాన బస్తాలను మంగళవారం స్థానిక సర్పంచ్ కోర్స భద్రమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మాణికల వీరస్వామి, డాక్టర్ ఉంగరాల వెంకటేశ్వరరావు, కర్రీ పుత్ర రత్నం తలారి ప్రభాకరరావు, పశు తెల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/23/2025 10:49 PM Page 1






# ప్రజలకు అన్యాయం చేయడం మంత్రి అనిత రక్తంలో లేదు

## - టిడిపి నేత "కొప్పిశెట్టి"..కూటమి రథసారధులకు పాలాభిషేకం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఏనాడైతే ఇక్కడ అడుగు పెట్టారో అప్పట్నుంచి ఒక కార్యదీక్షతో వెనుకబడిన పాయకరావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆ అభివృద్ధి విషయంలో ప్రజల సహకారమే తప్ప వారికి అన్యాయం చేసే ఆలోచనలో ఏనాడూ లేరని ,అది ప్రస్తుత రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కార్యదీక్షని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేస్తున్న సందర్భంగా కూటమి నాయకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద ముందుగా పూలమాలవేసి అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలంటూ భారత ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కొన్ని పరిశ్రమలు వస్తాయని గతంలో కొంతమంది ఈ ప్రాంతంలో భూములు కొనుగోలు చేసి పరిశ్రమలు రాకుండా చేతులెత్తేసారని అన్నారు. కంపెనీలో పోటీతత్వం పెరిగి కంపెనీలు రాకుండా మధ్యలోనే వెళ్లిపోయేటట్లు కొంతమంది చేశారని అన్నారు. ఎమ్మెల్యేగా అనితమ్మ పాయకరావుపేట నియోజకవర్గం లో అడుగుపెట్టిన తర్వాత అభివృద్ధి లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజల ఆలోచన విధానాన్ని బట్టి ముందడుగు వేశారని అన్నారు. ఎకరాకు 18 లక్షలు రూపాయలు అనితమ్మ ఆనాడు రైతులు అందేటట్లు చేస్తే దాన్ని జీర్ణించుకోలేని కొంతమంది రైతులను ప్రజలను తప్పు ద్రవ పట్టించే విధంగా 2019 వ సంవత్సరంలో ప్రయత్నాలు చేశారని, వాళ్ల చరిత్ర హీనులుగా మిగిలిపోతారని వెంకటేష్ అన్నారు. జనసేన నాయకులు తోట నగేష్ మాట్లాడుతూ రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. నక్కపల్లి కేంద్రంగా స్టీల్ ప్లాంట్ ను తీసుకురావడం ఈ ప్రాంత



ప్రజలు ఊహించని పరిణామం అని, ఎంతోమందికి ఉపాధి కలుగుతుందని దానికి కృషి చేసిన రాష్ట్ర హోం మంత్రి అనిత ,ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ ,ఎంపీ సీఎం రమేష్ ల కృషి వెలకట్టలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గింజల లక్ష్మణరావు, లింగం నాయుడు, చింతలపు పద్దు, అమలకంటి అబద్ధం, దేవర సత్యనారాయణ, కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, డాక్టర్ రత్న భరత్, మెరుగు నాగేశ్వరరావు, వైబోయిన వెంకటరమణ వెలగా శ్రీనివాసరావు, కోసూరి శ్రీనివాసరావు, రమా కుమారి, మునిషా బేగం, కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ , ఏళ్ల వరహాలు, నానేపల్లి రాఘవులు, పెద్దిరెడ్డి శ్రీను, పాము గణేశ్వరరావు ,ప్రగడ వీరబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు కమిటీ శివరామకృష్ణరాజు, అయినంపూడి అప్పలరాజు, కల్లేపల్లి వెంకటపతి రాజు ,రెడ్డి వరహాలు, నల్లల నరేష్ తదితరులు ఉన్నారు.

## అమ్మవారికి 11 ప్రత్యేక చీరలు బహుకరించిన జిల్లా కలెక్టర్

**అనకాపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అమ్మవారు దసరా నవరాత్రులు ప్రత్యేక అలంకరణకు 11 చీరలను బహుకరించారు. ఆలయ మండపంలో శ్రీ చక్ర మేరువునకు పంచామృత అభిషేకాలు చేసారు. రెండవరోజు ఉచిత భోజనం విరాళాధాత ఏ సుధీర్ హేమలత, భక్తులు,అన్న సమారాదాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ టి సుధారాణి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీలు (గొల్ల బాబు)ఆలయ ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు

## గోవాడ సుగర్స్‌కు పూర్వ వైభవం తెండి

**చోడవరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



చోడవరం: సెప్టెంబరు 23 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహకార రంగంలో నడుస్తున్న గోవాడ చక్కెర కర్మాగారంను ఆర్థిక ఇక్కట్లు నుండి గట్టెక్కించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చెరకు సాగు గిట్టుబాటు అయ్యేవిధంగా వ్యవసాయ విధానాలను రూపొందించి, ఈ కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకురావాలని జనసేన చోడవరం నియోజవర్గం ఇంచార్జ్ పివీఎస్ సన్ రాజు కోరారు. చెరకు బకాయిలను సత్వరమే చెల్లించి వేలాది రైతు కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ విషయాన్ని శాసన సభలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన జనసేన పార్టీ అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణకి చోడవరం రైతులు,ప్రజలు,కర్మాగారం కార్మికులు, చోడవరం జనసేన పార్టీ శ్రేణులు తరపున ధన్యవాదాలు తెలిపారు.

## గాయత్రి అవతరంలో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గాదేవి

**చోడవరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



చోడవరం పాత బస్టాండ్ ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, సహస్ర గాజులు పూజ, హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై గాయత్రీ దేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు

## తాచేరు కాజ్వేలో విద్యార్థి గల్లంతు: కొనసాగుతున్న గాలింపు చర్యలు

**చోడవరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట వద్ద గల తాచేరు కాజ్వేలో ఓ విద్యార్థి గల్లంతయ్యాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాజు వే కొట్టుకుపోయింది. గత 40 రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో పేట గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థి ఆడారి రోహిత్ సరదాగా మంగళవారం కాజ్వే వద్దకు వెళ్లాడు.చెప్పు జారిపోవడంతో నదిలోకి దిగి కాలుజారి పడిపోయాడు. దీంతో ప్రవాహంలో కొట్టుకుపోగా సమాచారం అందుకు న్న పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. మరోపక్క గాలింపునకు వర్షం అడ్డంకిగా మారడం, కోణం జలాశయం నీరు విడుదల చేయడం తో ప్రవాహం మరింత ఉధృతంగా మారింది. అయినప్పటికీ గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గ్రామస్తులు కుటుంబ సభ్యులు సంఘటన స్థలం వద్ద వేచి ఉన్నారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి కనీసం కాజ్వే నిర్మాణానికి అయినా చర్య చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

## సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చిన వాసవిమాత

**చోడవరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



దసరా సందర్భంగా చోడవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆలయంలో సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రెండోరోజు అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదల స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కేరిని సత్కరించిన" కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నాటక పరిషత్ రాష్ట్ర డైరెక్టర్ గా విలియం కేరి నీ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఎంపిక కావడంపట్ల టిడిపి పాయకరావుపేట నియోజక వర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కష్టపడిన కార్యకర్తకు న్యాయం దక్కుతుందనడానికి విలియం కేరియే నిదర్శమని అన్నారు. సత్కరించిన వారిలో గింజల లక్ష్మణరావు ఏడిద సత్యనారాయణ, గాంధీ రాజారావు ,మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మేళ శివరామకృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

## విలేకరులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు : సిఐ జి.అప్పన్న

**పాయకరావుపేట,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



నిరంతరం వార్తలు సేకరిస్తూ సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తోన్న పాత్రికేయులపై దాడులు,దౌర్జన్యం, బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గంట్లాన అప్పన్న స్పష్టం చేశారు.మండల కేంద్రం పాయకరావుపేట లీడర్ పత్రిక విలేకరిపై మండలంలోని ఈదటం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నేమాల సత్యనారాయణ (సత్తిబాబు) దౌర్జన్యానికి ప్రయత్నించిన విషయమై నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన నియోజకవర్గ పాత్రికేయ బృందం మంగళవారం స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబును కలిసి తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఈ మేరకు ఒక వినతి పత్రం అందజేశారు. విలేకరిపై దౌర్జన్యానికి ప్రయత్నించిన ఈదటం టిడిపి నాయకుడి పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దీనిపై ప్రతి స్పందించి నసిఐ అప్పన్న మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తులు ఎంతటివారైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల పాయకరావుపేట లీడర్ పత్రిక విలేఖరి రమేష్ కు ఫోన్ చేసి బెదిరించడంతో పాటు దౌర్జన్యానికి ప్రయత్నించిన టిడిపి గ్రామశాఖ నాయకుడు నేమాల సత్తిబాబును తహశీల్దారు ఎదుట బైండోవర్ చేస్తామని సిఐ అప్పన్న జర్నలిస్టులకు హామీ ఇచ్చారు.

## అంతరాష్ట్ర వలస కార్మికులకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం

**ఎలమంచిలి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మన యాప్ ని అందులో పచ్చిమిర రాష్ట్ర వలస కార్మికుల సహాయ కేంద్రానికి అందిన ఫిర్యాదు న్నరకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కార్మిక శాఖ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి మిర్యాల వెంకట శేషగిరి బాబు ఆదేశాల మేరకు దాంబిల్లి మండలం పరిధిలోగల స్థానిక కెమికల్ కర్మాగారంలో పనిచేస్తున్న సుమారు 13 మంది వరస కార్మికులను గుర్తించి యజమాని నుండి రావలసిన బకాయిలు జీతభత్యాలను చెల్లించినట్లు స్థానిక కార్మిక శాఖ కార్యాలయం సర్వ తీసుకుని ఆ కార్మికులకు అందించారు. మంగళవారం 13 మంది వలస కార్మి కులను వారి స్వగ్రామాలకు రైలుద్వారా చేరుకునే విధంగా కార్మికశాఖ అధికారి బాలకృష్ణ చర్యలు తీసుకున్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల విరామ ప్రదేశాన్ని పరిశీలించిన డీఈవో

**నక్కపల్లి,ప్రభాతవార్త**



రాష్ట్ర రాజధాని విజయవాడ కేంద్రంగా డీఎస్సీ ఎంపికైన అభ్యర్థుల విజయోత్సవ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వెళ్లే డీఎస్సీ సెలక్టెడ్ అభ్యర్థులకు సంబంధించిన విరామ ప్రదేశాన్ని మంగళవారం ఉదయం జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు క్షుణ్ణంగా పరిశీలించారు. విరామ ప్రదేశానికి సంబంధించి నక్కపల్లి పట్టణంలో ఉన్న గురుస్ పాఠశాల ,కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు. 24 నాడు మెగా డీఎస్సీ లో ఎంపిక కాబడిన ఉపాధ్యాయ అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులతో విశాఖపట్నం నుండి బయలుదేరుతున్న సందర్భం గా వారి అందరికీ నక్కపల్లిలో 2000 మందికి భోజనము ఏర్పాట్లును ఇక్కడ చేస్తున్నామని ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ ఏర్పాట్లు విషయమై ముందుగా పలువురు ఎంఈవోలు, సంబంధిత విద్యాశాఖ సిబ్బందితో మాట్లాడారు. పాయకరావుపేటలో వారికోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించినారు. మధ్యాహ్నము మండల విద్యాశాఖ అధికారి నక్కపల్లి వారి కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు ,మండల విద్యాశాఖ అధికారులు, సిఆర్ఎంటిలు తో సమావేశము నిర్వహించి తగు సూచనలు చేశారు. 25న ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అమరావతిలో జరుగుతున్న విజయోత్సవ సభకు ఎంపికైన ఉపాధ్యాయులు అందరూ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమము జయప్రదం చేయుటకు అందరి సహాయ సహకారములు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు, ఎంఈఓ లు నరేష్ దొర ప్రిన్సిపాల్ సలీం ప్రధానోపాధ్యాయులు నూకరాజు , ఎలమంచిలి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస రావు తోపాటు కేజీబీవీ బాధ్యులు మాసా దేవి ఉన్నారు.

## స్వామిత్వ సర్వేను పరిశీలించిన ఎండిఓ "మీనా కుమారి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**




ఎస్. రాయవరం. మండలంలో గల పలు గ్రామ పంచాయతీలలో ఎంపిడిఓ పి. మీనాకుమారి, డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ కలసి మంగళవారం స్వామిత్వ సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. మండలంలోని జెవి పాలెంలో ఎంపిడిఓ స్వామిత్వ సర్వే ను పరిశీలించి ప్రభుత్వ నిబంధనలు మేరకు సర్వే చేయాలని ఆదేశించారు. దార్ల పూడి ,భీమవరం,ధర్మవరం పంచాయతీ లలో డిప్యూటీ ఎంపిడిఓ పర్యటించి పారిశుధ్య పనులు అమలు ను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శి లకు సూచించారు.

## పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుపై ఎంపీడీవో "దెందుకూరి" విచారణ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వృద్ధాప్య పింఛన్ కోసం గొడిచర్ల గ్రామానికి చెందిన వృద్ధురాలు పి జి ఆర్ ఎస్ లో చేసిన ఫిర్యాదు పై ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు మంగళవారం గ్రామంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామరాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ లో వచ్చిన వినతి మేరకు చేపట్టిన విచారణ నివేదిక జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, కార్యదర్శి కిరణ్, తదితరులు ఉన్నారు.

## శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎండిఓ" దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని దేవవరం సచివాలయం పరిధిలో ఉన్న పలు వార్డుల్లో మంగళవారం ఉదయం జరుగుతున్న శానిటేషన్ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో మాట్లాడారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని, కార్యదర్శితో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, కార్యదర్శి లు ఉన్నారు. అనంతరం సచివాలయాన్ని పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రజలతో అధికారులు చర్చ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

స్టీల్ ప్లాంట్ విషయమై ఈ నెల 27వ తేదీన జరిగే ప్రజాభిప్రాయ సేకరణ విషయంలో ప్రజల యొక్క పరిస్థితులు తెలుసుకునేందుకు తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి ఆధ్వర్యంలో గ్రామాల్లో మంగళవారం ముఖాముఖిగా మాట్లాడారు. మండలం లోని చందనాడ పంచాయతీ, తమ్మయ్యపేట గ్రామం లో ఉన్న నిర్వాసితులు ,రైతులు, ప్రజలతో మాట్లాడారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్యాకేజీ విషయమై చర్చించారు. తాసిల్దార్ తో పాటు సిఐ కే. కుమార్ స్వామి, ఎస్సై సన్నీ బాబు ,సర్పంచ్ తల్లా భార్గవ్, ఎంపీటీసీ గంట తిరుపతిరావులు ఉన్నారు.

## ప్రధాని మోడీ..ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు పాలాభిషేకం

**చోడవరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



కూటమినేతల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్‌కు చోడవరం పట్టణంలో ఘనంగా పాలాభిషేకం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబులను నాలుగు నుంచి రెండు శాతంకు తగ్గించడం ద్వారా సుమారు 400 రకాల వస్తువులకు పన్నులు తగ్గించిన కారణంగా చోడవరం మండలంలో కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కూటమి నాయకులు నాయకులు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు కందర్ప రమణమూర్తి మాట్లాడుతూ జివిస్టి తగ్గించడం వలన పేద మధ్యతరగతి కుటుంబాల వారికి ఆర్థికంగా చేయూతనివ్వడంతో ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, మజ్జి గౌరీ శంకర్, మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణ (పెదబాబు), టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు ఎర్రంశెట్టి చిన్న, హాస్పిటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు మూలి నాయుడు, టిడిపి యువ నాయకుడు కోటేశ్వరరావు, శివాలయం చైర్మన్ సురేష్, ఎంపీటీసీ కొట్టాపు రూపా దేవి చిన్న, మాజీ ఎంపీటీసీ పొట్నూరు మనితల్లి అప్పలరాజు, జోగి నాయుడు, గూనూరు బుజ్జి, బాలికోనత పాఠశాల చైర్మన్ సత్య సత్తిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన..

### - యువతను అభినందించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్

**ఎలమంచిలి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**





పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్నారు సేవా పక్షోత్సవాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భముగా నిర్వహిస్తున్న పక్షోత్సవాలలో భాగంగా ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత పాల్గొని నలుగురికి ఉపయోగపడే విధంగా రక్తదానం చేయడం విధంగా రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆడారి చిన్న, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శివ,మల్ల కొండబాబు, పిట్టా దాసుబాబు, సుందరపు బాబ్జి, ఎల్లపు శేషు, బొడ్డేటి సురేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపిక

**ఎలమంచిలి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎందుకయ్యారని టైక్వాండో కోచ్ సత్యనారాయణ తెలిపారు. అండర్ 19 బాలుర విభాగంలో నాగిరెడ్డి మోహిత్, అండర్ 17 బాలికల విభాగంలో ఎం. హర్షిత, గాయత్రి ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు పరవాడ, గోపాలపట్నం ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో వీరు పాల్గొని జిల్లా స్థాయిలో బంగారు పతకాలు సాధించడంతో ముగ్గురు క్రీడాకారులకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కింది అన్నారు. అక్టోబర్ నెల లో కడప లో జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఈ ముగ్గురు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఎలమంచిలి టైక్వాండో క్లబ్ సభ్యులు, పాఠశాలల అధ్యాపకులు అభినందించారు.

## తిరుమలలో భూలోకమాంబ మహిళల భజన బృందం..

**ఎలమంచిలి సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



పట్టణంలోగల భూలోకమాంబ మహిళా భజన బృందం తిరుమలలో పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి ప్రోత్సాహంతోనే తిరుమలలో ఇంతటి అవకాశం దొరికిందని భూలోకమాంబ మహిళా భజనబృందం సభ్యులు తెలిపారు.

## పంట నమోదు వేగవంతం జరగాలి..

**ఎలమంచిలి,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



మండలంలో తేరువుపల్లి, పురుషోత్తపురం, రుక్మిపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా రైతు సోదరులు ముఖ్యంగా ప్రతి ల్యాండ్ పార్సెల్ నెంబర్ పంట నమోదు చేసుకునే లాగా ఉండాలని తద్వారా ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగిన పంట కొనుగోలు చేసిన ఇన్సూరెన్స్ కవర్ అవ్వాలన్న పంట నమోదు అనేది చాలా కీలకమని అక్టోబర్ మొదటివారంలోగా ఈ ప్రక్రియ వేగవంతం జరగాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జాహ్నవి అన్నారు.మండలంలో యూరియా కొరత లేదని ఎలమంచిలి, షేఖలపాలెం ఏటికొప్పాక కృష్ణాపురం గ్రామాలలో ప్రతి రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని ఇప్పటికి 40 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. పురుగు మందులు ఒక ఎకరానికి 200 లీటర్ల ముందు ద్రావణాన్ని పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి నారాయణరావు, గ్రామ రెవెన్యూ అధికారి పార్వతమ్మ, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు జాతీయ రహదారి సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్. రాయవరం గ్రామానికి చెందిన సోమిరెడ్డి నాగేశ్వరరావు ద్విచక్ర వాహనంపై అడ్డరోడ్ నుంచి ఎలమంచిలి వైపు వస్తుండగా అదుపుతప్పిన ఐసర్ వ్యాను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.! ఈ ప్రమాదంలో గాయపడిన నాగేశ్వరావుని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందు మృతి చెందినట్లు సిఐ ఎల్. రామకృష్ణ తెలిపారు. ఎస్సై విభీషణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్య వంతులే: "కొప్పిసెట్టి"




**నక్కపల్లి, ప్రభాతవార్త**

సమాజంలో మహిళలు ఆరోగ్యవంతులుగా ఉంటే ఆ కుటుంబం అంతా సంపూర్ణ ఆరోగ్యం తో ఉన్నట్లేనని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిసెట్టి వెంకటేష్ అన్నారు. భారత ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనతో స్వస్థ నారి స్వశక్ పరిహార అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక 50 పడకల ఆసుపత్రిలో మంగళవారం ఉదయం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరంతో పాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో మహిళలు చాలా బలహీనులని వారి బలహీనతలను దృష్టిలో పెట్టుకొని వారిని బలవంతులుగా సంపూర్ణమైన ఆరోగ్యం గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఎటువంటి ఆరోగ్య సూత్రాలు పాటిస్తే బాగుంటుంది అనేది పూర్తిస్థాయిలో తెలియజేసేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వెంకటేష్ అన్నారు. మహిళలు సంపూర్ణమైన ఆరోగ్య సాధిస్తే ఆ కుటుంబ వర్ధిల్లుతుందని, అందుకోసమే ప్రత్యేకంగా మహిళల ఆరోగ్య భద్రతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిపెట్టాయని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవంతంపై వైద్యులు మహిళలు కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఆసుపత్రి సూపరెండెంట్ అనూష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు, మార్కెట్ ఛైర్మన్ దేవర సత్యనారాయణ ,డాక్టర్ శిరీష, ఇషాక్, రవి కిరణ్, ఈశ్వర్ ప్రసాద్, లోహిత ,సునీల్ సురేష్, స్టాఫ్ హెడ్ నర్స్ వరలక్ష్మి, స్వాతి, ఫారసిస్ట్ ఇమామ్, కూటమి నాయకులు వెలగా శ్రీనివాసరావు, కోసూరు శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## గ్రంధాలయానికి పుస్తకాలు అందజేత



**నర్సీపట్నం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త**

నర్సీపట్నం శాఖా గ్రంథాలయానికి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న అభ్యర్థులకు లక్నో డీజీపీ కిల్లాడ సత్యనారాయణ పంపించిన పుస్తకాలను నర్సీపట్నం టౌన్ ఎస్సై జి. ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా గ్రంథాలయాధికారి పి. దమయంతికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే మాకు అన్న విధాలుగా సహాయసహకారాలు అందిస్తున్న కిల్లాడ సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. యువతీ యువకులకు రాబోయే పోటీ పరీక్షలలో విజయం సాధించాలని, ఉ న్నతమైన స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్ఎ(సోషల్) సిహెచ్.రాము మాట్లాడుతూ తాను కూడా ఈ గ్రంథాలయంలో చదువుకొని ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డానని అన్నారు. టౌన్ ఎస్సై ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమంకు తనకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు ఎటువంటి సహాయం కావాలన్నా తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. సమయం వృధా కాకుండా చదివి రాబోయే పరీక్షలలో మంచి విజయం సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకర్, పాఠకులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు

### - ప్రశ్నించిన వారిపై అత్యాయత్నం .. ఆర్డీవోకు ఫిర్యాదు



**నర్సీపట్నం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ఉడతపల్లి జానకిరామ్ ఫిర్యాదు చేశారు. నర్సీపట్నంలో ప్రసిద్ధి చెందిన సంకేసరి కాప్టిస్ట్ చర్చిన సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరుగుతున్నాయని విదారణ జరపాటన్ పిటీషనర్ ఉడతపల్లి జానకిరామ్ (జాన్) పిర్యాదు చేశాడు. ఆదివారం చర్చిలో జనరల్ బాడీ నిర్వహిస్తుండగా చర్చిలో భక్తులు సమర్పిస్తున్న కానుకలు కోర్టు కేసుల్లో ఉన్న స్థలాలు అవతల వ్యక్తులతో కుమ్మక్కై దేవాలయానికి సంబసభ మ్మ దుర్వినియోగం చేస్తుం చేస్తున్నారని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న నవీన్ కుమార్ (బబ్బు) నెల్లూరు నిచ్చల్ రాజన్. కి రంబిత్ కుమార్, చొప్ప రోహిణి రోజ్(జాజి) నెల్లూరి వారాన (స్థితి) అనేవారు మూకుమ్మడిగా నాపై అత్యాయత్నం చేశారు. తరచుగా చర్చ్ లో జరుగుతున్న అక్రమాలు అవినీతి ఏకచత్రాధిపత్యం నియ వ్యవహారం ప్రశ్నిస్తుండడంతో నన్ను పంపాలనే ఉద్దేశంతో బాడి చేశాడని వీరి పై చర్యలు తీసుకోవాలని దక్షర ఆర్థిక పట్టణ పోలీస్ స్టేషన్లోని ఫిర్యాదు చేశామని జానకిరామ్ (జాన్ విలేకరులకు తెలిపారు. గతంలో అప్పటి పోలీసు వారు వీరిపై చర్యల్లో భాగంగా అప్పటి ట్రెజరర్ పిల్లి దేవానంద్ ఏది సంవత్సరాల నుండి చచ్చి అభివృద్ధి కొరకు భక్తులు సమర్పిస్తున్న చర్చ ప్రజాదనాన్ని 2 కోట్లకు పైగా తన ఇంటికి తీసుకెల్లి చచ్చి పేరున ఉన్న ఆట్లో చేయకుండా ఈ మొత్తం సొమ్ము తో రకరకాల వ్యాపారాలు నిర్వహించి చర్చికి నష్టం కలిగించారని తెలిపారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చి పెద్దలుగా చెప్పుకుంటున్న వారు సంఘానికి వచ్చే కానుకలను దుర్వినియోగపరుస్తున్నారని గత సంవత్సరం అప్పటి ట్రెజరర్ పిల్లి దేవానంద్ ఎటువంటి రికార్డులు మెంటల చేయకుండా ఇంటి దగ్గరే 10 సంవత్సరాలు ఉంచుకొని ప్రజలు సమర్పించిన కానుకలను దుర్వినియోగం చేశారని ఫిర్యాదు చేయగా పోలీసుల సమక్షంలో కేవలం రూ.55 లక్షలు మాత్రమే జమా చేశారన్నారు. మిగతా సొమ్ము ఒక కోటి 95 లక్షలు ఇంకా వేయాల్సి ఉండగా సంఘ పెద్దలుగా చెప్పుకుంటున్న వారందరూ కుమ్మక్కై భక్తులు సమర్పించిన కానుకలు బ్యాంకులో జమ చేయలేదని ఫిర్యాదు చేశారు. చర్చికి భక్తుల సమర్పిస్తున్న కానుకలు కు ఎలాంటి ఆడిట్ జవాబుదారి గానీ, లెక్కలు గానీ, బిల్లులు గానీ ఓచర్లు, తీర్మానాలు లేకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు పదిమందితో కలిసి నిర్ణయాలు తీసుకోవడం తప్ప సంఘానికి ఇంత వరకు వివరాలు తెలియజేయలేదన్నారు. కానుకలకు సంబంధించి రికార్డులన్నీ కూడా 450వుంది సంఘ సభ్యులకు పూర్తి స్థాయిలో చెక్కులు అప్పగించి ఈ సొమ్మును కూడా చచ్చి అకౌంట్లో మ చేయించాలని కోరారు తనపై దాడి చేసి గాయపరిచిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని, ఈ సంఘటనపై నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని చర్చిలో జరుగుతున్న ఆర్థిక అవకతవకలపై పూర్తిస్థాయి రెవెన్యూ విచారణ. పోలీస్ విచారణ జరిపి, తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని పిటిషనర్ కోరారు.

## బెల్ట్‌షాపుల్లో పట్టుబడ్డ అక్రమ మద్యం

### - చింతూరు ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మీ నేతృత్వంలో దాడులు



**ఎటపాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు కొనసాగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని చింతూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మి హెచ్చరించారు. ఈ మేరకు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు ఎటపాక మండల పరిధిలో పలు గ్రామాల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు మంగళవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పురుషోత్తపట్నం గ్రామం సెయింట్ ఆన్స్ పాఠశాల ఎదురుగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న కొప్పు అలివేలు అనే మహిళ వద్ద 50 మద్యం సీసాలు పట్టుబడటంతో అరెస్టు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మి తెలిపారు. అంతేకాకుండా ఇటీవల నెల్లిపాక గ్రామంలో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు బెల్ట్ షాపు నిర్వాహకులైన మారంపల్లి చంద్రావు, చింత ఏడుకొండలు, బొమ్మగాని నాగేశ్వరరావు అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి 95 మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నట్లు సీఐ విజయలక్ష్మీమీడియాకు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వర్టు బ్రిడ్జి నిర్మించండి సారూ..

**గూడెం కొత్తవీధి,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పంచాయతీ పరిధిలోగల చుక్కగొయ్యి గ్రామంలో సుమారు 20, బొడ్డుమానుపాకలు గ్రామానికి చెందిన 20 కుటుంబాల ఆదివాసి పి వి టి జి కుటుంబాలు 50 ఏళ్లుగా జీవిస్తున్నారు. ఈ రెండు గ్రామాల్లోని కలుపుతూ గతంలో ఉపాధి హామీ పథకంలో రహదారిని నిర్మించుకున్నారు. బొడ్డమానుపాకలు,చుక్క గొయ్యి గ్రామానికి మధ్యలో ఒక కల్వర్టుని సొంత నిధులతో ఏర్పరచుకోగా గత ఏడాది వర్షాలకు కల్వర్టు కొట్టుకుపోయింది.అత్యవసర ఆసుపత్రి కొరకు రాకపోకలు చాలా ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.అధికారులు స్పందించి కల్వర్టు బ్రిడ్జ్ నిర్మించాలని వేడుకుంటున్న గ్రామస్తులు వంతల లచ్చు బొడ్డుమానుపాకలు,చుక్క కొయ్య గ్రామస్తులు తెలిపారు.

## వైద్య శిబిరంలో 420 మందికి ఆరోగ్య తనిఖీలు

### - డిసిహెచ్ఎస్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఎం నీలవేణి

**చింతపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



స్వస్ట్ నారి శశక్తు పరివార్ అభియాన్ వైద్య శిబిరాల్లో మహిళలకు ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ ఎం నీలవేణి అన్నారు. మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రి వైద్యులు మెగా స్వస్త్ నారి శశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని స్థానిక జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య ప్రారంభించారు. వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ సబ్బవరపు వాసవి, డాక్టర్ వాకా రమేష్, డాక్టర్ వందు శ్రీకాంత్, డాక్టర్ లాలం చందన, డాక్టర్ కే సాహితి, డాక్టర్ బి లావణ్య, డాక్టర్ గంటా ప్రభావతి, డాక్టర్ డి అనూష, డాక్టర్ చంద్రశేఖర రావు, ఫిజియోథెరపీ కె సరోజినీ 420 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసి హెచ్ఎస్ మెడికల్ సూపర్నెంట్ మాట్లాడుతూ ఈ శిబిరాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు మహిళలకు పూర్తిస్థాయి ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నారు. మహిళలకు ఆరోగ్య స్థితిని తెలుసుకునేందుకు ఈ వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జల్లి హరియా రాణి, సాగిన దేవుడమ్మ,కవడం ఈశ్వరరావు, టిడిపి గ్రామకమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థిని విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యం

**చింతపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, విద్యార్థినీ విద్యార్థుల పాత్ర దేశ అభివృద్ధికి ముఖ్యమని ఈగల్ టీం ఇన్స్ పెక్టర్ ,డి నాగార్జున,అన్నారు. ఈ మేరకు ఐ జి పి ఆకే రవి కృష్ణ, ఈగల్ ఎస్ పి. కే నగేష్‌బాబు ఆదేశాల మేరకు అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు" డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం ఈగల్ టీం చింతపల్లి ఇన్స్పెక్టర్ డి నాగార్జున మంగళవారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలు (డ్రగ్స్) గంజాయి వంటి వాటికి యువత/విద్యార్థులు దూరం గా ఉండాలని సూచించారు. గంజాయి మత్తు పదార్థాలు తీసుకుని జీవితాలు నాశనం చేసుకుంటు న్నారని అన్నారు. ఈ క్రమంలో వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అలాగే గంజాయి పండించిన, రవాణా చేసిన, కలిగి ఉన్న, వారికి సహకరించిన, ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని, ఈ మేరకు వాటికి దూరం గా ఉండాలని ఆయన హెచ్చరించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, "డ్రగ్స్ వద్దు బ్రో " అనే నినాదంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జూని యర్ కళాశాల చింతపల్లి ప్రధానోపాధ్యాయులు కే గోవిందరావు మరియు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు సుమారు 300 మంది పాల్గొన్నారు.

## వంపూరు గంగులయ్యకు పలువురు శుభాకాంక్షలు

**చింతపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



విజయవాడలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జానపద కళలు సృజనాత్మకత అకాడమీ ఛైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ పాడేరు ఇన్చార్జి డాక్టర్ ఒంపూర్ గంగులయ్య కు అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగులయ్య మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆయన అభివృద్ధికి ఎల్లప్పుడు జనసేన పార్టీ జనసైనికులుగా తాము వెంట ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వంచుల పంచాయతీ ఉపాధ్యక్షులు గుండ్ల రఘువంశి, వంచుల పంచాయతీ ప్రధాన కార్యదర్శి పాంగి శ్రీను రింతాడ పంచాయతీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ ,బ్రహ్మాజీ ,చింతపల్లి జనసేన నాయకులు సూర్ల వీరేంద్ర, గాజుల శ్రీను ,పోతుకూరి జయరాజు పాల్గొన్నారు

## కొత్త గర్భవతులను రిజిస్ట్రేషన్ చేయండి.. సి.డి.పి.ఓ. సుజాత

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**



గ్రామాల్లో కొత్త గర్భవతులను ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ చేయాలని అంగన్వాడీ వర్కర్స్ కు సి. డి. పి. ఓ. సుజాత సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి కార్యాలయంలో ప్రాజెక్టు స్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా సి. డి. పి. ఓ సుజాత మాట్లాడుతూ ప్రతీ కేంద్రంలో ఎత్తులు,ఎరువుల నమోదులో జాప్యం చేయరాదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలకు ఇచ్చే ప్రోత్సాహంతో బాటు వైద్య సేవలపై మరింత అవగాహన కల్పించా లన్నారు. ఫ్రీ స్కూల్ చిన్నారులు, వారి తల్లిదండ్రులుతో ఫోటోలు తీసి అప్ లోడ్ చేయాలని సూచించారు. మినీ అంగన్వాడీ కేంద్రాల వర్కర్స్ నుండి ప్రధాన. కేంద్రాలు వర్కర్స్ గా ప్రమోషన్ పై 17 మంది వివరాలను జిల్లా పి డి. కార్యాలయానికి ఇస్తున్నట్లు సి. డి. పి. ఓ అన్నారు. ఈ శ్రమ్ కార్డులు, అభయ్ కార్డులు జిరాక్స్ కాపీలను ఇవ్వాలని సి. డి. పి. ఓ అన్నారు. మినీ వర్కర్స్ ధ్రువపత్రాలను సూపర్ వైజర్స్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో సి. డి. పి. ఓ సుజాత, సూపర్ వైజర్స్ వీరయ్యమ్మ, అమ్మిరాజు, యు. డి. సి. సత్యకుమారి, బి. పి. ఏ సోను, డి. ఇ. ఓ చక్రవేణి, 101 మంది వర్కర్స్ పాల్గొన్నారు.

## ఆదివాసీలను అడవి నుండి గెంటివేతకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

### - అరణ్య గర్జన యాత్రలో సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పల నరస ఆరోపణ

**చింతపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



మన్య ప్రాంతం నుండి ఆదివాసీలను గెంటి వేసేందు కు కేంద్ర, రాష్ట్రాలలోని కూటమి ప్రభుత్వాలు కుట్ర పూరితం గా ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్ట్ కు అనుమతులు ఇచ్చాయని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి అప్పలనరస అన్నారు. చింతపల్లి మండలం లోని సమగిరి గ్రామంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ అధ్యక్షతన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులకు వ్యతిరేకంగా మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అరణ్య గర్జన సమావేశంలో అప్పలనరస మాట్లాడుతూ ఆదివాసీలను అడవి నుండి గెంటివేసేందుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇచ్చా యని ఆరోపించారు. ఆదివాసీలు, స్థానిక ప్రజలతో కలిసి ఈ కుట్రను భగ్నం చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. చిన్నయ్య పడాల్ మాట్లాడు తూ ఎర్రవరంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో గత ప్రభుత్వానికి, నేటి ప్రభుత్వానికి పెద్ద తేడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొర్ర త్రినాథ్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, సింహాద్రి, వరహాలు బాబు, అధిక సంఖ్యలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## 27న జరిగే అరణ్య గర్జన మహాసభను విజయవంతం చేయాలి

**హుకుంపేట, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త**



హైడ్రోప్రోవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదిత ఒప్పందాలను రద్దు చేయాలని జరిగే అరణ్య గర్జన మహాసభను విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం హైడ్రోపవర్ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం మండలంలోని రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర పాల్గొని మాట్లాడుతూ హుకుంపేట మండలం మజ్జవలస గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదిత ఒప్పందాలు రద్దు చేయాలనీ 27న జరిగే అరణ్య గర్జన సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు కె.లోకనాదం హాజరౌతున్నట్టు తెలియజేశారు. ఆదివాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలనీ కోరారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా సహాయకార్యదర్శి టి. కృష్ణారావు, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటి కన్వీనర్ మజ్జి సురేష్ కుమార్,కో కన్వీనర్ మజ్జి.కృష్ణంరాజు ఆదివాసీ మహిళా సంఘం సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి, శింబోయి పరశురాం భూర్జ ఉపచర్పంచ్ దోనేరు రాము పోరాటకమిటి సభ్యులు గిరిజన సంఘం మండల నాయకులు వి లక్మన్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యంపై కేసు నమోదు



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**

జడ్డంగి గ్రామ వాల్మీకి నగర్ కు చెందిన కమలాబత్తుల వీరదుర్గ ( 20) సం. అనే యువతి ఈనెల 21 తేదీ మధ్యాహ్నం నుండి కన్పించడం లేదని జడ్డంగి పోలీస్ స్టేషన్ కు 22 తేదీన మేనత్త ముదుసు లక్ష్మీవజ్రం పిర్యాదు చేసినట్లు మహిళా ఏ. ఎస్. ఐ. వి. ఏ. ఆర్ లత తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని లత అన్నారు. యువతి సమాచారం తెలిస్తే వెంటనే జడ్డంగి ఎస్. ఐ నంబర్ 9440900766 కు తెలుపవచ్చునని వెల్లడించారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు నిరసన

**పాడేరు,సెప్టెంబర్23,ప్రభాతవార్త**



రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు అల్లూరి జిల్లా పాడేరు మండలం ఎంపీడీవో ఆఫీస్ వద్ద నల్ల రిబ్బన్లతో విధులకు హాజరై నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా జేఏసీ నాయకులు లకే నానిపాత్రుడు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల శాఖ మంత్రి డోల వీరాంజనేయ స్వామి చేసిన వ్యాఖ్యలు గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులను బాధకు గురిచేసిందని, గత ఆరేళ్లుగా గ్రామస్థాయిలో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పలాలను మరియు సేవలను ప్రజలకు అందిస్తున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను సంబంధిత శాఖ మంత్రిగా పరిష్కరిస్తారని ఆశతో ఎదురుచూస్తున్న ఉద్యోగుల పట్ల ఈ విధమైనటువంటి వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని వెంటనే మంత్రి మాట్లాడిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మరియు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తారని కోరుతున్నామని ఒక ప్రకటనలో తెలిపారు, అలాగే పాడేరు మండల జే ఏ సి కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా సి హెచ్ అనిల్, కార్యదర్శి గా కే.లక్ష్మీనాయుడు, కోశాధికారిగా పీ. నాగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర జే ఏ సి సభ్యుడు పీ. సింహాచలం, జిల్లాజే ఏ సి స్టీరింగ్ కమిటీ సభ్యులు పూజారి సత్యవతి, లకే సత్యనారాయణ, పాంగి సత్యారావు, వి వి ఎస్ కుమారి, యు నరేష్, శెట్టి బుల్లిబాబు, కే. గణపతి రాజు, వి .కృష్ణమూర్తి, మోహన్, డేవిడ్, ప్రవీణ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గున్నారు,

## ఈనెల 27న అరణ్య గర్జనసభను జయప్రదం చేయాలి

**అరకు రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**




హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాల జీవో నెంబర్ 13, 51 తక్షణమే రద్దు చేస్తూ అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27 వ తేదీన హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ మజ్జివలసలో అరణ్య గర్జన సభ ఆదివాసి గిరిజన సంఘం హైడ్రోపార్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఆదివాసి ప్రజానికం వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని అరకు వేలిలో హైడ్రోజన్ వ్యతిరేక పోరాట కమిటీ బస్కి కన్వీనర్ బురిడీ దశరథ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఆదివాసి ప్రాంతం ఐదో షెడ్యూల్ భూభాగంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం బడా కార్పొరేట్ అదాని, నవయుగ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని ఆగ మేగాల మీద 2025 ఫిబ్రవరి 22 న జీవో నెంబర్ 31, 2025 జూన్ 30న జీవో నెంబర్ 51 జారీ చేశారని, జీవో నెంబర్ 31 లో చట్టం వలస గుజ్జలి కేంద్రంగా 2300 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం ఎగువ దిగువ నాలుగు డ్యాములు 177 అడుగుల ఎత్తులో నిర్మాణానికి బడా కార్పొరేట్ కంపెనీ నవయుగకి అనుమతి ఇచ్చారని, జీవో నెంబర్ 51లో పెద్దకోట రాయివాడ కేంద్రంగా 1800 మెగావాట్ల కరెంటు ఉత్పత్తి కోసం 180 అడుగుల ఎగువ దిగువ డ్యాములు నిర్మాణానికి బడా కార్పొరేట్ అదాని కంపెనీకి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, కేంద్ర ప్రభుత్వం ఆగమేఘాలమీద కేంద్ర పర్యావరణ అనుమతులు జారీ చేసిందని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌పోరాట కమిటీ నాయకులు పాణి, నాగేశ్వరరావు, ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బుజ్జిబాబు, మండల నాయకులు ముకుంద్, సహదేవ్, పిసా కమిటీ నాయకులు జగన్నాథం, కాఫీ రైతు సంఘం మండల కార్యదర్శి గురుమూర్తి, కార్మిక సంఘం నాయకుడు నాని బాబు, ఆదివాసి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు జోషి, సిపిఎం మండల కార్యదర్శి రామారావు, ఆదివాసి యువజన సంఘం నాయకులు అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గంగులయ్యకు అభినందనలు తెలిపిన జనసేన నాయకులు

**గూడెం కొత్తవిధి,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



ఏపీ రాష్ట్ర జానపద మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్‌గా డాక్టర్ వంపూరు గంగులయ్య పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవం కార్యక్రమం విజయవాడలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి గూడెం కొత్త వీధి మండల సంకాడ పంచాయతీ జనసేన అధ్యక్షుడు ఊలం ఈశ్వర్, రింతాడ పంచాయతీ జనసేన అధ్యక్షులు గబులంగి గణేష్,కోశాధికారి సాగిన బ్రహ్మాజీ పడాల్ మరియు అనిల్,పాంగి శ్రీను,వంచుల కార్యదర్శి దుచ్చరి కోటేశ్వరరావు,జర్త బాబురావు, సాగిన రాజుపడాల్,దేశగిరి వీరన్న పడాల్,వంతల రాజబాబు జానపద కళలు అకాడమీ ఛైర్మన్ గా వంపురి గంగులయ్య పదవి స్వీకరణ మహోత్సవంలో పాల్గొని సంకాడ రింతాడ పంచాయతీ ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వరిపంటకు నానో యూరియ ఎంతో మేలు

**గూడెం కొత్తవీధి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



మండలంలో కొట్నాపల్లి,సంకాడ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి గూడెం కొత్త వీధి మండల వ్యవసాయ అధికారి డి గిరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో వరి పంటలో చీడ,పీడాల నివారణ కోసం ఎరువులను యాజమాన్య పద్ధతిలో ఉపయోగించాలని తెలిపారు. ప్రధానంగా యూరియా కి బదులుగా నానో యూరియా ఉపయోగాలు ఎక్కువ అని జీవన ఎరువులైన ఫాస్పరస్ సొల్యూబలైజింగ్ బాక్టీరియా, పోటాష్ రిలీజంగ్ బాక్టీరియా ద్వారా ఉపయోగాలు ఉన్నాయని అదేవిదంగా వరిలో ఆకుముడత పురుగు అక్కడక్కడా కనిపిస్తుందనీ దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పి పౌడర్ పిచికారీ చేయవలసిందిగా రైతులకి జెసామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సహాయకులు సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలు శాశ్వత బేస్ క్యాంప్ ఏర్పాటు

### - డీఎఫ్ఓ వైవి నరసింహారావు



**చింతపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

పెదవలస రేంజ్ పరిధి సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలు శాశ్వత బేస్ క్యాంప్ ఏర్పాటు చేశామని చింతపల్లి డివిజినల్ ఫారెస్ట్ అధికారి వైవి నరసింహారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలు తవ్వకాలను కట్టడి చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల క్వారీలో అక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని అటవీశాఖ ఉద్యోగులను ఈ సందర్భంగా అప్రమత్తం చేశామన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా గతంలో రంగురాళ్ల తవ్వకాలను ప్రోత్సహించిన నలుగురు వ్యాపారులపై బైండోవర్ కేసులు పెట్టామన్నారు. అలాగే జీకే వీధి పోలీసులకు అటవీశాఖ ఫిర్యాదు చేయడంతో 14 మంది వ్యాపారుల పై, కూలీలపై కేసులు పెట్టారన్నారు. తవ్వకాలపై మైదాన ప్రాంత రంగురాళ్ల వ్యాపారుల పాత్ర పై విచారణ చేపట్టి మైదాన ప్రాంతాలకు చెందిన వ్యాపారులపై బైండోవర్ కేసులు పెడతామన్నారు. నర్సీపట్నం కి చెందిన ముగ్గురు, తుని ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యాపారులకు నోటీసులు జారీ చేశామన్నారు. క్వారీ ప్రాంతాన్ని పూర్తిగా నిషేధించామని వారి వద్దకు ఎవరు వచ్చినా కఠిన చర్యలు తప్ప వని, పరిసర ప్రాంతాల్లో 140 సెక్షన్ అమల్లో ఉందని క్వారీ వద్ద తవ్వకాలు నిర్వహించడం వల్ల కలిగే ప్రమాదాలు నష్టాలను అటవీ శాఖ ఉద్యోగులు గిరిజనులకు అవగాహన క్యాంపు నిర్వహిస్తున్నారన్నారు. దసరా ఉత్సవాలు నేపథ్యంలో క్వారీ వద్ద తవ్వకాలు నిర్వహించే అవకాశం ఉందని అందువల్ల అదనపు సిబ్బంది క్వారీ వద్ద ఏర్పాటు చేశామన్నారు.

## స్వస్థనారీ స్వశక్తి అభియాన్ కార్యక్రమాలు విజయవంతం..!

**కూనవరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



కూనవరం మండలంలోని కూనవరం, కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాలు మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వైద్యాధికారులు డాక్టర్ రాజీవ్, డాక్టర్ శ్రీనివాసమూర్తి దొర ఆధ్వర్యాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో గర్భిణీ స్త్రీలు, యుక్త వయస్సు బాలికలు, బాలింతలు, వృద్ధులు పాల్గొన్నారు. వీరికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి నిర్వహించారు. కూనవరం పీహెచ్సీలో నిర్వహించిన కార్యక్రమాలలో మండల పరిషత్ అధ్యక్షురాలు పాయం రంగమ్మ, స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, వైద్యాధికారి డాక్టర్ నవ్య పాల్గొన్నారు. అలాగే కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కూటూరు వైద్యాధికారితో పాటు పాయం సీతారామయ్య, హెల్త్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్పిలు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## మైన్స్ లీజు కొనసాగించాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన కార్మికులు



గరివిడి సెప్టెంబర్,23 ప్రభాతవార్త

మైన్స్ లీజు కొనసాగించి తమకు పని కల్పించాలని కోరుతూ దేవాడ, సదానంద పురం గని కార్మికులు రిలే నిరాహారదీక్షలకు ఉపక్రమించారు. గత నాలుగు దశాబ్దాలుగా గనుల్లో పనిచేస్తూ జీవనాన్ని సాగిస్తున్న కార్మికులకు లీజు కాలం పూర్తిఅయ్యింది. పని లేదని యాజమాన్యం తొలగింపు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గని లీజుని కొనసాగించాలని కోరుతూ శ్రమ జీవులు మంగళవారం నుండి నిరాహార దీక్షలు చేపట్టారు. గని లీజు కొనసాగించ పోతే తమ బతుకులు వీధిన పడతాయని, కుటుంబాలు దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటుయని వారు మొర్రో అంటున్నారు. ఉపాధికి దూరమై ఆకలితో పస్తులు జీవితాలు గడపాల్సిన పరిస్థితి ఉత్పన్నమైందని శ్రమ జీవులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టివి రమణ, సీటు జిల్లా ఉపాధ్యక్షుడు అంబళ్ల గౌరినాయుడులు మాట్లాడుతూ మైనింగ్ లీజు కొనసాగింపు ఉత్తర్వులు ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలని కోరారు. కార్మికుల బతుకులతో ప్రభుత్వం ఆడుకుంటే సహించేది లేదనివారన్నారు. ప్రభుత్వం లీజు కొనసాగింపు ఉత్తర్వులు ఇచ్చే వరకు నిరాహారదీక్షలు కొనసాగుతాయని వారు హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు,యూనియన్ గౌరవాధ్యక్షులు జె.విశ్వనాధ రాజు, తదితరులు పాల్గొనగా, గని కార్మికులు శనపతి రమణ,సన్యాసి నాయుడు, అప్పలనాయుడు, పాపి నాయుడులు దీక్షలను చేపట్టారు. కాగా సెప్టెంబర్ 14తో దేవాడ ,సదానంద పురం మైన్స్ లీజు కాలం పూర్తి అయ్యింది. యాజమాన్యం 503 మంది కార్మికులను తొలగిస్తున్నట్లు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో కార్మిక శాఖ అధికారులతో యూనియన్ నాయకులు చర్చలు జరుపుతున్నారు.

## కొండ వెలగాడ నందు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం

నెల్లిమర్ల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని కొండ వెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్వస్త్ నారీ ససక్త్ పరివార్ కార్యక్రమం జరిగింది. దేశవ్యాప్తంగా ఆరోగ్య రూపురేఖలను మార్చడం దేశవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య శిబిరాలు పోషణ మహోత్సవాలు ప్రారంభం ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కిందన ప్రసూతి ప్రయోజనాలు గురించి ఈ కార్యక్రమంలో వైద్యులు వివరించారు. ఈ శిబిరానికి సుమారు 211 మంది రోగులు హాజరయ్యారు. వైద్యులు డాక్టర్ ధనుంజయ్, డా.శిరీష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు, సిబ్బంది ఇచ్చిన సూచనలు పాటించాలని అన్నారు పోషకాహారం తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు జరిపించుకోవాలని సూచించారు. సర్పంచ్ గదల బంగారమ్మ, వైద్యాధికారులు డా.వై.దనంజయ్, డాక్టర్ పి.వి.శిరీష, అంగన్వాడి సూపర్వైజర్ బి.శారద, అంగన్వాడి బోధకులు, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని పద్మశాలి వీధి సచివాలయంలో అంగన్వాడి సూపర్వైజర్ త్రినాధ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష పాల్గొని మహిళలకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ బోధకులు ఎం మంగలక్ష్మి, పి దుర్గా భవాని, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

## జరజాపుపేట ఎన్‌టిఆర్ కాలనీకి బోర్లు మంజూరు చేయాలి



నెల్లిమర్ల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో నిర్మాణ దశలో ఉన్న ఎన్టీఆర్ కాలనీలో రెండు బోర్లు మంజూరు చేయాలని నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఆయన జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన గ్రీవెన్స్ విభాగంలో జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. కాలనీ సమస్యలను వివరించారు. కాలనీలో నీటి సదుపాయం లేక నిర్మాణాలు నిలిచిపోయాయని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ఆ కాలనీకి 133 ఇళ్లు మంజూరు కాగా 49 ఏళ్ల నిర్మాణం పూర్తయిందని మిగిలిన ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో నిలిచిపోయాయని రామారావు తెలిపారు. వైసీపీ నాయకులు మద్దిల వాసు, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, నల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆరోగ్యంపై నిరంతర శ్రద్ధ కనబరచాలి

గరివిడి సెప్టెంబర్,23 ప్రభాతవార్త



కంటి ఆరోగ్యం, సంరక్షణపై ప్రతీ ఒక్కరూ నిరంతరం శ్రద్ధ కనబరచాలని, నేత్ర రోగాలపై అనునిత్యం పరీక్షలు నిర్వహించుకోవాలని శ్రీరాం నగర్ ఓఈయు లైన్స్ కంటి ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ తంగరాజ్ అన్నారు. స్థానిక పశువైద్య కళాశాలలో ఓఈయూ లైన్స్ కంటి ఆసుపత్రి, పశువైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలోఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. శిబిరంలో వైద్య విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి డా.సునీల్ కుమార్ తంగరాజ్,నేత్ర సిబ్బంది నేత్ర పరీక్షలు నిర్వహించారు. కళాశాల యాజమాన్యం డా. సునీల్ కుమార్ తంగరాజ్‌కి దుశ్శాలువతో సత్కరించి ఆయన ప్రతిభ, సేవలను కీర్తించారు. పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డా.సి హెచ్ జ్యోతిశ్రీ, అధ్యాపకులు డాక్టర్ ఎస్.గంగునాయుడు, డా.స్వాతి, డా.కె.మనోజ్ పాల్గొన్నారు.

## ఎల్.కోటలో ఎమ్మెల్యే కోళ్ల ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



లక్కవరపుకోట,సెప్టెంబర్,23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో సోమవారం శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి. వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ అలాగే శ్రీ గురు బృందం పర్యవేక్షణలో నిర్వహించే ఈ ఉత్సవాలు వచ్చే నెల 4వ తేది వరకు కొనసాగనున్నాయి. తొలి రోజు అమ్మ వారు బాల త్రిపుర సుందరి దేవిగా పండితుల వేద మంత్రాలతో పూజలు అందుకుంది. కలశ స్థాపన సర్వ దేవతారదన అగ్ని ప్రతిష్ఠ గణపతి హోమం భక్తి శ్రద్ధాలతో నిర్వహించడం జరిగింది. తొలి రోజు పూజలో కుటుంబం సభ్యులు గ్రామస్తులు శ్రీ గురు బృందం సభ్యులు పాల్గొన్నారు రెండవ రోజు దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవి అవతారంలో పూజలు అందుకుంది. ఈ సందర్భంగా అమ్మ వారి అవతార విశేషాలు భక్తులకు శ్రీ హరి శర్మ వివరించారు. ఈ నవరాత్రుల అమ్మను పూజిస్తే అమ్మ కృపతో మనుష్యులు అనుభవించే అనేక కష్టాలు తొలగిపోతాయని ఈ నవరాత్రులు నిష్ట భక్తి శ్రద్ధలతో పూజలు దాన ధర్మాలు నిర్వహించడం ద్వారా మంచి జరుగుతుందని అని శ్రీ హరి శర్మ తెలిపారు. ప్రతి రోజు జరిగే పూజా కార్యక్రమాలలో గ్రామస్తులు పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కావాలి అని సూచించారు.

## నేడు పి-4పై శిక్షణ

కొమరాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

మండలంలో 31 గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,గ్రామ సచివాలయాల సిబ్బందికి నేడు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేష్ తెలిపారు. మండలంలో పి4కు సంబందించి బుధవారం కొమరాడ వెలుగు సమావేశ భవనం నందు ఫిజికల్ ట్రైనింగ్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కలెక్టరేట్లో శిక్షణ పొందిన 12 మంది ఎంటిలు హాజరై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు మండలంలో సచివాలయ ఉద్యోగులు పి4పై నిర్వహించేత కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## బొబ్బిలి సిహెచ్‌లో స్వస్తి నారి సశస్తి పరివార్ కార్యక్రమం

బొబ్బిలి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



బొబ్బిలి సిహెచ్‌లో స్వస్తి నారి సశక్తి పరివార్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఆర్.శరత్‌బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆరోగ్య రూపురేఖలను మార్చడం వైద్య ఆరోగ్యశాఖ శిబిరాలు పోషణ మహోత్సవాలు ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద ప్రసూతి ప్రయోజనాల గురించి ఈ కార్యక్రమం వైద్యులు నిర్వహిస్తున్నారని ప్రజలు వీటిపై అవగాహన కలిగి ఆసుపత్రికి వెళ్లాలని అన్నారు ఈ శిబిరానికి 300 మంది రోగులు హాజరైనట్లు ఆసుపత్రి ప్రబంధకుడు గేదెల శశిభూషణరావు తెలియజేశారు మధుమేహము దంత పరీక్షలు క్యాన్సర్ పరీక్షలు గర్భాశ పరీక్షలు గర్భిణీ స్త్రీలకు ప్రసూతి బంధ సికిల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించారు పారిశుద్ధ్యం ఆరోగ్య పరిరక్షణపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన పోలీసులు.. ప్రయాణికుల ప్రశంసలు

నెల్లిమర్ల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



నెల్లిమర్ల- రణస్థలం రోడ్‌లో గొర్లిపేట గ్రామానికి సమీపంలో రోడ్డుపై పడిన గుంతలను కప్పడంలో పోలీసులు కీలక పాత్ర పోషించారు. ఈ గుంతల వల్ల నెల్లిమర్ల రణస్థలం రోడ్లో నిత్యం ప్రయాణిస్తున్న వందల మంది వాహనదారులు కొద్దిరోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు రూరల్ సీఐ జి రామకృష్ణ, నెల్లిమర్ల ఎస్సై బి గణేష్ స్థానిక యువకులకు అవగాహన కల్పించి, జెసిబి యంత్రాన్ని తెప్పించి, వారి సహకారంతో సమస్య పరిష్కారానికి నడుం కట్టారు. ఆ గుంతలను పూడ్చారు. దీంతో ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు పోలీసుల సేవలను ప్రశంసించారు. రోడ్డుపై గుంతలు పూడ్చడంలో కీలక పాత్ర పోషించిన సిఐ రామకృష్ణను, ఎస్ఐ గణేష్ ను, శ్రమదానం చేసిన యువకులను అభినందించారు.

## రక్తహీనత నివారణే లక్ష్యంగా పని చేయాలి : ఐసిడిఎస్ కనకదుర్గ



పార్వతీపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

రక్తహీనత నివారణ లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కనకదుర్గ అన్నారు. మంగళవారం సాయంత్రం ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రక్తహీనత తగ్గించే లక్ష్యంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది అందరూ ఆరోగ్యం కోసం పనిచేయాలని మరియు ప్రీస్కూల్లో పిల్లలకు కొత్తరకం ఆటలు నేర్పించాలని తెలిపారు. జిల్లాలో జరుతున్న ప్రత్యేక మెడికల్ క్యాంప్లో మహిళలను ఆరోగ్య పరీక్షలు జరిపించి ఏదైనా సమస్యలు ఉన్నవారి సమస్యలను చేయాలని తెలిపారు. అంగన్వాడీలను ప్రతీ రోజు విజిట్ చేసి నివేదికలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో ఉంచాలని తెలిపారు. సిడిపిఓలు, వన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ జె. శాంతి, కుమారి, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన నిరోద్యోగుల అరెస్ట్ ఫేక్ న్యూస్ : టౌన్ సీఐ



సాలూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ఈ మధ్య జరిగిన మంత్రి సంధ్యారాణి ఇంట ముట్టడి భాగంలో గిరిజన నిరుద్యోగుల అరెస్టుపై పత్రికా మీడియాలో వస్తున్న న్యూస్ అవస్తమని టౌన్ సీఐ అప్పలనాయుడు క్లారిటీ ఇచ్చారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయన ఛాంబర్‌లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ఘటనపై స్పందించారు. సీఐ మాట్లాడుతు డీఎస్సీలో అన్యాయం జరిగిందని మంత్రి సంధ్యారాణి ఇంటి ముట్టడి ఇంకా నిరసణ చేస్తామని గిరిజన నిరుద్యోగ యువత అలాగే ప్రజా సంఘాలు ముందుగా ఎటువంటి అనుమతుల తీసుకోలేదని క్లియర్‌గా చెప్పారు. కానీ గిరిజనయువత ఆరోజు మంత్రి ఇంటి సమీపంలో నిరసన ఆందోళన చేయడంతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిలువరించామన్నారు. అంతేకానీ నిరుద్యోగ గిరిజన యువతపై ఎటువంటి పోలీస్ కేసు ఇంకా అరెస్ట్ చేయడం గానీ జరగలేదని స్పష్టం చేశారు. దీనిపై వస్తున్న వార్తలు ఫేక్ న్యూస్‌గా ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆధార్ నవీకర్ణ పూర్తి చేసుకోవాలి : ఎంపిడీఓ సన్యాసిరావు



రామభద్రపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

ఆధార్ ప్రత్యేక శిబిరాలను ఎంపిడిఓ సి.హెచ్ సన్యాసిరావు, తనిఖీ చేశారు. ఆధార్ ప్రత్యేక శిబిరాల్లోని రామభద్రపురం కొట్టక్కి,గొల్లేపేట, రొంపల్లి, ఆరికతోట, కోటశిర్లం, పాతరేగ సచివాలయాల్లో ఆధార్ పెండింగ్‌లో ఉన్న బయోమెట్రిక్ నవీకరణ చేయుటకొరకు ఈ నెల 23 నుండి 26 వరకు షెడ్యూలు ప్రకారం సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు పనిచేస్తాయని 5-15 సంవత్సరాల మధ్య వయస్సులో ఉన్న పిల్లలు బయోమెట్రిక్ నవీకరణ పూర్తి చేసుకోవాలని, 15 ఏళ్లు పైబడిన వయస్సునులో ఉన్న పిల్లలు బయోమెట్రిక్ నవీకరణ పూర్తి చేసుకోవాలన్నారు.

## కొట్టక్కి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

రామభద్రపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



కొట్టక్కి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎఓ అమరశివ మాట్లాడుతూ రెండొవ మారు నానో యూరియా రైతులు ఉపయోగించాలి. సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.మధుసూదనరావు మాట్లాడుతూ వరి పంటలో రెండవ దపా ఎరువుగా 500ఎంఎల్ నానో యూరియా వాడాలని తెలిపారు. అధిక ఎరువులు వాడకం వలన భూ ఆరోగ్యం, పంటల నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అమరా శివ మాట్లాడుతూ రైతులందరూ తమ పండి స్తున్న పంటలను ఈ పంటలో రైతు సేవా కేంద్ర సిబ్బంది వద్ద నమోదు చేసుకోవడం వలన పంటల భీమా, మద్దతు ధర, వడ్డీలేని రుణాలు మొదలగు పథకాలు లబ్ది చేకూరుతుందని తెలిపారు. రైతు సేవా కేంద్ర సిబ్బంది జి సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

## గాయత్రీ మాత అవతారంలో దుర్గమ్మ



శృంగవరపుకోట,సెప్టెంబర్23,ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం గాయత్రీ మాత అవతారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఎస్.కోట దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని గాయత్రీ మాత అవతారంలో ప్రత్యేకంగా అలకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల పరిధిలో భవానీ నగర్ భవానీ మాత ఆలయంలో అమ్మవారికి కూడా ప్రత్యేక అలంకరణ పూజలు జరిగాయి. తాటిపూడి శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అర్చకులు దొంతుకుర్తి సాయి కుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయత్రి మాత అవతారంలో అమ్మవారు దర్శనమివ్వడంతో మండలంలో పలు అమ్మవారి ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. ముఖ్యంగా భవానీ మాలధారణ స్వాములు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## స్వస్తినారి ససక్తి పరివార్ మహిళలకు ఎంత దోహదం

పాచిపెంట,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తినారి సశక్తి పరివార్ కార్యక్రమం మహిళలకు ఎంతో దోహదపడుతుందని పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవిచంద్ర అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట సచివాలయం 2 ఆది ఆంధ్ర పాఠశాలలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఐసిడిఎస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 163 మంది రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో అధిక సంఖ్యలో మహిళలకు 145 పురుషులు 18కి వైద్య పరీక్షలు చేసే అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ సభ్యులు సందర్శించి అక్కడికి వచ్చిన మహిళలతో మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తి నారి స్వసక్తి పరివార్ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, సిబ్బంది ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు సహకరించండి



వేపాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త

వేపాడ మండలంలో గాలికుంటు వ్యాధి నివారణకు రైతులంతా సహకరించాలని మండల పశువైద్యాధికారిణి డా.కోరాడ గాయత్రి కోరారు. ఈనెల 15వ తేదీ నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, రైతు సేవా కేంద్రాల పరిధిలో శిబిరాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు 1500 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు ఆమె తెలిపారు. అలాగే మంగళవారం బల్లంకి గ్రామంలో ఉచిత పశు గర్భకోశ ఆరోగ్య శిబిరం నిర్వహించి, 30 పశువులకు చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు తెలిపారు. మండల పరిధిలోని రైతులు అందరూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డిగ్రీ కళాశాలలో ఫస్ట్ ఎయిడ్ లైఫ్ సపోర్ట్ కార్యక్రమం..

శృంగవరపుకోట,సెప్టెంబర్23,ప్రభాతవార్త




ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ లైఫ్ సపోర్ట్ అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ కేశవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఎస్.కోట బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ వరలక్ష్మీ ముఖ్య అతిధిగా పాల్గొని ఫస్ట్ ఎయిడ్‌పై పలు సూచనలు చేశారు. రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మన్మథరావు మాట్లాడుతూ గుండె ఊపిరితిత్తులు ఆగిపోయినప్పుడు అలాగే విషసర్పాలు కాటువేసినపుడు, కుక్క కాటుకు వెంటనే చేపట్టివలసిన ప్రథమ చికిత్సలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవరావు,కోఆర్డినేటర్ సీహెచ్ శ్రీనువాసరావు,ఎన్ సీసీ అధికారి డాక్టర్ ఈరన్న,రెడ్ క్రాస్ మెంబర్ దొడ్డి సూర్యారావు,డాక్టర్ ప్రభాకరరావు, భాస్కరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాధార రైతులకు సాగునీటి సదుపాయం కల్పించాలి: ఎమ్మెల్యే

బొబ్బిలి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

నియోజకవర్గంలో తెర్లాం బాడంగి రాంబద్రపురం మండలాల్లో రైతులు కేవలం వర్షాధారంపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని వారికి సాగునీటి సౌకర్యాలు కల్పించాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే రంగారావు అసెంబ్లీలో కోరారు. ఈ రైతులకు ప్రభుత్వం అవకాశం ఉన్నచోట చెక్ డాం నిర్మించి తద్వారా సాగునీరు అందించే అవకాశం కల్పించాలని కోరారు కోరారు నియోజకవర్గ పరిధిలో సమస్యలు పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యేకి కొంత నిధులు కేటాయిస్తే కొన్ని సమస్యలు పరిష్కారం ఉపయోగపడుతుందని తెలపగా అందుకు స్పీకర్ స్పందించి ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు స్పీకర్ కూడా ఈ విషయంపై ఆర్థిక వెసులుబాటు కల్పిస్తే మేము సంతోషం వ్యక్తం చేస్తామని బదులిచ్చారు.

## ఎఫ్.పై.ఓలు రైతులకు ఉపయోగకరంగా ఉండాలి




గరుగుబిల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

రైతు సాధికార సంస్థ సిలబస్ డెవలప్మెంట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్.డి.పారినాయుడు మండలంలోని తోటపల్లి జట్టు సంస్థ ప్రాంగణంలో జట్టు సంస్థ, వెలుగు స్వచ్ఛంద సంస్థలకు చెందిన 8(ఎఫ్ .పి. ఓ) రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు చెందిన ఎఫ్‌పిఓ ఇన్‌పుట్ మరియు అవుట్ పుట్ బిజినెస్ అభివృద్ధి చేసుకోవడానికి డేటాను ఉపయోగించడం పై డైరెక్టర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగినది. డాక్టర్ పారి నాయుడు మాట్లాడుతూ ఎఫ్ పిఓ లు చేసే వివిధ కార్యకలాపాలు రైతులకు కావలసిన ముడి సరుకులు, వారు పండించే ఉత్పత్తులు మార్కెట్ చేయడం వలన దళారుల సమస్య లేకుండా గిట్టుబాటు ధర వచ్చేలా ఉపయోగకరంగా ఉండాలని ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలు విధిగా తమ ఎఫ్‌పిఓ లో ఆచరించి ఒక ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించడం జరిగినది. జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. ప్రహరాజ్ శిక్షకులు గిరిబాబు, నూకం నాయుడు, సి ఇ ఓ లు పి. మురళి, డి. వెంకట్ నాయుడు, క్రాంతి కుమార్ మిగతా డైరెక్టర్లు పాల్గొనడం జరిగినది.

## గరుగుబిల్లీ మండలంలో టీడీపీకి ఊపు వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ

**గరుగుబిల్లీ మండల వైసీపీ ఎంపీపీ ఉరిటి రామారావు టీడీపీలో చేరిక - 5 మంది ఎంపీటీసీలు, 8 మంది సర్పంచులు, 18 పంచాయతీల కార్యకర్తలతో భారీ స్థాయిలో చేరిక రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ సమక్షంలో టీడీపీ కండువా కప్పి ఆహ్వానం...**

గరుగుబిల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. గరుగుబిల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ ఉరిటి రామారావు తెలుగు దేశం పార్టీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ సమక్షంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు టీడీపీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఉరిటి రామారావు గరుగుబిల్లీ మండలంలో సుదీర్ఘకాలంగా ప్రజా సేవలో నిలిచిన ప్రజానాయకుడు. స్థానిక సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయనకు ప్రజల్లో విశేషమైన ఆదరణ ఉంది. ఈ చేరికతో పాటు 5 మంది ఎంపీటీసీలు, 8 మంది సర్పంచులు, 18 పంచాయతీలకు చెందిన వందలాది మంది కార్యకర్తలు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, కురుపాం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరీ, రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ రామారావు చేరికను స్వాగతిస్తూ, గరుగుబిల్లి మండలంలోనే కాకుండా మొత్తం కురుపాం నియోజకవర్గంలో టీడీపీకి కొత్త ఊపు తెస్తుందని పేర్కొన్నారు.

## రైతులకు యూరియా పంపిణి



కొత్తవలస, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

కూటిమి ప్రభుత్వంతో రైతులకు మేలు జరుగినని విశాఖ పట్నం తెలుగు రైతు ఉప అధ్యక్షులు లెంక శ్రీను అన్నారు. మంగళవారం కొత్తవలస మండలంలో రాజుపాత్రునిపాలెంలో రైతులకు యూరియా పంపిణి జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల శ్రయిషేకు ప్రభుత్వ కృషి చేస్తుందని ప్రేషేక శ్రద్ధతో యూరియాను తీసుకోని పంపిని చేసినట్లు అయిన టెలిపారు. సర్పంచ్ ఎం.యర్రయ్య స్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తుమ్మికాపల్లిలో ఘనంగా పోషణ మాసోత్సవ్

గజపతినగరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని తుమ్మికాపల్లిలో మంగళవారం స్వస్త్ నారి, ససక్త్ పరివార అభియాన్ ఘనంగా జరిగింది. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలలో భాగంగా పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం.రాజేశ్వరి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు పోషకాహార స్టాల్‌ను పెట్టి గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలకు ఆహార అలవాట్లు గురించి వివరించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు. గజపతినగరం ఎంపీపీ బెల్లాన దీపిక పాల్గొని పోషకాహార స్టాల్‌ను పరిశీలించారు. అంగన్వాడి కార్యకర్తలు సుభాషిణి, జయలక్ష్మీ, పైడిరాజు పోషక విలువలు గురించి వివరించారు. ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు టి.జానకి, పాల్గొన్నారు.

## వెల్నెస్ సెంటర్‌లో క్షయవ్యాధి గ్రస్తుల స్క్రీనింగ్ టెస్ట్




సాలూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం మండలంలో ఉన్న కూర్మ రాజుపేటలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లో డాక్టర్ శివకుమార్ ఆదేశాల మేరకు క్షయవ్యాధి గ్రస్తుల స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక కేంద్రాలలో, హెల్త్ వెల్నెస్ సెంటర్స్‌లో ఈ కార్యక్రమం 15 రోజులు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేశారు. ప్రజలకు కమ్యూనికబుల్, నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ గురించి స్క్రీన్ చేసి అవగాహన కల్పించారు. డా.స్వర్ణలత టిబి సూపర్వైజర్ నరేష్, ఎంఎల్ హెచ్‌పి.పూజ, ఎఎన్‌ఎం.దేవి, పాల్గొన్నారు.

## ముసిరాంలో స్వస్త్ నారీ ససేక్త పరివార్ అభియాన్



కొత్తవలస, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని వైద్యాధికారి డా.గోపాలకృష్ణ అన్నారు. మంగళవరం వియ్యంపేట పరిధిలో ముసిరాం సచివాలయంలో సర్పంచ్ చింతల రాములమ్మ అధ్యక్షతన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించిన స్వస్త్ నారీ ససేక్త పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. వైద్యాధికారి గోపాలకృష మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. గర్భిణులు, చిన్నపిల్లలకి వ్యాధినిరోధక టీకాలు, మంచి పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని తెలిపారు. గర్భిణులకు, బాలింతలకి, యుక్తవయసు అమ్మాయిలకి, రక్తహీనత పరీక్షలు, మహిళలు జీవన విధానం, ఆహార అలవాట్లు, అంగన్వాడీ పిల్లలకి పోషణ అభియాన్, ఎత్తులు, బరువులు చూడటం, ఐసీడీఎస్, అంగన్వాడీ సిబ్బంది పోషణ ఫుడ్‌స్టాల్ ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్స్, జగదాంబ, పద్మావతి, ఈశ్వర రావు, సత్యారావు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, ఎం.ఎల్.హెచ్.పి.లు, అంగన్వాడీ వర్కర్స్, పాల్గొన్నారు.

## పురిటిపెంటలో స్వచ్ఛభారత్



గజపతినగరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పక్షోత్సవాలలో భాగంగా గజపతి నగరం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఎం.భాస్కర్ ఆధ్వర్యంలో మంగళ వారం స్థానిక పురిటిపెంట సచివాలయ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. సచివాలయ ప్రాంగణంలో పరిసరాలను ఈ సందర్భంగా శుభ్రపరిచారు. అలాగే కొబ్బరి, సపోటా, మామిడి మొక్కలు నాటారు. రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, ప్రధాన కార్యదర్శి డి.దేవుడు బాబు, ఉపాధ్యక్షులు కే.తవుడు, వి.సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ఈశ్వరరావు, పాపి నాయుడు, తవిటినాయుడు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన పోలమాంబ

మక్కువ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



మక్కువ మండలం శంబర గ్రామంలో ఉన్న ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా రెండవ రోజు మంగళవారం గాయత్రీ దేవి అవతారం అలంకరణలో ప్రత్యేక పూజలు జరిగాయి. ముందుగా అమ్మవారికి పసుపు కొమ్ములతో ప్రత్యేక అలంకరణ చేయడమైనది. తదుపరి గణపతి పూజ, పరివార దేవతల అందరకు హోమం, శ్రీ గాయత్రీ హోమం, మండప పునః పూజ, గరిక హోమం శ్రీ గణపతికి విశేష హోమ కార్యక్రమంలు అత్యంత వైభవోపేతంగా శాస్త్రోక్తంగా జరిగినవి. తదుపరి విశేష హోమములు అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలను విజయనగరం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కె శ్రీనివాస శర్మ చే నిర్వహించడం జరిగినది. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ పర్యవేక్షణలో తగు ఏర్పాట్లు సిబ్బంది మార్కొండ మురళీ నాయుడు చేపట్టారు.

## సిరిమాను జాతర భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి



విజయనగరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్ర కల్పవల్లి, విజయనగరం ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పైడి తల్లమ్మ అమ్మవారి సిరిమాను జాతర విజయవంతంగా, భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారి ఎ.ఆర్. దామోదర్ సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టర్, ఎస్పీ స్వయంగా సిరిమాను తిరిగే ప్రదేశాలు, భక్తుల రాకపోక మార్గాలు, వాహన పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ పైడితల్లమ్మ జాతర ఉత్సవం ఉత్తరాంధ్ర సాంస్కృతిక చిహ్నమని, లక్షలాది మంది భక్తులు వచ్చే నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ ఇబ్బందులు లేకుండా చూడడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పార్కింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, వైద్యశిబిరాలు వంటి అన్ని సౌకర్యాలు సమగ్రంగా అందుబాటులో ఉండాలన్నారు. అలాగే, జాతర ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న భవనాలపై ప్రత్యేక దృష్టి సారించి రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ సిరిమాను జాతరలో భక్తుల రక్షణ కోసం సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేయనున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ వ్యవస్థ, మహిళల భద్రత, రాత్రి పహారా వంటి చర్యలను కఠినంగా అమలు చేస్తామని, భక్తులు శాంతి భద్రతా నిబంధనలకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. సిరిమాను జాతర ఆధ్యాత్మిక, సామాజిక ప్రాధాన్యాన్ని ప్రస్తావిస్తూ అధికారులు ఈ ఉత్సవం ఉత్తరాంధ్రలో ఏకత్వానికి ప్రతీకగా, భక్తుల విశ్వాసం నిలబెట్టే విధంగా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తుందని అన్నారు.

## అమ్మని దర్శించిన చిన్న శ్రీను

విజయనగరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి



ఉత్తరాంధ్ర కల్పవల్లి, విజయనగరం ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను చెట్టును విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్, జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను మంగళవారం దర్శించారు. పైడితల్లి అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సహజ సిద్ధంగా అడాలి వ్యూ పాయింట్ : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



పార్వతీపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

అడాలి వ్యూ పాయింట్ అతి సుందరమైన ప్రాంతమని, పర్యాటకులను ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని సహజ సిద్ధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సీతంపేట వద్ద గల అడాలి వ్యూ పాయింట్ ను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యుత్తమ పర్యాటక ప్రదేశాల్లో ఒకటని, జిల్లా యంత్రాంగం మంచి పర్యాటక కేంద్రంగా గుర్తించి కొన్ని సౌకర్యాలు కల్పించిందని అన్నారు. అయితే ప్రకృతి సిద్ధంగా ఉండి, ఆహ్లాదకర వాతావరణంలో ఉండే ఈ వ్యూ పాయింట్‌లో కాంక్రీటుతో కట్టిన కట్టడాలు కన్నా వెదురుతో చేసిన కట్టడాల వలన సహజసిద్ధంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. పాలకొండ మునిసిపల్ కార్యాలయాన్ని సందర్శించి మునిసిపల్ పరిధిలో ఉండే చెరువులను అభివృద్ధి చేయాలని, చెరువుల చుట్టూ మొక్కలను నాటి సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. వివిధ విభాగాలను తనిఖీ చేసిన కలెక్టర్, విధులు నిర్వహిస్తున్న అధికారులకు సంబంధించిన చార్టులను ప్రజలకు తెలిసేలా ఉంచాలని అన్నారు. ఈ పర్యటనలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లాపర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ రమాదేవి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ నాగభూషణం, ఏపీఓ చినబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెర

**వేడుకగా జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం**

**తెలుగు సినిమాలకు ఏడు కేటగిరీల్లో అవార్డుల పంట**

# తెలుగు తనానికి నిలువెత్తు పట్టం





బాలయ్య భగవంత్ కేసరి సినిమాకు అవార్డుల పంట పండింది. ఇటీవలే ఉత్తమ చిత్రంగా తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డు వరించించగా.. ఇప్పుడు నేషనల్ అవార్డు సొంతం చేసుకుంది. మంగళవారం జరిగిన 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుకలో తెలుగు నుంచి బాలయ్య భగవంత్ కేసరి ఉత్తమ చిత్రంగా నేషనల్ అవార్డు అందుకుంది. దీంతో నందమూరి అభిమానులు, చిత్రబృందం సంబరాలు చేసుకుంటున్నారు.

**నేషనల్ అవార్డుకు కారణాలు**

అమ్మాయిలను స్ట్రాంగ్‌గా ఎలా పెంచాలి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించారు. ఇది సమాజంలో ఎంతో మంది తల్లిదండ్రులకు ఉపయోగపడే అంశం. లాగే ప్రస్తుత సమాజంలో పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహనా కల్పించేలా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి అంశాలను కూడా సినిమాలో చేర్చారు. ఆడపిల్ల లేడీ పిల్ల లెక్క కాదు, పులి పిల్ల లెక్క ఉండాలి అంటూ సినిమాలో మహిళా సాధికారతను హైలైట్ చేశారు. ఇలా సామజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ సినిమాను తెరకెక్కించడమే ఆరోజు నేషనల్ అవార్డుకి కారణమని తెలుస్తుంది. ఈ సినిమాలో కంటెంట్ ఓరియెంటెడ్ ఎలిమెంట్స్‌తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా పుష్కలంగా ఉన్నాయి. అందుకే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఇందులో బాలయ్య భగవంత్ కేసరి పాత్రలో ఒదిగిపోయారు. తెలంగాణ యాసలో డైలాగ్స్, యాక్షన్ సన్నివేశాలు, శ్రీలీలతో ఎమోషనల్ సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్ బ్యానర్ పై సాహూ గారపాటి, హరీష్ పెద్ది నిర్మించారు. ఇందులో కాజల్, అర్జున్ రాంపాల్, సుబ్బరాజ్, శరత్ కుమార్, జాన్ విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

**ఏడు కేటగిరిల్లో జాతీయ అవార్డులు**

తెలుగు సినిమాలకు ఏడు కేటగిరిల్లో జాతీయ అవార్డులు దక్కాయి. 2023 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ఉత్తమ చిత్రాలు, నటులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేయగా.. న్యూఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సంలో విజేతలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు.

సాయి రాజేశ్ దర్శకత్వంలో మారుతీ, ఎస్.కె.ఎన్. నిర్మించిన బేబీ సినిమా సైతం రెండు జాతీయ అవార్డులు కైవసం చేసుకుంది. బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే రైటర్ గా ఆ సినిమా దర్శకుడు సాయిరాజేశ్ ఎంపిక కాగా, అదే చిత్రంలో ప్రేమిస్తున్నా...పాట పాడిన పి.వి.ఎన్.ఎస్. రోహిత్ ఉత్తమ నేపథ్య గాయకుడిగా జాతీయ అవార్డును అందుకున్నారు. యువ

## సుకుమార్ కుమార్తెకు రాష్ట్రపతి ప్రశంసలు



గాంధీ తాత చెట్టు చిత్రంలో ఉత్తమ నటనను కనబరిచి ప్రేక్షకుల అభినందనలు, విమర్శకుల ప్రశంసలు సైతం అందుకున్న ప్రముఖ దర్శకుడు సుకుమార్ తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ఉత్తమ బాలనటిగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంలో గాంధీ తాత చెట్టు సినిమా గురించి, ఆ చిత్రంలో అందరూ ప్రశంసించ దగ్గ నటనను కనబరిచిన సుకృతి వేణి గురించి ఆమె ప్రత్యేకంగా ప్రశంసించడం.. మాట్లాడటం విశేషంగా చెప్పుకోవాలి.



కథానాయకుడు తేజ సజ్జా నటించిన పాన్ ఇండియా మూవీ హనుమాన్‌కు సైతం రెండు జాతీయ అవార్డులు వచ్చాయి. అందులో యాక్షన్ సీక్వెన్స్‌ను కొరియోగ్రఫీ చేసిన నందు, పృథ్వీ బెస్ట్ యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌గా ఎంపికయ్యారు. అలానే ఈ సినిమాకు ఎ.వి.జి.సి. విభాగంలోనూ నేషనల్ అవార్డ్ వచ్చింది. జబర్దస్త్ ఫేమ్ వేణు తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కించిన బలగం సినిమాకు సైతం ఒక అవార్డ్ వచ్చింది. ఆ సినిమాలోని ఊరు పల్లెటూరు పాటను రాసిన కాసర్ల శ్యామ్ ఉత్తమ గీత రచయితగా తొలిసారి జాతీయ అవార్డును అందుకున్నారు. అలానే వివిధ భాషలకు చెందిన పలువురు నటీనటులు, సాంకేతిక నిపుణులు జాతీయ అవార్డులను అందుకున్నారు.

## 30 యేళ్లకు ఈడేరిన షారూఖ్ కల

బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ తన అభిమానులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మైలురాయిని ఎట్టకేలకు సాధించారు. జాతీయ చలనచిత్ర అవార్డులలో తన 2023 చిత్రం జవాన్‌కు ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు.

30 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో ఉన్న షారుఖ్‌కు ఇదే మొదటి జాతీయ అవార్డు కావడం విశేషం. జవాన్ చిత్రంలో షారుఖ్ ఖాన్ అద్భుతమైన నటన, పోరాట సన్నివేశాలు, ఆకట్టుకునే నైపుణ్యం ప్రేక్షకులను, విమర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో షారుఖ్ తండ్రీ కొడుకులుగా ద్విపాత్రాభినయం చేసి మెప్పించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వెయ్యి కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అత్యధిక కలెక్షన్లు సాధించిన భారతీయ చిత్రాలలో ఒకటిగా నిలిచింది.



## సిద్ధు, శ్రీనిధి కెమిస్ట్రీ



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా ఫస్ట్ సింగిల్ మల్లికా గంధ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇది సిద్ధూ, రాశీ ఖన్నా అలరించిన క్లాసిక్ లవ్ నంబర్. తాజాగా సిద్ధు, శ్రీనిధి శెట్టి నటించిన సెకండ్ సింగిల్ సొగసు చూడతరమా సాంగ్‌ను హీరోయిన్ నయనతార లాంచ్ చేశారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ చిత్రంతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై గిబి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్‌లు నిర్మించిన ఈ చిత్రానికి శీ థమన్ సంగీతం అందించారు. సాయంత్రం ముగిసే సమయానికి సిద్ధూ బయలుదేరడానికి సిద్ధమవుతుండగా, శ్రీనిధి తన వాచ్ సమయాన్ని రీసెట్ చేస్తుంది, ఆమె ఇంకా వీడ్కోలు చెప్పడానికి సిద్ధంగా లేదని చూపించే సీన్ ఇది. ఈ ట్రాక్‌తో థమన్ మరో అద్భుతమైన కంపోజిషన్ అందించాడు. బాస్‌లైన్, డ్రమ్‌బీట్, ట్రంపెట్ పాటకు రెట్రో వైబ్‌ను ఇచ్చింది. కార్తీక్ వోకల్స్ పాటకు డెప్త్, ఎమోషన్ ని యాడ్ చేసింది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ అమ్మాయి పట్ల సిద్ధు ఎమోషన్స్ ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. విజువల్స్ సాంగ్ కు మరింత బ్యూటీ యాడ్ చేశాయి. సిద్ధు, శ్రీనిధి మధ్య మెరిసే కెమిస్ట్రీ అదిరిపోయింది. సిద్ధు స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్ ఆకట్టుకున్నాయి. వైరల్ ట్యూన్, అద్భుతమైన విజువల్స్‌తో, ఈ పాట నేరుగా మ్యూజిక్ చార్ట్‌లలో టాప్ లోకి వెళ్ళింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. పాటల చార్ట్ బస్టర్ హిట్స్ కావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్. సినిమాటోగ్రఫీ అందించగా, నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. అక్టోబర్ 17న దీపావళి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.



## రియాల్టీ షో సాక్షిగా సప్తపది

చిన్నారి పెళ్ళికూతురుగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుక్కున్న అవికా గోర్ పెళ్లి కూతురు కానుంది. ఆమె పెళ్లి చేసేకోబోయేది నటుణ్ణి కాదు. ఓ వ్యాపారవేత్తను. మిలింద్ చాంద్వానీతో దాదాపు 5 సంవత్సరాలుగా ఆమె ప్రేమలో ఉంది. ఈ ఏడాది జూన్‌లో వీళ్ళిద్దరూ నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. ఈ నెల 30వ తేదీన మిలింద్‌తో కలిసి ఏడడుగులు వేయబోతున్నట్లు అవికా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే ఇక్కడ ఓ ప్రత్యేకత ఉంది. తన పెళ్లిని పతి పత్నీ ఔర్ పంగా అనే రియాలిటీ షోలో ప్రసారం చేయబోతున్నారు. టీవీ ప్రేక్షకులకు ఎంతో దగ్గరై, వారి అభిమానాన్ని గెలుచుకున్న ఆమె టీవీ ప్రేక్షకుల సమక్షంలోనే పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. తాను హోస్ట్‌గా వ్యవహరిస్తున్న రియాల్టీ షోలో తన ప్రియుడితో ఏడడుగులు వేయబోతున్నాను అంటూ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ విషయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇదే జరిగితే ఒక రియాల్టీ షోలో పెళ్లి చేసుకున్న తొలి నటిగా రికార్డ్ సృష్టించబోతోంది అంటూ అబిమానులు కామెంట్స్ పెడుతున్నారు. ఉయ్యాల.. జంపాల చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ సినిమా చూపిస్త మామ, రాజు గారి గది 3, ఎక్కడికి పోతావు చిన్నవాడా వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. నటిగానే కాకుండా నిర్మాతగానూ కొనసాగుతోంది.

## క్రైమ్ థ్రిల్లర్‌గా విద్రోహి



రవి ప్రకాష్, శివకుమార్, చరిష్మా శ్రీఖర్, సాయికి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా విద్రోహి. వివిఎస్‌వి దర్శకత్వంలో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని వెంకట సుబ్రహ్మణ్యం విజ్జన నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని హీరో శ్రీకాంత్, ఫస్ట్ సాంగ్‌ని వివి వినాయక్, 2 సాంగ్ ఆర్‌పి పట్నాయక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్రం ట్రైలర్‌ను తాజాగా కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఆవిష్కరించారు. త్వరలోనే విద్రోహి చిత్ర విడుదల తేదీని ప్రకటించనున్నారు. ట్రైలర్ విడుదల అనంతరం అల్లరి నరేష్ మాట్లాడుతూ.. విద్రోహి ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమాలో పని చేసిన వారు నాకు చాలా క్లోజ్ పర్సన్స్. వారికి ఈ సినిమా మంచి సక్సెస్‌ని ఇవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. చిత్ర నిర్మాత వెంకట సుబ్రమణ్యం మాట్లాడుతూ త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని తెలిపారు.

దర్శకుడు వి ఎస్ వి మాట్లాడుతూ హీరో శ్రీకాంత్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే దర్శకులు వి వి వినాయక్ విడుదల చేసిన ఫస్ట్ సాంగ్ చాలా మంచి ఆదరణను రాబట్టుకుంటోంది. ఆర్ పి పట్నాయక్ విడుదల చేసిన 2 సాంగ్ కూడా ట్రెండింగ్‌లో ఉంది. ఇప్పుడు ట్రైలర్‌ను అల్లరి నరేష్ విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మా మూవీలో రవిప్రకాష్, శివ కుమార్ అద్భుతంగా నటించారు. ఇందులోని ప్రతి క్యారెక్టర్ ఆకట్టుకునేలా ఉంటుంది. ఇప్పటి వరకు రాని సరికొత్త పాయింట్‌తో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను రూపొందించాము. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు.

## సరికొత్త రికార్డు



రిషబ్ శెట్టి, హోంబాలే ఫిల్మ్స్ కాంతార బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 2022లో విడుదలైన ఈ చిత్రం ప్యాన్‌ఇండియా లెవెల్‌లో భారీగా విజయం సాధించి, కొత్త బంచ్‌మార్క్స్ క్రియేట్ చేసింది. హోంబలే ఫిలింస్‌కి గ్రేట్ మైల్ స్టోన్ గా నిలిచింది. ఇప్పుడు అదే సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న కాంతార: చాప్టర్ 1 పై భారీ అంచనాలు నెలకొనగా ట్రైలర్‌ని తెలుగులో రెబెల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేశారు. అలాగే ఇతర భాషల్లో ఆయా భాషల్లో స్టార్ హీరోలైన హృతిక్ రోషన్, పృథ్వి రాజ్ సుకుమారన్, శివ కార్తికేయన్ లాంచ్ చేశారు. ఇక ఈ ట్రైలర్ విజువల్ వండర్ ఎక్స్ పీరియన్స్ ఇస్తూ ప్రేక్షకులని కాంతారా ప్రపంచంలోకి తీసుకెళ్ళింది. ఇక ఈ ట్రైలర్ అనేక రికార్డులు సృష్టిస్తోంది. 24 గంటల వ్యవధిలో ఈ ట్రైలర్ అన్ని భాషలు కలిపి 107 మిలియన్ డిజిటల్ వ్యూస్‌తో పాటు 3.4 మిలియన్ లైక్స్ సాధించి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమాలో రిషబ్ శెట్టి సరసన యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ కనిపించనుంది. గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాను దర్శకుడిగా రిషబ్ శెట్టి ఒక దృశ్య కావ్యంలా తీర్చిదిద్దుతున్నారు. అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాకి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. హోంబలే ఫిలింస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ట్రైలర్ రిలీజ్ అయ్యాక సినిమా మేకింగ్ గురించి, గ్రాండియర్ గురించి మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా విజువల్స్ గురించి, హోంబలే ఫిలింస్ నిర్మాణ విలువల గురించి చర్చ జరుగుతోంది. ఈ ట్రైలర్ రిలీజ్ అయ్యాక సినిమా మీద ఉన్న అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఈ సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ఆడియన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ చిత్రం అక్టోబర్ 2న కన్నడతో పాటు హిందీ, తెలుగు, మలయాళం, తమిళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## పుట్టుకతోనే మా పెద్దన్నయ్య ఓ ఫైటర్..

మెగాస్టార్ చిరంజీవి సినీ ప్రస్థానం 47 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన పవన్ కళ్యాణ్.. పెద్దన్నయ్య పుట్టుకతోనే ఫైటర్ అని కొనియాడారు. ప్రాణం ఖరీదు సినిమాలో పెద్ద అన్నయ్య హీరోగా నటించినప్పటి రోజులు నాకు ఇప్పటికీ బాగా గుర్తున్నాయి. ఆ సమయంలో మేము నెల్లూరులో ఉండేవాళ్లం. నేను అప్పుడు స్కూల్లో చదువుకుంటున్నాను. ఆ సినిమా చూడటానికి మేము కనకమహల్ థియేటర్‌కి వెళ్లాము. ఆ రోజు నేను పొందిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. తన 47 ఏళ్ల సినీ ప్రయాణంలో ఆయన ప్రతి అంశంలోనూ ఎంతగానో ఎదిగాడు. ఎంత ఎదిగినా ఇప్పటికీ అంతే వినయంగా ఉన్నాడు. ఇతరులకు అండగా నిలిచే గుణాన్ని, తన హెల్పింగ్ నేచర్‌ను ఎప్పుడూ కోల్పోలేదు . ఆయనకు రిటైర్మెంట్ ఉండదని పేర్కొన్నారు. అన్నయ్యకు మరిన్ని విజయాలు దక్కాలని, సంపూర్ణ ఆరోగ్యంతో సుదీర్ఘ జీవితాన్ని గడపాలని ఆకాంక్షి ంచారు. మరోవైపు చిరంజీవి కూడా పవన్ కళ్యాణ్ పై ప్రేమను కురిపిస్తూ ఓజీ ట్రైలర్ బాగుందని ప్రశంసించారు. ఇక పవన్ నటిస్తున్న ఓజి సినిమా నుంచి వస్తున్న ఒకో కంటెంట్ సిక్సర్ అయితే ఇప్పుడు రిలీజ్ కి ముందు విడుదల చేసిన పోస్టర్ మాత్రం మంచి పవర్ఫుల్‌గా ఉందని చెప్పాలి. కటానా పట్టుకొని ఓజాస్ సృష్టించిన రక్తపాతంలో పవర్ స్టార్ బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. సోమవారం వచ్చిన ట్రైలర్‌లో కూడా దీనికి మరో షాట్ ఉంది. మొత్తానికి ఈ యాక్షన్ సీక్వెన్స్ మాత్రం ఊహించని లెవెల్లో ఉండేలా ఉందని చెప్పవచ్చు.

## వైబ్ ఉంది బేబీ.. వైబ్ ఉందిలే




సినిమా ఎన్ని కోట్లు పెట్టి తీసినా.. ఎంతమంది స్టార్స్‌తో తీసినా అదంతా ప్రేక్షకులను మెప్పించడానికే. వారు సంతృప్తి చెందితేనే సినిమా హిట్. కలక్షన్స్.. ఇక సినిమాలో ఏదైనా నిరాశ పరిస్తే మాత్రం అది ఫ్యాన్స్ మనసులో ఎప్పటికీ అలాగే ఉండిపోతుంది. అయిది అలాంటి నిరాశ తమ ఫ్యాన్స్‌లో ఉండకూడదని మిరాయ్ సినిమా మేకర్స్ వారు కోరుకున్నట్లుగానే సోషల్ మీడియాను షేక్ చేసిన వైబ్ ఉంది బేబీ.. వైబ్ ఉందిలే సాంగ్‌ను మంగళవారం యాడ్ చేశారు.

తేజ సజ్జా హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలోతెరకెక్కిన చిత్రం మిరాయ్. మంచు మనోజ్ విలన్‌గా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం ఈనెల 12న రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా రూ. 134 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇంకా థియేటర్‌లో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. సినిమా అంతా బావుంది కానీ.. రిలీజ్‌కు ముందు ప్రమోషన్స్‌లో వైబ్ ఉంది బేబీ.. వైబ్ ఉందిలే సాంగ్ లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. అది రిలీజ్ అయిన వెంటనే చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఎక్కడ చూసినా అదే స్టెప్, అదే లుక్, అదే మ్యూజిక్. అసలు ఈ సాంగ్ థియేటర్‌లో చూస్తుంటే వచ్చే కిక్కే వేరప్పా అనుకోని థియేటర్‌కి వెళ్తే.. కథకు అడ్డు వస్తుందని సాంగ్‌ను తీసేశారని తెలిసి ఫ్యాన్స్ నిరాశను వ్యక్తం చేశారు. బంగారం లాంటి సాంగ్.. ఉంటే ఇంకా బావుండేది అని పెదవి విరిచారు. ఆ సాంగ్ ను యాడ్ చేయాలనీ డిమాండ్ కూడా చేశారు. ఇక ఫ్యాన్స్ నిరాశను అర్థం చేసుకున్న మేకర్స్..తాజాగా వైబ్ ఉంది సాంగ్‌ను సినిమాలో యాడ్ చేశామని మేకర్స్ అధికారికంగా తెలిపారు.

## ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌కు కొత్త సారథులు

తెలుగు టెలివిజన్ డిజిటల్ అండ్ ఓటిటి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ నూతన కార్యవర్గం ( 2025- 2027) సారథులు ఎన్నికయ్యారు. ప్రెసిడెంట్‌గా ఏ.ప్రసాదరావు (సోనోపిక్స్ ప్రసాద్) వైస్ ప్రెసిడెంట్‌గా పి.ప్రభాకర్, యన్.అశోక్‌లు ఎన్నికవ్వగా జనరల్ సెక్రటరీగా యం.వినోద్‌బాల జాయింట్ సెక్రటరీలుగా నటుడు-నిర్మాత కె.వి శ్రీరామ్, గుత్తా వెంకటేశ్వరరావు, ట్రెజరర్‌గా డి.వై చౌదరి ఎన్నికయ్యారు. గత 14 ఏళ్లుగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా తమ సభ్యులకు ఉపయోగపడే విధంగా వాలంటీర్‌గా పనులు చేసి అందరితో శభాష్ అనిపించుకునే ఏకైక యూనియన్ మాది అని ప్రెసిడెంట్ ప్రసాద్‌రావు అన్నారు. ఎటువంటి ఎన్నికల హడావిడి లేకుండా, రాగద్వేషాలు లేకుండా ఏకగ్రీవంగా తమ సభ్యులను ఎన్నుకుంటున్న ఏకైక యూనియన్ మా టిటిడిఓపిసి సంస్థ అన్నారు జనరల్ సెక్రటరీ వినోద్‌బాల. ఖిఈ కౌన్సిల్‌లో దాదాపు 200 మంది నిర్మాతలు ఉన్నారు. అందరూ యాక్టివ్‌గా ఉంటూ వందలమందికి ఉపాధి కల్పించటంలో అనేక యూనియన్ల కంటే సౌతిండియాలోనే అతి పెద్ద సంస్థ ఇదిఖి అని నటుడు-నిర్మాత ఈటీవి ప్రభాకర్ అన్నారు. నూతన కార్యవర్గంలో ఆర్గనైజింగ్ సెక్రటరీస్‌గా కెవి.కిరణ్ కుమార్, స్వాతి కె బాలినేని, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా యాటా. సత్యనారాయణ, వి.వెంకటేశ్వరరావు, జి.తాండవకృష్ణ, అనిల్ కడియాల, పి.ప్రేమ్‌సాగర్, పద్మిని నాదెళ్ల, కో-ఆపరేటడ్ మెంబర్స్‌గా హెచ్.శ్రీనివాస్, ఎస్.సర్వేశ్వర్ రెడ్డి, కొల్లి ప్రవీణ్ చంద్ర, కె.భరత్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. టీవి సినిమా ఇండస్ట్రీలో ఎటువంటి విపత్తులు సంభవించిన మేమందరం కలిసి పనిచేస్తామని 2011లో ఇండస్ట్రీకి పెద్దదిక్కుగా ఉంటూ ఎంతోమందికి మేలు చేసిన దాసరి నారాయణరావు గారి సమక్షంలో ఏర్పడిన యూనియన్ మాది.

## జంబర్ గింబర్ లాలా



టీజర్‌కు, కత్తందుకో జానకి, స్వేచ్ఛా స్టాండు పాటలకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత.. మిత్ర మండలి చిత్ర బృందం, మూడవ గీతం జంబర్ గింబర్ లాలాను హైదరాబాద్ లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగిన లాంచ్ ఈవెంట్‌లో ఆవిష్కరించింది. మీమ్ గాడ్, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం చిత్ర బృందంతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత విజయేందర్ రెడ్డి తీగల మాట్లాడుతూ.. ఇక్కడే హాయ్ నాన్న సినిమాలోని ఒడియమ్మా పాటను విడుదల చేశాం. అది హిట్ అయ్యింది. ఇప్పుడు జంబర్ గింబర్ లాలా కూడా హిట్ అవుతుంది అన్నారు. చిత్ర దర్శకుడు విజయేందర్ ఎస్ మాట్లాడుతూ.. నా మొదటి సినిమాలో బ్రహ్మానందం ఉండటం గౌరవంగా భావిస్తున్నాను. మా నాన్నగారు ఆయనకి పెద్ద అభిమాని. నేను కూడా చిన్నప్పటి నుండి ఆయన సినిమాలు చూస్తూ పెరిగాను అన్నారు. కాలేజ్‌లో లెచ్చరర్‌గా పనిచేస్తున్న సమయంలో ఇంతమంది విద్యార్థులను చూశాను. మళ్ళీ ఇప్పుడు ఇంతమంది విద్యార్థులను చుస్తూండటం చాలా సంతోషంగా ఉందని లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం అన్నారు. ఈ సినిమాలో అందరూ కుర్రోళ్లే. అందుకే వీళ్లందరితో కలిసి నటించాలనే ఉద్దేశంతో ఈ సినిమా అంగీకరించాను. కమెడియన్స్ జీవితాల గురించి చప్పట్లు కొట్టేవారికి అనవసరం. తమ జీవితం ఎలా ఉన్నా, అందరినీ నవ్వించాలనే సిద్ధాంతంతో బతుకుతున్నారు కమెడియన్స్. అందుకే కమెడియన్స్‌ని ఆశీర్వదించండి, కామెడీని బ్రతికించండి. కామెడీ బతికితే అందరూ ఆనందంగా ఉంటారు. ఆనందంగా ఉంటే మంచి పనులు చేస్తాం. మంచి పనులు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. మంచి ఫలితాలు వస్తే మోక్షం కలుగుతుంది అని పేర్కొన్నారు. చిత్ర సమర్పకులు బన్నీ వాసు మాట్లాడుతూ.. “మిత్ర మండలి సినిమా ప్రేక్షకుల ముఖంపై నవ్వులు పూయించడానికే తీస్తున్నాం. బ్రహ్మానందం గారితో మొదటిసారి స్టేజ్ షేర్ చేసుకోవడం జీవితంలో మర్చిపోలేని క్షణం. బ్రహ్మానందం మన అందరి జీవితంలో భాగమైపోయారు. ఆయనే ఒక భాషలా మారిపోయారు. మన ప్రతి భావాన్ని ఆయన మీమ్స్, ఎక్స్‌ప్రెషన్స్ ద్వారానే పంచుకుంటాం అని అన్నారు. కథానాయకుడు ప్రియదర్శి, నాయిక నిహారిక ఎన్.ఎం, నటులు రాగ్ మయూర్, విష్ణు ఓఐ, ప్రసాద్ బెహరా తదితరులు మాట్లాడారు.

## నెట్టింటికి జూనియర్

యువ హీరో కిరీటి రెడ్డి, శ్రీలీల జంటగా నటించిన జూనియర్ సినిమా థియేటర్ రన్ పూర్తి చేసుకొని వీగిగి రిలీజ్‌కు సిద్ధమైంది. మొదట ఈ చిత్రం సెప్టెంబర్ 22, 2025న ఓటీటీ వేదికగా విడుదల కావాల్సి ఉండగా, ఊహించని కారణాల వల్ల ఆ తేదీన స్ట్రీమింగ్ జరగలేదు. అయితే, ఇప్పుడు ఒక క్లారిటీ వచ్చేసింది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ ఆహా , కన్నడ ఓటీటీ నమ్మా ఫ్లిక్స్ ద్వారా ఈ సినిమా సెప్టెంబర్ 30, 2025న స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, కన్నడ భాషల్లో ఒకేసారి విడుదలవుతుండడం విశేషం. ఈ సినిమాతో గాలి జనార్దనరెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు.